


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 12 బుధవారం ఫిబ్రవరి 2025 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 148

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur






# ఘోర రోడ్డు ప్రమాదం

- 8 మంది తెలుగువారు దుర్మరణం
- జబల్పూర్ వద్ద రోడ్డు ప్రమాదం
- కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తుండగా మినీ బస్సును ఢీకొన్న లారీ
- రాంగ్‌రూట్లో వచ్చి ఢీకొట్టిన లారీ

2

**జబల్పూర్-నవభూమిబ్యూరో:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్లో కుంభమేళాకు వెళ్లిన కొందరు తెలుగు యాత్రికులు తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టింది. మధ్యప్రదేశ్లోని జబల్పూర్లో జరిగిన ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతులను హైదరాబాద్లోని నాచారం వాసులుగా గుర్తించారు. జబల్పుర్‌లోని సిహోరా సమీపంలో మంగళవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సిమెంట్ లోడ్తో వెళ్తాన్న లారీ హైవే పైకి రాంగ్ రూట్లో రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మినీ బస్సులో చిక్కుకున్న మరికొందరు. యాత్రికులను స్థానికులు కాపాడి బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో

## ఒక్కరోజే రూ.10 లక్షల

# కోట్లు నష్టం

- ఒక్కరోజే రూ.10 లక్షల కోట్లు నష్టపోయిన ఇన్వెస్టర్లు
- రూ.10 లక్షల కోట్లు ఆవిరి కావడంతో 408 లక్షల కోట్లకు తగ్గిన మార్కెట్ క్యాప్
- మార్కెట్ నష్టాలకు ట్రంప్ టారిఫ్ ప్రభావం
- అమ్మకాలకు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల మొగ్గు



**ముంబై-నవభూమిబ్యూరో**

దేశీయ స్టాక్ మార్కెట్ ఈరోజు భారీగా నష్టపోవడంతో ఇన్వెస్టర్లు ఒక్కరోజులోనే లక్షల కోట్లు నష్టపోయారు. సెన్సెక్స్ ఈరోజు 1,000 పాయింట్లకు పైగా నష్టపోయింది. దీంతో ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ వ్యాల్యూ సుమారు రూ.9.3 లక్షల కోట్లు ఆవిరై రూ.408.52 లక్షల కోట్లకు తగ్గింది. మార్కెట్ నష్టాలకు వివిధ కారణాలు ఉన్నాయి.స్టీల్, అల్యూమినియంపై అమెరికా టారిఫ్ పెంపు, ఎఫ్ఐఐ అమ్మకాల వెల్లువ, రూపాయి పతనం వంటి పలు కారణాలు ఇన్వెస్టర్ల నష్టానికి దారితీశాయి. స్టీల్, అల్యూమినియంపై టారిఫ్ విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. తమపై సుంకాలు వేస్తున్న వారిపై అధిక సుంకాలు వేస్తామని కూడా ఆయన తేల్చి చెప్పారు. ఇది అంతర్జాతీయ మార్కెట్‌ను ఆందోళనకు గురి చేస్తోంది.విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపారు. ఫిబ్రవరి 10 నుండి రూ.2,463 వేల కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. డాలర్ మారకంతో రూపాయి బలహీనపడుతోంది. ఇది కూడా ఎఫ్ఐఐ అమ్మకాలకు కారణంగా కనిపిస్తోంది. బాండ్ యీల్డ్స్ పెరుగుతుండటంతో భారత్‌లో విక్రయించి బాండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తున్నారు. పదేళ్ల బాండ్ ఈల్డ్స్ 4.495 శాతం పెరిగాయి.

## ఢిల్లీ సీఎంగా



# పర్వేశ్ వర్మ?

- ఢిల్లీ సీఎంను ఫిక్స్ చేసిన మోదీ..
- ఎవరూ ఊహించని అభ్యర్థి తెరపైకి
- పర్వేశ్ వర్మ మొదట జర్నలిస్టు..
- తర్వాత రాజకీయాల్లోకి..
- పర్వేశ్ తండ్రి సాహిబ్ సింగ్ వర్మ
- దిల్లీ సీఎంగా వ్యవహరించిన సాహిబ్

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం ఘన అందుకుంది. మొత్తం 70 స్థానాలకు గానూ బీజేపీ 50 స్థానాల్లో విజయం సాధించింది. ఆప్ కేవలం 22 సీట్లకు పరిమితమయ్యింది. దేశ రాజధాని ఢిల్లీలో పదేళ్లుగా ఆమ్ ఆద్మీ పార్టీ పాలన కొనసాగింది బీజేపీ చివరకు ఆ పార్టీని ఓడించి విజయాన్ని సాధించింది. నాలుగోసారి విజయం కోసం ప్రయత్నించిన కేజ్రీవాల్ పార్టీకి నిరాశ ఎదురైంది. కాషాయ పార్టీ 26 ఏళ్ల తర్వాత ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుంది. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత బీజేపీ ఢిల్లీలో అధికారంలోకి రావడంతో ఆ పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు ఢిల్లీ నూతన సీఎం ఎవరనే ఉత్కంఠ ఇంకా కొనసాగుతూనే ఉంది. పర్వేష్ వర్మ,రమేష్ బిధూరీ,కైలాష్ గహ్లోత్,కపిల్ మిశ్రా,అర్విందర్ సింగ్ లవ్లీ,విజేందర్ గుప్తా వంటి నేతల పేర్లు ముఖ్యమంత్రి రేసులో వినిపిస్తున్నాయి. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం..ఢిల్లీ ముఖ్యమంత్రిగా పర్వేశ్ వర్మ పేరు ఖారారు అయినట్టు తెలుస్తోంది. అమిత్ షా, ప్రధాని మోదీ పర్వేశ్ వర్మ వైపే మొగ్గు చూపినట్టు సమాచారం. మరోవైపు బీజేపీ మాతృసంస్థ అయిన ఆర్ఎస్ఎస్ సైతం పర్వేశ్ వర్మ పేరును సిఫార్సు చేసినట్టు తెలుస్తోంది. దీంతో ఢిల్లీ నూతన సీఎంగా పర్వేశ్ వర్మ పేరు దాదాపు ఖారారు అయినట్టే చర్చ బీజేపీలో సాగుతోంది.దీనిపై మంగళవారం కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఇక పర్వేశ్ వర్మ విషయానికి వస్తే..ఆయన పార్టీ సీనియర్ నాయకులలో ఒకరు.పర్వేశ్ వర్మ 1977 నవంబర్ 7న ఢిల్లీలో జన్మించారు. పర్వేశ్ వర్మ ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రులయ్యారు. ఆయన లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి ఎం.ఎస్.సి. డిగ్రీ పొందాడు. పర్వేశ్ వర్మ రాజకీయాలలోకి రాకముందు కొంతకాలం జర్నలిస్టుగా పనిచేశారు.ఆయన తండ్రి సాహిబ్ సింగ్ వర్మ ఢిల్లీ ముఖ్యమంత్రిగా పనిచేశారు. పర్వేశ్ వర్మ 2013లో ముండ్కా నియోజకవర్గం నుండి ఢిల్లీ శాసనసభకు ఎన్నికయ్యారు. 2014 లోక్ సభ ఎన్నికలలో పశ్చిమ ఢిల్లీ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు.పర్వేశ్ వర్మ అనేక సామాజిక కార్యక్రమాలలో పాల్గొన్నాడు. ఆయన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సభ్యులు. ఆయనకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# ఉపఎన్నికలు ఖాయం

- బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జోస్యం
- స్టేషన్ ఘన్‌పూర్‌లో ఉప ఎన్నిక తప్పదు
- కడియం శ్రీహరి ఓటమి..రాజయ్య గెలుపు ఖాయం
- పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజలు బుద్ధి చెబుతారు

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జోస్యం చెప్పారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో ఉప ఎన్నిక వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఉప ఎన్నికల్లో కడియం శ్రీహరి ఓటమి తప్పదని ఆయన స్పష్టం చేశారు. తాడికొండ రాజయ్య మళ్లీ ఎమ్మెల్యేగా గెలుస్తారన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా చింతమడకలోని ఫామ్ హౌస్‌లో సీఎం కేసీఆర్‌తో మాజీ ఎమ్మెల్యే తాడికొండ రాజయ్యతో పాటు ఆయన అనుచరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా గులాబీ కండువా కప్పి.. వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులపై కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల స్థానాల్లో ఉపఎన్నికలు ఖాయని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్‌లో రాజయ్యతోపాటు చేరిన వారిలో కీర్తి వెంకటేశ్వర్లు, మల్లిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

2023 ఏడాది చివరిలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలకు స్టేషన్ ఘన్‌పూర్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం శ్రీహరి ఎన్నికయ్యారు. అయితే ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టారు. దీంతో బీఆర్ఎస్ పార్టీలోని పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.
ఆ జాబితాలో కడియం శ్రీహరితోపాటు ఆయన కుమార్తె

## ఈవీఎంలోని డేటాను

# తొలగించవద్దు..

- ఏ డేటాను రీలోడ్ చేయవద్దు..వాటిని పరిశీలించాలి
- ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు ఆదేశాలు
- జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు
- ఈవీఎంల వెరిఫికేషన్‌కు సంబంధించి అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్‌కోర్టులో పిటిషన్ దాఖలు

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత కూడా ఈవీఎంల నుంచి ఎలాంటి డేటాను తొలగించద్దని దాఖలైన పిటిషన్ పై నేడు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఎన్నికలు ముగిసిన తర్వాత ఈవీఎంలకు సంబంధించి ఎలాంటి నిర్ణీత ప్రమాణాలను పాటిస్తున్నారని కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ప్రస్తుతానికి ఈవీఎంల నుంచి ఎలాంటి డేటాను తొలగించవద్దని, ఏ డేటాను రీలోడ్ చేయవద్దని ఎన్నికల సంఘాన్ని కోరింది. వాటిని పరిశీలించాల్సి ఉందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం కీలక ఆదేశాలను జారీ చేసింది. ఎన్నికల తర్వాత డేటాను తొలగించడానికి ఎలాంటి ప్రక్రియను అనుసరిస్తారో వెల్లడించాలని.. 15 రోజులు గడువు విధిస్తూ ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈవీఎంల వెరిఫికేషన్‌కు సంబంధించి అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్‌కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం దీనిపై విచారణ చేపట్టింది. ఈవీఎంల మెమరీ/మైక్రోకంట్రోలర్‌ను పరీక్షించడం, ధృవీకరించడం కోసం మార్గదర్శకాలను జారీ చేయాలని పిటిషన్‌లో ఎన్నికల సంఘాన్ని కోరారు. ఇది ఈవీఎంల మీద వ్యతిరేకత కాదని.. ఓడిపోయిన అభ్యర్థి స్పష్టత కోరుకుంటే.. ఈవీఎం ట్యాంపరింగ్ జరిగిందా లేదా అనే దానిపై స్పష్టత ఇవ్వచ్చని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. ఎవరికైనా ఏవైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేయాలని తాము కోరుకుంటున్నామన్నారు. ఇదిలా ఉండగా.. ఈవీఎం ట్యాంపరింగ్ చేయపడలేదని నిరూపించలేదని ఈవీఎంలో బర్న్ చేసిన మెమొరీని, మైక్రోకంట్రోలర్ ను ఇంజనీర్

## జన్మలో రాజకీయాల

# జోలికెళ్లను

- నా ఆశయ సాధనకు పవన్ ఉన్నాడు: చిరంజీవి
- పూర్తిస్థాయి సినిమా రంగానికే అంకితమవుతా
- హైదరాబాదులో బ్రహ్మ ఆనందం ప్రీ రిలీజ్ ఈవెంట్
- ముఖ్య అతిథిగా విచ్చేసిన మెగాస్టార్ చిరంజీవి

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం బ్రహ్మ ఆనందం. ఇందులో బ్రహ్మానందం తాతగా, రాజా గౌతమ్ ఆయన మనవడిగా నటించారు. తాజాగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాదులో నిర్వహించగా, మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లోకి వెళ్లడం వల్ల తన జీవితంలో వచ్చిన మార్పులను వివరించారు.
“ఇక నేను ఎప్పటికీ రాజకీయాల జోలికి వెళ్లను. నా ఆశలు, ఆశయాలు నెరవేర్చడానికి, ప్రజాసేవ చేయడానికి పవన్ కల్యాణ్ ఉన్నాడు... ఇక నేను పూర్తిగా సినిమా రంగానికే అంకింత అవుతాను. ఇటీవల నేను పలువురు పెద్ద రాజకీయ నాయకులను కలుస్తుండడంతో చాలామంది సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అలాంటిదేమీ లేదు... రాజకీయంగా నేను ఎలాంటి ముందడుగు వేయడంలేదు. చిత్ర పరిశ్రమలోనే ఉంటాను.
రాజకీయాల్లోకి వెళ్లిన తర్వాత నేను ఎంతో ఒత్తిడి అనుభవించాను. నన్ను మాటలు అన్నవాడ్ని, ఏమీ అనని వాడ్ని కూడా తిట్టాల్సి వచ్చేది. ఏం తిట్టాలో కూర్చుని మరీ రాసుకోవాల్సి వచ్చేది.
నేను గంభీరంగా మారిపోవడం చూసి ఓ రోజు సురేఖ అడగనే అడిగింది... ఏంటండీ మీరు అసలు నవ్వడమే మానేశారు అంది. నాకే అనిపించింది...

## బీజేపీలో చేరిన ఇద్దరు

# కాంగ్రెస్ నేతలు

- బీజేపీలో చేరిన ఎంపీ అభ్యర్థి సభావత్ విజయ
- సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సభావత్ శ్రీనివాస్ నాయక్ కూడా బీజేపీలో చేరిక
- వారిని బీజేపీలోకి ఆహ్వానించిన ఎంపీ డీకే అరుణ

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

స్థానిక ఎన్నికల వేళ తెలంగాణలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఎంపీ సీతారాం నాయక్, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డా. కల్యాణ్ నాయక్ నేతృత్వంలో తాజాగా ఇద్దరు కాంగ్రెస్ నాయకులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ఢిల్లీలోని తన నివాసంలో పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు.
బీజేపీలో చేరిన వారిలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సభావత్ శ్రీనివాస్ నాయక్, మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి సభావత్ విజయ ఉన్నారు. కష్టపడి పనిచేస్తే తప్పక గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కార్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలకు ఆకర్షితులై కమలం పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. ఇక రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అరుణ మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు పథకం తప్పితే, కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీ కూడా సరిగా అమలు కావడం లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఇటీవల చేపట్టిన కులగణన తప్పులతడకగా ఉందని విమర్శించారు. బీసీ జనాభాను తక్కువ చేసి చూపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అరుణ జోస్యం చెప్పారు.

## పంజాబ్ సీఎంగా

# కేజ్రీవాల్..?


- పంజాబ్ మంత్రులు,ఎమ్మెల్యేల నుంచి డిమాండ్
- ప్రస్తుత పరిస్థితుల్లో బీజేపీని ఎదుర్కోవాలంటే
- ముఖ్యమంత్రి పదవి అవసరమనే భావన

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

మరోసారి ఢిల్లీ సీఎంగా కేజ్రీవాల్ బాధ్యతలు చేపట్టేవారో లేదో తెలియదు కానీ.. ఓటమితో మాత్రం మాజీగా మిగిలిపోయారు. ఢిల్లీకి దాదాపు పదేళ్ల పాటు సీఎంగా వ్యవహరించారు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత కేజ్రీవాల్. 2014లో కొంత కాలమే సీఎంగా ఉన్నా.. 2015 నుంచి 2024 సెప్టెంబరు వరకు ఏకధాటిగా దేశ రాజధానిని ఏలారు. అయితే, ఢిల్లీ మద్యం కుంభకోణంలో జైలుకెళ్లి వచ్చాక గత ఏడాది సెప్టెంబరులో రాజీనామా చేశారు. ఇక తాజా ఎన్నికల్లో గెలుపొందితే కథ ఎలా ఉండేదో..? మరోసారి ఢిల్లీ సీఎంగా కేజ్రీవాల్ బాధ్యతలు చేపట్టేవారో లేదో తెలియదు కానీ.. ఓటమితో మాత్రం మాజీగా మిగిలిపోయారు. మరిప్పుడు కిం కర్తవ్యం..? ఆప్ పుట్టిన తర్వాత అధికారానికి దూరంగా ఉన్నది కొద్ది కాలమే. ఓ సామాజిక కార్యకర్తగా 2012 నవంబరు 26న ఆప్‌ను స్థాపించారు కేజ్రీ. సరిగ్గా 13 నెలల్లో అంటే 2013 డిసెంబరు 28న తొలిసారి సీఎం అయ్యారు. ఈ ప్రభుత్వం 2014 ఫిబ్రవరి వరకే కొనసాగింది. రాజకీయ సంక్షోభంతో తదుపరి రాష్ట్రపతి పాలన అమల్లోకి వచ్చింది. అయితే, ఆ తర్వాత జరిగిన రెండు ఎన్నికల్లో ఘన విజయం



# హెచ్ఎండీఏ 'మాస్టర్ ప్లాన్' మార్చాలి.. లేదంటే మరో ఉద్యమానికి సిద్ధం




**హైదరాబాద్-నవభూమి:** హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్‌ను పునఃసమీక్షించి రైతులకు అనుగుణంగా జోన్లను నిర్ణయించాలని మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు సోమవారం గండిమైసమ్మ చౌరస్తాలోని బీజేపీ కార్యాలయంలో మండల బీజేపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి, వివరాలు వెల్లడించారు. 11 సంవత్సరాలుగా జోన్ మార్పులకు నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, భువనగిరి జిల్లాల్లోని 70 మండలాలు, 24 మున్సిపాలిటీలు, 8 మున్సిపల్ కార్పొరేషన్లు, దాదాపు 7 వందల గ్రామాలున్నాయన్నారు. ఈ మాస్టర్ ప్లాన్ రైతు ల పాలిట శాపంగా మారిందన్నారు. మాస్టర్ ప్లాన్‌లో భూములను పలురకాలైన జోన్లుగా విభజించారన్నారు. దీని కారణంగా రైతులు తమ భూముల్లో సొంత ఇళ్లు కూడా నిర్మించుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఈ గ్రోత్ కారిడార్‌లో భూమి ఉన్నా కుటుంబం గడవని దయనీయ పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే రైతులకు తమ భూమి తమకు ఉపయోగపడే విధంగా మార్పులు చేయాలని బీజేపీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్న ఈ ప్లాన్ తక్షణమే మార్చాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మండల బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా బీజేపీ కార్యదర్శి దుండిగల్ విఘ్నే శ్వర్, మండల మాజీ అధ్యక్షుడు గోనే మల్లారెడ్డిలు ఉన్నారు.

## రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదు.. మంత్రి శ్రీధర్ బాబు వార్నింగ్



**హైదరాబాద్-నవభూమి:** (చేవెళ్ల): రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే సహించేది లేదని మంత్రి శ్రీధర్ బాబు వార్నింగ్ ఇచ్చారు. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి అమానవీయ చర్య, తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మంగళవారం చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌ను జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి హనుమంతరావు పరామర్శించారు. సౌందర్య రాజన్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిపై శ్రీధర్ బాబు, మహేందర్ రెడ్డి ఆరా తీశారు. దాడి ఘటనను అడిగి నేతలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచాలని పోలీసులను ఆదేశించారు. రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.రంగరాజన్‌పై దాడి చేసిన నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారని మంత్రి శ్రీధర్ బాబు గుర్తుచేశారు.రాముడు పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరమని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని మహేందర్ రెడ్డి చెప్పారు.

## అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ పోటీ చేయట్లేదు



**హైదరాబాద్-నవభూమి:**అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమితో బీఆర్ఎస్ నేతలం నిరాశ, నిస్పృహలో ఉన్నామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కీలక కామెంట్స్ చేశారు. ఉన్న మాటే చెబుతున్నానుని.. దీనిలో దాపరికం ఏమీ లేదని చెప్పారు. మంగళ వారం తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియాతో వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం లేదని చెప్పారు. ఓటరు నమోదు కార్యక్రమంలో తాము పాల్గొనలేదన్నారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో తప్పిదాలున్నాయన్నారు. గతంలో కూడా బీఆర్ఎస్ పోటీ చేయని సందర్భాలు ఉన్నాయని అన్నారు.మోదీ సర్కార్ వెంటనే దేశంలో జనాభా లెక్కింపు జరపాలని డిమాండ్ చేశారు. కులగణన నుంచి తప్పించుకోవటానికే మోదీ.. జనగణన చేయటంలేదని విమర్శించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు నుంచి తప్పించుకోవాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. డీ లిమిటేషన్ జరిగితే తెలంగాణలో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని చెప్పారు. 2026లో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని విభజన చట్టంలో ఉందని చెప్పుకొచ్చారు. 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు కోవిడ్ ప్రభావం వల్ల వాయిదా పడ్డాయన్నారు. గుడ్డి ఎద్దు చేనులో పడినట్లు.. మోదీ పాలన చేస్తున్నారని ఆక్షేపించారు. 2011లో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తుచేశారు. పేదలకు రేషన్ ఇవ్వటం ఇష్టంలేకనే జనాభా లెక్కలకు వెనకడుగు వేస్తున్నారని తెలిపారు. జనాభా లెక్కింపు జరిపితే కొత్తగా 10కోట్ల మందికి కొత్త రేషన్ కార్డులు వస్తాయని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం



**(1వపేజీ తరువాయి)**మినీ బస్సులో 14 మంది ఉన్నారు. క్షతగాత్రులను సిహోరా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.
ప్రమాదానికి గురైన వాహనం నంబరు **AP20 W** 1525గా గుర్తించారు. మినీ బస్సు రిజిస్ట్రేషన్ ఆధారంగా ప్రమాదానికి గురైన వారు ఏపీ వాసులు అయి ఉంటారని తొలుత పోలీసులు భావించారు. తర్వాత మృతదేహాల వద్ద దొరికిన ఆధారాలతో మృతులను నాచారం వాసులుగా (గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.

**సీఎం రేవంత్ దిగ్భ్రాంతి**
రోడ్డు ప్రమాదంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని,మెరుగైన వైద్యం అందించాలని..ఆదేశాలు జారీ చేశారు.


## ఆ నేతలకు కులగణన దరఖాస్తులు పంపిన మంత్రి పొన్నం



**కరీంనగర్-నవభూమి:**మంత్రి పొన్నం ప్రభాకర్ బీఆర్ఎస్, బీజేపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కులగణనపై ఆ పార్టీలు చేస్తున్న కామెంట్స్ సరికాదన్నారు. బలహీన వర్గాలకు న్యాయం జరగడం ఇష్టం లేదా అని ప్రశ్నించారు. మైనార్టీలను ఇప్పుడు కొత్తగా బీసీల్లో చేర్చలేదని.. మైనార్టీలు ఎప్పటి నుంచో బీసీల్లో ఉన్నారని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. కరీంనగర్: మంత్రి పొన్నం ప్రభాకర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ , మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు లకు పంపారు. ఈ సందర్భంగా మంగళవారం కరీంనగర్‌లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ముందు మీరు కుల గణనలో పాల్గొని.. అప్పుడు మాట్లాడాలన్నారు. బలహీన వర్గాలకు న్యాయం జరగడం ఇష్టం లేదా అని ప్రశ్నించారు. బీజేపీ, బిఆరెస్‌కు బీసీల పట్ల చిత్త శుద్ధి ఉందా.. చేతగకపోతే నోరు మూసుకుని కూర్చోవాలన్నారు. కులగణనపై బీజేపీ కుట్ర చేస్తోందని.. సూచనలు, సలహాలు ఇస్తే తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.మైనార్టీలను ఇప్పుడు కొత్తగా బీసీల్లో చేర్చలేదని.. మైనార్టీలు ఎప్పటి నుంచో బీసీల్లో ఉన్నారని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు దమ్ముంటే కేంద్రంతో దేశ వ్యాప్తంగా కుల సర్వే చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే.. బీసీ సమాజం బాధపడిందని అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట కవిత లిక్కర్ నినాదం అయి పోయిందని, ఇప్పుడు బీసీ నినాదం ఎత్తుకున్నారని అన్నారు. కవితకు అప్పుడప్పుడు జాగృతి గుర్తుకు వస్తుందని, ఏమీ లేకపోతే బతుకమ్మ నినాదం ఎత్తుకుంటారని, ఆమె ఒక ఆడబిడ్డ.. ఆమెను విమర్శించాలని తమకు లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

**మంత్రి పొన్నం కోలాటం**
కాగా కరీంనగర్‌లోని శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి. ఈనెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు వైభవోపేతంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం రాత్రి పద్మానగర్ నుండి మార్కెట్ రోడ్‌లో గల వేంకటేశ్వర స్వామి ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే శోభాయాత్రలో మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి పొన్నం కోలాటం ఆడి ఆడారు. డప్పు కళాకారులతో కలిసి దరువేసి చూపరులను ఆకట్టుకున్నారు.

# పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటా విచారణకు అనుమతించిన సుప్రీంకోర్టు



**హైదరాబాద్-నవభూమి:** పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటాపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ.. తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అందుకు సుప్రీం కోర్టు ధర్మాసనం అనుమతించింది. పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదంటూ ఇటీవల జస్టిస్ సుధాంశు దులియా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో తమ పిటీషన్‌పై విచారణను విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. దాంతో విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలంటే.. ముందు తాము విచారణ చేపడతామని జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ క్రమంలో తదుపరి విచారణ ఏప్రిల్ 4వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం పేర్కొంది.ఆర్టికల్ 371(డి) అనుసరించి.. ఆంధ్రప్రదేశ్‌లో ఎంబీబీఎస్ చేసిన విద్యార్థులకూ పీజీలో స్థానికత కోటాలో సీట్లు కేటాయించాలంటూ దాదాపు 100 మంది జూనియర్ వైద్యులు హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ చట్టం ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా వర్తిస్తుందని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఇక విభజన అనంతరం ఆర్టికల్ 371(డి) పదేళ్ల పాటు మాత్రమే వర్తింపజేయాల న్ననిబంధన ఉందన్న తెలంగాణ వాదనను తెలంగాణ హైకోర్టు ఈ సందర్భంగా పరిగణలోకి తీసుకోలేదు. %అదీకాక 9 వ తరగతి నుంచి 12 వ తరగతి వరకు తెలంగాణలో చదివిన విద్యార్థులకు మాత్రమే స్థానికత కోటా వర్తిస్తుందని ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. తెలంగాణ రీజియన్‌లో మాత్రమే చదివిన వారికి ఈ స్థానికత వర్తిస్తుందని తెలంగాణ ప్రభుత్వం సైతం వాదించింది. ఇక ఆర్టికల్ 371(డి) ప్రకారం రాయలసీమ, ఆంధ్ర ప్రాంతంలో సైతం ఎంబిబిఎస్ చదివిన వారు కూడా తెలంగాణలో పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా కింద అర్హులేనంటూ తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది.
ఆర్టికల్ 371(డి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి వర్తిస్తున్నందు వల్ల అందులో సవరణలు చేసేంత వరకూ ఏపీ, రాయలసీమలో ఎంబీబీఎస్ చదివిన విద్యార్థులూ తెలంగాణలో స్థానిక కోటాకు అర్హులేనని స్థానిక హైకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణలో పీజీ మెడికల్ సీట్లలో సుమారు 200 మంది విద్యార్థులకు అడ్మిషన్లు లభించనున్నాయి. దీంతో హైకోర్టు తీర్పుపై తెలంగాణ ప్రభుత్వం.. సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఇక పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదంటూ జస్టిస్ సుధాంశు దులియా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పునూ తెలంగాణకు వర్తింప జేయకూడదని రేవంత్ రెడ్డి సర్కార్‌ను కోరింది.పీజీ మెడికల్ సీట్లలో స్థానికత చెల్లదంటూ త్రిసభ్య దర్మాసనం తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం తాము దాఖలు చేసిన పిటీషన్‌ను సైతం విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. అయితే విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసే ముందు తాము విచారణ చేపడతామంటూ ఏప్రిల్ 4వ తేదీకి తదుపరి విచారణను జస్టిస్ బిఆర్ గవాయ్ ధర్మాసనం వాయిదా వేసింది.

# పీకేతో విజయ్ కీలక భేటీ

**చెన్నై-నవభూమిబ్యూరో**
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పటి నుంచి ప్రధాన పార్టీలన్నీ కసరత్తు మొదలు పెట్టారు. అధికార, విపక్షాలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. తాజాగా తమిళగ వెట్రి కజగం అధ్యక్షుడు , సినీ నటుడు విజయ్, ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన సురక్ష పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్‌తో సమావేశమైయ్యారు. చెన్నై శివారులోని తన నివాసంలో భేటీ అయ్యారు. దీనిపై రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రధాన ప్రతిపక్షమైన అన్నాడీఎంకేతో అనధికార చర్చలు జరుపుతున్న తరుణంలో ఈ ఇద్దరి భేటీ తమిళనాట ప్రాధాన్యత సంతరించుకుంది. విజయ్ నివాసమైన నీలంకరైలో జరిగిన ఈ సమావేశంలో టీవీకె పార్టీ ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ భేటీలో తమిళనాడు రాజకీయ పరిస్థితులు, జాతీయ పరిణామాలు, 2026లో



జరగనున్న అసెంబ్లీ ఎన్నికల వ్యూహంపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక సూచనలు చేసినట్లు సమాచారం. రాజమౌళి దర్శకత్వాన్నే డామినేట్ చేసిన ఏకైక హీరో అతనే..! అయితే టీవీకే తరుపున వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్‌ను నియమించేందుకు ఎటువంటి ఒప్పందం జరగలేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే విజయ్, తన పార్టీ ఎన్నికల వ్యూహాన్ని రూపొందించేందుకు ప్రత్యేకంగా జాన్ ఆరోకియాసామిని నియమించుకున్నారు. రాజకీయ వ్యూహకర్త ఆధర్ అర్జునాను పార్టీ ప్రధాన కార్యదర్శిగా నిమించి ప్రచార బాధ్యతలనున ఆయను అప్పగించారు. 2023 అక్టోబర్‌లో నిర్వహించిన రాష్ట్రమహాసభకు ముందే ప్రశాంత్ కిషోర్‌ను టీవీకే సంప్రదించే ప్రయత్నం చేసింది. అయితే అది వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా ఇప్పుడు ఈ ఇద్దరు సమావేశమైయ్యారు. గతంలో డీఎంకే తరుపును ఎన్నికల వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్ పనిచేశారు. ఆ అనుభవం ఇప్పుడు టీవీకే ఉపయోగించేకునే పనిలో పడిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్ననారు. ప్రశాంత్ కిషోర్ - విజయ్ మధ్య సమావేశాన్ని ఏర్పాటు చేయడంలో ముఖ్య పాత్ర పోషించింది వాయిస్ ఆఫ్ కామన్ అనే ఎన్నికల వ్యూహ సంస్థను నడిపిస్తున్న ఆధర్ అర్జునానే.

## ఉపఎన్నికలు ఖాయం

**(1వపేజీ తరువాయి)**కడియం కావ్య సైతం ఉన్నారు. అయితే సార్వత్రిక ఎన్నికల్లో కడియం కావ్యకు వరంగల్ అభ్యర్థిగా నిలబెట్టాలని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ భావించారు. తన తండ్రితోపాటు ఆమెకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ఆమెకు వరంగల్ లోక్ సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచి గెలిచారు. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు కోర్టులను సైతం ఆశ్రయిస్తున్నారు.
మరోవైపు గత పదేళ్లలో రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ.. ఆ సమయంలో ఇతర పార్టీల నుంచి గెలిచిన పలువురు ఎమ్మెల్యేలను తన పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ నేతలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. అదీకాక.. స్టేషన్ ఘన్‌పూర్‌లో ఉప ఎన్నిక వస్తే.. పార్టీ ఫిరాయించిన కడియం శ్రీహరి ఓటమి తప్పదంటూ కేసీఆర్ జోస్యం చెబుతున్నారు. ఇక 2014లో నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన అనంతరం ఇదే రాజయ్యను ఉప ముఖ్యమంత్రిగా కేసీఆర్ నియమించారు. కానీ ఆ కొద్ది రోజులకే రాజయ్యను ఆ పదవి నుంచి సీఎం కేసీఆర్ తొలగించిన విషయం విధితమే.

## జన్మలో రాజకీయాల జోలికెళ్లను

**(1వపేజీ తరువాయి)**నాలోని హాస్య గ్రంథులు దొబ్బేశాయా అనుకున్నాను. కానీ రాజకీయాల నుంచి మళ్లీ సినిమాల్లోకి వచ్చాక నాలోని వినోదం మళ్లీ వచ్చింది" అని చిరంజీవి వివరించారు.

## ఈవీఎంలోని డేటాను

**(1వపేజీ తరువాయి)**ధ్రువీకరించాలని కూడా పిటిషన్ డిమాండ్ చేసింది. ఈవీఎం-వీవీ ప్యాట్ క్రాస్ వెరిఫికేషన్ అంశంపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు గతంలో తిరస్కరించిన విషయం తెలిసిందే. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంలోకి చిహ్నాలను లోడ్ చేసే ప్రక్రియ పూర్తయిన తర్వాత, యూనిట్‌ను సీలు చేయాలని ఆదేశించింది. దీన్ని కనీసం 45 రోజులు నిల్వ ఉంచాలని సిఫార్సు చేయబడింది. ఫలితాలు ప్రకటించిన ఏడు రోజుల్లోపు అభ్యర్థులు తమ అభ్యంతరాలను సమర్పించాలని పేర్కొంది.

## పంజాబ్ సీఎంగా కేజ్రీవాల్..?

**(1వపేజీ తరువాయి)**సాధించింది ఆప్. గత శనివారం వరకు అధికారంలో కొనసాగింది. గోవా వరకు వ్యాపించి.. జాతీయ పార్టీగా ఎదిగి గత పదేళ్లలో ఆప్ పంజాబ్ ను గెలిచింది.. గుజరాత్‌లో సత్తా చాటింది.. గోవా వరకు విస్తరించింది.. జాతీయ పార్టీ స్థాయికి కూడా ఎదిగింది. గోవా ఎన్నికల సందర్భంగానే మద్యం స్కాంతో అప్రదిష్ఠపాలైంది. తాజాగా ఢిల్లీలో ఓడిపోయింది. పంజాబ్‌లో మూడేళ్ల కిందటి అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఆప్ అక్కడ సీఎంగా భగవంత్ సింగ్ మాన్ ను నియమించింది. ఇపుడు ఆయనను అసమర్థుడిగా ముద్ర వేసి తప్పించే యోచన చేస్తోందని ఆరోపించారు బీజేపీ జాతీయ కార్యదర్శి మంజీందర్ సింగ్ సిర్సా. అందుకనే కేజ్రీవాల్ మంగళవారం పంజాబ్ మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేశారని వ్యాఖ్యానించారు. మంత్రులు, ఎమ్మెల్యేల సమావేశంలో.. కేజ్రీని గొప్ప వ్యక్తిగా కొనియాడుతూ ఆయన పంజాబ్ సీఎంగా రావాలనే డిమాండ్ వస్తుందని మంజీందర్ తెలిపారు. ఇవన్నీ ఆరోపణలే అయినా నిజాలు కాకూడదని ఏమీ లేదు. కేజ్రీ రాజకీయంగా ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారు. ఢిల్లీ మద్యం స్కాం అనే కాదు.. ఆప్‌ను మట్టానికి తొక్కేయాలని చూస్తోంది బీజేపీ. ఈ పరిస్థితుల నేపథ్యంలో కేజ్రీ కూడా 'తాను పదవిలో' శ్రేయస్కరంగా భావించి పంజాబ్ సీఎం పగ్గాలు చేపట్టినా ఆశ్చర్యపోవనసరం లేదు. రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు.

## హైదరాబాద్ మెట్రో విస్తరణకు వ్యతిరేకంగా హైకోర్టులో పిల్

**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్ మెట్రో విస్తరణకు వ్యతిరేకంగా తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలైంది. ఏపీడబ్ల్యూఎఫ్ ఈ పిటిషన్ ను దాఖలు చేసింది. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, హైదరాబాద్ మెట్రో ఎండీ, వక్ఫ్ బోర్డు సీఈవోలను ప్రతివాదులుగా చేర్చారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. చారిత్రక కట్టడాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణం చేపడుతున్నారని పేర్కొంటూ.. పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై ఏపీడబ్ల్యూఎఫ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. తెలంగాణ వారసత్వ చట్టం 2017 ప్రకారం.. చారిత్రక కట్టడాలను రక్షించాలని పేర్కొంది. పాతబస్తీ ప్రతిపాదిత మెట్రోమార్గం సమీపంలో చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్, పురానా హవేలి, మొఘల్ పురా సమాధులు వంటి చారిత్రక కట్టడాలు ఉన్నాయని వివరించింది. మెట్రో రైలు నిర్మాణం కారణంగా ఈ స్మారక చిహ్నాలకు నష్టం జరిగే ప్రమాదం ఉందని పేర్కొంది. హైదరాబాద్ మెట్రో విస్తరణ కోసం తదుపరి పనులు చేపట్టే ముందు హైకోర్టు లేదా నిపుణుల బృందం ఆమోదం పొందాలని కోరింది. అప్పటివరకు పనులను నిలిపివేయాలని ఏపీడబ్ల్యూఎఫ్ హైకోర్టును విజ్ఞప్తి చేసింది. ఫిబ్రవరి 17న హైకోర్టు ఈ విషయంపై తదుపరి విచారణకు ఆదేశిస్తూ వాయిదా వేసింది.

## సీఎం రేవంత్ రెడ్డితో మందకృష్ణ మాదిగ భేటీ..

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ భేటీ అయ్యారు. సీఎం నివాసంలో జరిగిన ఈ భేటీలో మందకృష్ణతో పాటు ఎస్సీ వర్గానికి చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ మేరకు ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమిట్ మెంట్ ను అభినందనీయమని మందకృష్ణ మాదిగ వ్యాఖ్యానించారు. ఒక కమిట్ మెంట్ తో వర్గీకరణ ప్రక్రియను చేపట్టిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఒక సోదరుడిగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలానే ఉపకులాల వర్గీకరణలో పలు సమస్యలను సీఎంకు మందకృష్ణ మాదిగ వివరించారు. రాజకీయ ప్రయాజనాలకు అతీతంగా, మాదిగ, మాదిగ ఉపకులాలకు మేలు చేయాలనే మంచి లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముందుగా అసెంబ్లీలో చర్చించి, కేబినెట్ సబ్ కమిటీ వేసి ఆ తర్వాతా న్యాయ కమిషన్ వేసి నివేదికలను వేగంగా తీసుకున్నామన్నారు. ఆ తర్వాత దానిపై కేబినెట్ లో చర్చించి అసెంబ్లీలోనే నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. దీనివల్ల ఎలాంటి న్యాయ పరమైన చిక్కులు లేకుండా ముఖ్యమంత్రి వివరించారు. అంతే కాకుండా గతంలో వర్గీకరణకు తీర్మానం చేయాలని ప్రతిపక్ష ఎమ్మెల్యేగా అసెంబ్లీలో కొట్లాడిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. సమస్యలు, అభ్యంతరాలను కేబినెట్ సబ్ కమిటీతో పాటు కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని సీఎం సూచించారు. షెడ్యూల్డు కులాల వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ సిఫారసులను శాసనసభ ఆమోదించింది. అయితే కమిషన్ చేసిన సిఫారసుల్లో క్రిమీలేయర్ ప్రతిపాదనను మాత్రం తిరస్కరించింది.

# కూటమి సర్కార్‌కు 8 నెలలు

**అమరావతి-నవభూమిబ్యూరో**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. సంక్షేమం- అభివృద్ధికి అదిక ప్రాధాన్యత ఇస్తోంది. ఈ క్రమంలో ఆదాయ వనరులను పెంచుకోవడం, సంపదను సృష్టించడానికి అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుంటోంది. ప్రత్యేకంగా సమావేశం.. ఈ క్రమంలో చంద్రబాబు తాజాగా అన్ని మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. మానవ వనరుల అభివృద్ధి మంత్రి నారా లోకేష్, వ్యవసాయ శాఖ మంత్ర కింజరాపు అచ్చెన్నాయుడు సహా అన్ని శాఖల మంత్రులు ఇందులో పాల్గొన్నారు. రోజంతా సాగే సమావేశం ఇది. సాయంత్రం 6 గంటల వరకు ఉంటుంది. జీఎస్టీ వసూళ్లు, బడ్జెట్ కేటాయింపులు.. రెండు సెషన్లుగా దీన్ని విభజించారు. మొదటి సెషన్‌లో ఫైళ్ల క్లియరెన్స్, నానాటికీ దిగజారుతున్న జీఎస్టీ వసూళ్లను పెంచుకోవడం, ఆదాయ వనరుల గుర్తింపు, నిధుల సమీకరణ.. వంట అంశాలపై మంత్రులు, కార్యదర్శులు చర్చిస్తారు. రెండో సెషన్‌లో కేంద్ర బడ్జెట్, రాష్ట్రానికి జరిగిన కేటాయింపుల అంశాన్ని అజెండాగా చేర్చారు. ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ.. ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఆరంభం కానున్న నేపథ్యంలో- బడ్జెట్ రూపకల్పనపైనా చర్చ ఉంటుంది. మంత్రులు తమ ప్రాధాన్యతల గురించి వివరించే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ఈ సందర్భంగా ఆయా శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. 93 శాతం స్ట్రైక్ రేట్..' ఈ భేటీని ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడారు. రేపటితో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతుందని గుర్తు చేశారు. అయిదు సంవత్సరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం తిరోగమించిందని, అందుకే అప్పటి ప్రభుత్వాన్ని, పరిపాలనను ప్రజలు అంగీకరించలేదని అన్నారు. తమపై విశ్వాసం ఉంచి భారీ 165 నియోజకవర్గాల్లో గెలిపించారని వ్యాఖ్యానించారు. 93 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించామని చెప్పారు. ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి.. ప్రతిసారీ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడల్లా ఏదో ఒక సవాల్ ఎదురవుతుంటుందని, ఇప్పుడు మాత్రం ఒకటి రెండు కాదని, ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోన్నామని చంద్రబాబు అన్నారు. ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి అని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన తొలి రోజుల్లోనే వివిధ శాఖలపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశామని గుర్తు చేశారు. అనేక వ్యవస్థలు నిర్వీర్యం గత అయిదు సంవత్సరాల పాలనలో రాష్ట్రంలో అనేక వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని వ్యాఖ్యానించారు. వాటన్నింటినీ గాడిలో పెట్టడానికే ప్రజలు అధికారం ఇచ్చారని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఏడు నెలల పరిపాలనలో అదే చేశామని వివరించారు. పాలనను గాడిలో పెట్టడానికి ప్రయత్నిస్తోన్నామని చెప్పారు. 90కి పైగా సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌లు కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, ఇతర స్పాన్సర్డ్ స్కీమ్‌లను అనుసంధానం చేసుకుంటోన్నామని చంద్రబాబు వివరించారు. దాదాపుగా 90కి పైగా సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌లు ఉంటే వాటి నిధులన్నింటినీ కూడా గత ప్రభుత్వం మళ్లించిందని విమర్శించారు. ఇప్పుడు వాటన్నింటినీ సరి చేయాలనే ఉద్దేశంతో ప్రజలు తమకు అధికారాన్ని అప్పగించారన్నారు.



## ఈ వినియోగదారులకు అలర్ట్.. మీ బ్యాంక్ ఖాతా లింక్ చేశారా



**ముంబై-నవభూమి:** యూనివర్సల్ అకౌంట్ నంబర్ యాక్టివేషన్, బ్యాంక్ ఖాతాను ఆధార్‌తో లింక్ చేయడానికి సంబంధించి నుంచి కీలక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో ఉద్యోగులు ఫిబ్రవరి 15, 2025 వరకు ఈ ప్రక్రియను పూర్తి చేయాలి. లేదంటే ద్వారా వచ్చే అనేక ప్రయోజనాలను పొందలేరు. ఈ గడువు ఇదివరకు జనవరి 15, 2025 వరకు ఉండేది. కానీ దీన్ని ఇప్పటికే ఫిబ్రవరి 15 వరకు పొడిగించినట్లు వెల్లడించింది. యాక్టివేట్ చేయకపోతే ఎలాంటి నష్టం? సమాచారం ప్రకారం ఫిబ్రవరి 15 నాటికి యాక్టివేట్ చేయని ఉద్యోగులు పథకం ద్వారా లభించే ప్రయోజనాలను పొందలేరు. ఈ పథకం 2024-2025 కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించబడింది. ఈ పథకం ద్వారా సభ్యులకు కొన్ని ప్రోత్సాహకాలు సౌకర్యాలను అందిస్తారు. ఈ క్రమంలో ఉద్యోగులు తమ బ్యాంక్ ఖాతాను ఆధార్‌తో లింక్ చేయడంలో ఆలస్యం చేస్తే ద్వారా అందించే సదుపాయాలు, ప్రయోజనాలు పొందడం కష్టమవుతుంది.కొత్త విధానంతో ఉద్యోగుల కోసం మంజూరైన ప్రతి సౌకర్యం లభించేలా చూసుకునేందుకు , ఆధార్, బ్యాంక్ ఖాతా లింకింగ్ చాలా ముఖ్యం. ఇది వారికి పలు రకాల స్కీంల ద్వారా అనేక ప్రయోజనాలను అందించడానికి కూడా సహాయపడుతుంది.

## అమెరికా, యూకే..అక్రమ వలసలపై ఇండియా వేట కూడా మొదలు..



**వాషింగ్టన్-నవభూమి:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏ క్షణాన మొదలుపెట్టారో కానీ.. ప్రపంచం అంతటా ఇప్పుడిదే హాట్ టాపిక్ అయింది.. ట్రంప్ సంకెళ్లు వేసి మరీ అమెరికా నుంచి పంపించి వేస్తున్నట్లుగా కథనాలు వస్తుంటే.. యూకే కూడా అరెస్టులు చేసి అక్రమ వలసదారులను వెళ్లగొట్టే ప్రయత్నం సాగిస్తోంది. గత నెల 20న ట్రంప్ అధ్యక్షుడు అయిన తర్వాత అక్రమ వలసదారుల వేట మొదలపెట్టారు. ఆ నెలలోనే యూకే (యునైటెడ్ కింగ్ డమ్) కూడా దీనిని అందిపుచ్చుకుంది. తమ దేశంలోకి వివిధ మార్గాల్లో అక్రమంగా వచ్చిన 600 మందిని అదుపులోకి తీసుకుంది. 2024 జూలైలో కీర్ స్టార్మర్ బ్రిటన్ ప్రధానిగా ఎన్నికైన తర్వాత లేబర్ పార్టీ ప్రభుత్వం భద్రతపై ప్రత్యేక దృష్టిసారించింది. ఆ క్రమంలోనే జనవరిలో ఇమ్మిగ్రేషన్ విభాగం.. సరైన అనుమతుల్లేకుండా యూకేలో అడుగుపెట్టి.. బార్లు, రెస్టారెంట్లు, కార్ వాషింగ్ కేంద్రాలు, స్టోర్లలో పనిచేస్తున్న వందలాది అక్రమ పనివారిని అరెస్టు చేసింది. ఇక ట్రంప్ సర్కారు సైతం గత కొన్ని రోజుల నుంచి అక్రమ వలసదారుల ఏరివేతను టాప్ ప్రయారిటీగా చేపట్టింది. వీరిలో 200 మంది పైగా భారతీయులను స్వదేశానికి పంపే ప్రయత్నం చేస్తోంది. కొందరు ఇప్పటికే తిరిగి వచ్చేశారు కూడా. దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వం మారిన వెంటనే పరిస్థితులు కూడా మారుతున్నాయి. వాస్తవానికి గత నెలలోనే ఢిల్లీలో అక్రమ వలసదారుల ఏరివేతకు ముమ్మర సోదాలు జరిగాయి. తాజాగా రాజధానిలో అక్రమంగా మకాం వేసిన 16 మంది విదేశీయులను వెనక్కి పంపించేంది కేంద్ర ప్రభుత్వం. వీరిలో పొరుగునున్న బంగ్లాదేశ్‌కు చెందిన ఐదుగురు, నైజీరియా వారు తొమ్మిది మంది, గినియా, ఉబ్జెకిస్థాన్‌కు చెందినవారు ఒకరు చొప్పున ఉన్నట్లు తేలింది. మరి మన హైదరాబాద్‌లో..? సగటు మనిషి జీవనానికి దేశ రాజధాని ఢిల్లీ ఎంత ఫేమస్సో.. హైదరాబాద్ కూడా అంతే.. ఈ కమ్రంలోనే తెలంగాణ రాజధానికి వందలాది మంది అక్రమంగా వచ్చారు. వీరిలో బంగ్లాదేశీలూ ఉన్నట్లు గతంలో తేలింది. కొందరు ఆఫ్రికన్ దేశాల వారు కూడా చదువు కోసం వచ్చి వీసా గడువు ముగిశాక కూడా హైదరాబాద్ లోనే ఉండిపోయారు. ఇప్పుడు ఢిల్లీ తరహాలోనే మన దగ్గరా ఏరివేత మొదలుపెట్టాల్సి ఉంది.

## మహా కుంభమేళాలో.. రూట్ మ్యాప్ విడుదల..



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** మహా కుంభమేళాలో ఫిబ్రవరి 12 మాఘ పూర్ణిమ రాజస్నానం. ఈ సందర్భంగా ప్రయాగ్‌రాజ్ చుట్టు పట్ల రెండు రోజుల ముందు నుంచే దాదాపు 300 కి.మీ. మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మౌని అమావాస్య సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనను దృష్టిలో ఉంచుకుని జనసమూహ నియంత్రణకు.. రేపటి నుంచి మహా కుంభమేళాలో ఈ సమయాల్లో నో వెహికల్ జోన్ రూల్ అమల్లోకి రానుంది. మహా కుంభమేళాలో రేపు (ఫిబ్రవరి 12) మాఘ పూర్ణిమ రాజస్నానం. ఈ సందర్భంగా బుధవారం అమృత స్నానం చేయాలని భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. కొన్ని రోజుల ముందు నుంచే ప్రయాగ్‌రాజ్ చుట్టు పట్ల రెండు రోజుల ముందు నుంచే దాదాపు 300 కి.మీ. మేర వాహనాలు నిలిచిపోయాయి. వేలాది మంది భక్తులు దాదాపు 30 గంటలుగా ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకున్నారు. మౌని అమావాస్య సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనను దృష్టిలో ఉంచుకుని మహా కుంభమేళాలో జనసమూహ నియంత్రణకు నో వెహికల్ జోన్ రూల్ తీసుకొచ్చింది యూపీ ప్రభుత్వం. ఏయే సమయాల్లో ఈ నిబంధన జాతర జరిగే ప్రాంతంలో వర్తిస్తుందో రూట్ మ్యాప్ విడుదల చేసింది.ప్రయాగ్‌రాజ్‌లో భారీ ట్రాఫిక్ జామ్:రేపు (ఫిబ్రవరి 12) మాఘ పూర్ణిమ అమృత స్నానం కోసం కావున మహాకుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. ప్రయాగ్‌రాజ్ చుట్టుపట్ల 300 కి.మీ మేర వాహనాల నిలిచిపోవడమే ఇందుకు సాక్ష్యం. జాతర జరిగే ప్రాంతంలో భక్తులు నిమిషాల్లో నడవగలిగే దూరాన్ని చేరుకునేందుకు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి. మౌని అమావాస్య నాడు జరిగినట్లుగా తొక్కిసలాట ఏర్పడకుండా భక్తుల రద్దీ నియంత్రణకు ఈ సారి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది యూపీ ప్రభుత్వం. నో వెహికల్ జోన్ రూల్ సహా వీవీఐపీ పాసులను రద్దు చేస్తూ నిబంధనలు తీసుకొచ్చింది.

**ఈ సమయాల్లో నో పార్కింగ్ రూల్.. వీవీఐపీ పాసులు రద్దు..**

జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళాను ఇప్పటి వరకూ 40 కోట్లకు మందికి పైగా భక్తులు సందర్శించారు. ఫిబ్రవరి 26 కుంభమేళాలో ఆఖరిరోజు. రేపటి నుంచి నియమిత ప్రదేశాల్లో మాత్రమే పార్కింగ్ అందుబాటులో ఉంటుంది. మహా కుంభమేళాకు 11 జిల్లాల నుంచి వచ్చే వాహనాల కోసం రూట్ ప్లాన్ విడుదల చేసింది ప్రభుత్వం. 36 పార్కింగ్ స్థలాలలో మాత్రమే వాహనాలను పార్క్ చేయగలరు. సోమవారం రాత్రి 8 గంటల నుంచే మహాకుంభమేళా ప్రాంతంలో పరిపాలనా/వైద్య వాహనాలు మినహా అన్ని రకాల వాహనాలను నిషేధించారు. ఫిబ్రవరి 13 గురువారం ఉదయం 8 గంటల వరకు ఈ నిబంధన అమలవుతుంది.

భక్తులు సజావుగా స్నానం చేయడానికి వీలుగా ఫిబ్రవరి 11 ఉదయం 4 గంటల నుంచే మొత్తం మేళా ప్రాంతాన్ని 'నో వెహికల్ జోన్'గా ప్రకటించారు. అత్యవసర సేవలకే అనుమతి ఉంటుంది.అయితే, ఫిబ్రవరి 11న సాయంత్రం 5 గంటల తర్వాత ప్రయాగ్‌రాజ్‌లో 'నో వెహికల్ జోన్' అమలు చేయరు.

మహా కుంభ స్నానానికి బయటి నుంచి వచ్చే భక్తులు వాహనాలను ఫిబ్రవరి 11న ఉదయం 4 గంటల తర్వాత సంబంధిత పార్కింగ్ స్థలాల్లోనే పార్క్ చేయాలి. అవసరమైన, అత్యవసర సేవల వాహనాలకు మినహాయింపు ఉంటుంది.

ఫిబ్రవరి 12న మేళా ప్రాంతం నుంచి భక్తులను సజావుగా తరలించే వరకూ అడ్వైజరీలో పేర్కొన్న ట్రాఫిక్ రూల్స్ అమల్లో ఉంటాయి.

ప్రయాగ్‌రాజ్, మేళా ప్రాంతంలో వాహనాల ప్రవేశం, నిష్క్రమణపై ఉన్న ఈ ఆంక్షలు 'కల్పవాసి' వాహనాలకు కూడా వర్తిస్తాయి.

# వీవీఐపీల భద్రత కోసం అధునాతన వాహనాలు



**ఏపీ-నవభూమి:** ఏపీలో వీఐపీల భద్రత కోసం ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకుంటోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి అతిథుల తాకిడి ఎక్కువైంది. పెట్టుబడుల పెట్టేందుకు నిత్యం ఎవరో ఒకరు రాష్ట్రానికి వస్తూనే ఉన్నారు. అలాంటి వారి భద్రత ప్రభుత్వానికి సవాల్ గా మారింది. అదేవిధంగా రాష్ట్రపతి, ప్రధాని, కేంద్ర మంత్రుల పర్యటన సమయంలో బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొరత సమస్యగా మారింది. దీన్ని అధిగమించేందుకు చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, వీఐపీల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాల్సివుందని అంటున్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో 10 బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను సమకూర్చుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం రూ.9.20 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో 10 ఫార్చునర్ వాహనాలు కొనుగోలు చేయనుంది. వీటికి బుల్లెట్ ప్రూఫ్ ఫ్రాబ్రికేషన్ చేయించాలని సూచించింది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు రాష్ట్రంలో కొందరు ముఖ్యనేతలు, రాష్ట్రానికి అతిథులుగా వచ్చే వారి కోసం ఈ కొత్త వాహనాలు అందుబాటులో ఉంచనున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల్లో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. అదేవిధంగా రాష్ట్రపతి ఒకసారి, ప్రధాని రెండు సార్లు రాష్ట్రంలో పర్యటించారు. కేంద్ర మంత్రులు ఎప్పటికప్పుడు వస్తూనే ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ప్రతి నెలా జిల్లాల పర్యటనకు వెళుతున్నారు. దీనివల్ల పోలీసులు భద్రతాపరమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. దీంతో 10 కొత్త వాహనాలు అందుబాటులో ఉంటే ఈ సమస్యను చాలా వరకు నివారించవచ్చని ప్రభుత్వానికి నివేదించారు. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## పార్లమెంటులో ఏపీ లిక్కర్ మంటలు!



**ఏపీ-నవభూమి:** ఏపీలో లిక్కర్ స్కాం పార్లమెంటులో వాడివేడి చర్చకు దారితీసింది. గత ఐదేళ్ల పాలనలో భారీ కుంభకోణం జరిగిందని, ఢిల్లీ లిక్కర్ స్కాంను మించి పదిరెట్లు ఎక్కువ అవినీతి జరిగిందని బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ ఆరోపించారు. ఆయనకు కౌంటరుగా వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కూడా తీవ్ర విమర్శలు చేయడంతో లోక్ సభలో కాసేపు లిక్కర్ మంటలు చెలరేగాయి. ఏపీ లిక్కర్ స్కాంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 2019-24 మధ్య వైసీపీ పూర్తిగా లిక్కర్ విధానాన్ని మార్చివేసిందని తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో మద్యం అమ్మకాలు చేయడమే కాకుండా, పూర్తిగా నగదు రూపంలోనే విక్రయాలు జరిగాయని ఆరోపించారు. ఆయన మాట్లాడుతుండగా, జోక్యం చేసుకున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి బీజేపీ ఎంపీపై విరుచుకుపడ్డారు. సీఎం రమేశ్ బీజేపీ కోసం కాకుండా టీడీపీకి పనిచేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం నుంచి కాంట్రాక్టులు దక్కించుకునేందుకు తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో లిక్కర్ స్కాంపై చర్చ జరగడంతో దేశవ్యాప్తంగా ఈ ఇష్యూ సంచలనం అవుతోంది. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ఈ వ్యవహారంపై దర్యాప్తునకు సిట్‌ను నియమించిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వంలోని కొందరు కీలక ప్రజాప్రతినిధులకు ఈ స్కాంలో పాత్ర ఉందని టీడీపీ కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. నేడో రేపో ఈ కేసులో అరెస్టులు ఉంటాయని చెబుతుండగా, ఏకంగా పార్లమెంట్ వేదికగా చర్చ జరగడం ఆసక్తికరంగా మారింది. లిక్కర్ స్కాంలో రూ.3 వేల కోట్ల కుంభకోణం జరిగిందని ప్రభుత్వం ఆరోపిస్తోంది.

## కుంభమేళా ఎఫెక్ట్.. ట్రైన్ ఏసీ కోచ్ అద్దాలు బద్దలు..



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు, పర్యాటకులు పెద్ద ఎత్తున హాజరవుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కోట్లాది మంది భక్తులు ఈ మహా కార్యక్రమంలో పాల్గొన్నారు. మరొపక్క.. ఫిబ్రవరి 26తో ఈ మహా కుంభమేళా కార్యక్రమం ముగియనుంది. వీలైనంత తొందరగా పాల్గొనాలని భక్తులు భావిస్తున్నారు. ఈ సమయంలో ఏ వాహనం దొరికితే ఆ వాహనంలో ప్రయాగ్ రాజ్ కు చేరుకోవాలని ప్రయత్నిస్తున్నారు. మరోపక్క ట్రైన్స్ అన్నీ కిటకిటలాడుతున్నాయి. ఈ సమయంలో.. సమయం లేదు మిత్రమా అంటూ పలువురు ప్రయాణికులు ట్రైన్ అద్దాలు బద్దలుకొట్టిమరీ ఎక్కుతుండటం గమనార్హం. అవును... కుంభమేళాలో పాల్గొనాలని ప్రయత్నంలో ఉన్న భక్తుల కారణంగా రైల్వే స్టేషన్లన్నీ కిక్కిరిసిపోతున్నాయి. ఈ నేపథ్యంలో బీహార్ లోని రైళ్లన్నీ ప్రయాణికులతో నిండిపోతున్నాయి. రైల్లో కూర్చొనేందుకు స్థలం దొరకకపోవడంతో ప్రయాణికులు రైలుపై దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. బీహార్ లోని మధుబని రైల్వేస్టేషన్ లో స్వతంత్ర సెనాని ఎక్స్ ప్రెస్ కిక్కిరిసిపోయింది. లోపల మరో ప్రయాణికుడు కాలు పెట్టడానికి కూడా అవకాశం లేనంతగా నిండిపోయింది. దీంతో... అధికారులు డోర్లు మూసేశారు. ఈ నేపథ్యంలో కొంతమంది ప్రయాణికులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఏది ఏమైనా సరే ట్రైన్ ఎక్కాలని నిర్ణయించుకున్నట్లున్నారు. ఆగ్రహంగా ఏసీ కోచ్ విండో అద్దాలు పగులగొట్టి.. లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలో పలువురుకి స్వల్పంగా గాయాలయ్యాయని తెలుస్తోంది. ఆ సమయంలో రైల్వే పోలీసులు అక్కడే ఉన్నా ఏమీ చేయలేకపోయారని అంటున్నారు. ఈ ఘటన నేపథ్యంలో సుమారు 25 నిమిషాల పాటు రైలు నిలిచిపోయిందని చెబుతున్నారు. కాగా... మహా కుంభమేళాలో ఇప్పటివరకూ సుమారు 45 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానం ఆచరించారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. మకర సంక్రాంతి, మౌని అమావాస్య, బసంత్ పంచమి సందర్భంగా "అమృత స్నానాలు" మిగిసిన సంగతి తెలిసిందే. మరోపక్క ఈ నెల 26 సమీపిస్తుండటంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తూనే ఉన్నారు.

## మళ్లీ మొదలైంది... సమ్మర్‌లో ముక్క కొరకడం కష్టమేనా?



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణలోనూ పలు ప్రాంతాల్లో కోళ్లకు వైరస్ విషయం టెన్షన్ పెడుతోంది. ప్రధానంగా తూర్పుగోదావరి జిల్లా పెరవలిలో బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయ్యింది. ఈ నేపథ్యంలో మిగిలిన కోళ్లను నిర్మూలించేందుకు ప్రత్యేక బృందాలు ఫ్లూ వ్యాపించిన పౌల్ట్రీ ఫార్మ్ ల కు వస్తున్నాయి. ఫ్లూ నిర్ధారణ అయిన పౌల్ట్రీలో కోళ్లకు మత్తు ఇచ్చి చనిపోయేలా చేస్తున్నాయి. అనంతరం ఆ కోళ్లను గొయ్యి తీసి పూడ్చిపెడుతున్నారు. ఈ సమయలో పౌల్ట్రీ పరిశ్రమల వద్దకు చేరుకుంటున్న ప్రత్యేక బృందాలు పీపీఈ కిట్లు ధరించి కోళ్లకు ఎనస్తీషియా ఇస్తున్నారు. ఫలితంగా.. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ తెలంగాణ ప్రభుత్వం కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేసింది. . అటు ఏపీతో పాటు తమ ప్రాంతంలోనూ కోళ్లలో వైరస్ వేగంగా వ్యాపిస్తోన్న వేళ తెలంగాణ పశు సంవర్ధక శాఖ అలర్ట్ అయ్యింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ పశు సంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సభసాచి గోష్.. ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా.. పౌల్ట్రీ రైతులు బయో సెక్యూరిటీ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఈ సందర్భంగా వైరస్ సోకిన కోళ్లను దూరంగా పూడ్చిపెట్టాలని స్పష్టం చేశారు. వాటిని తరలించే విషయంలో కీలక జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మరోపక్క.. ఈ బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ మార్కెట్ లో అమ్మకాలు పడిపోయాయి. చికెన్ రేటు కేజీ 30 రూపాయలకు పైగా తగ్గిపోయిందని అంటున్నారు. మరోపక్క బర్డ్ ఫ్లూ నేపథ్యంలో తూర్పు గోదావరి జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలకు కోడి గుడ్ల సరఫరా నిలిపేసినట్లు చెబుతున్నారు. కాగా... ఏపీలో వివిధ ప్రాంతాల్లో చనిపోయిన కోళ్ల నుంచి తీసిన నమూనాలను మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో ఉన్న నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైసెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ కు పంపారు. వీటిలో తూర్పు గోదావరి జిల్లా పెరవలి, పశ్చిమ గోదావరి జిల్లా వెల్పూరులోని ఫారాల నుంచి పంపిన శాంపుల్స్ ఏవియన్ ఇన్ ఫ్లుయేంజా (హెచ్5ఎన్1 - బర్డ్ ఫ్లూ) పాజిటివ్ గా గుర్తించారు.

## అక్రమ వలసదారుల మాటున.. యూకేలో భారత రెస్టారెంట్లు టార్గెట్!



**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా బాటలోనే అక్రమ వలసదారుల ఏరివేత పాట పాడుతున్న యునైటెడ్ కింగ్ డమ్ (యూకే) ఇప్పుడు మరింత ముందుకెళ్తోంది.. అక్రమ వలసదారుల ఏరివేతలో భాగంగా భారతీయ రెస్టరంట్‌లను టార్గెట్ చేసింది. వలసదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు పరిణామాలను బట్టి తెలుస్తోంది. అమెరికాలో అత్యధిక శాతం భారతీయ విద్యార్థులు పనిచేసేది భారతీయ హొటళ్లలోనే. అందుకనే ట్రంప్ ఆంక్షలతో అక్కడ కల్లోలం రేగింది. ఇప్పుడు బ్రిటన్ కూడా ఇదే పనిచేస్తోంది. పార్లమెంటులో ఏపీ లిక్కర్ మంటలు! యూకే ప్రభుత్వం వాస్తవానికి మొన్నటివరకు అక్రమ వలసదారులపై కఠిన చర్యలను గురించి ఆలోచించలేదు. గత జూలైలో ప్రధాని కీర్ స్టార్మర్ ఎన్నికయ్యాక మాత్రం అక్రమ వలసలపై మాట్లాడారు. ఆ తర్వాత పెద్దగా పట్టించుకోలేదు. అయితే, అమెరికాలో ట్రంప్ చేస్తున్న చర్యలను చూసి యూకే కూడా అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపాలని చూస్తోంది. ఇందులో ప్రధానంగా భారతీయ రెస్టరంట్లను లక్ష్యంగా చేసుకుంటుండడం ఆందోళన కలిగిస్తోంది. క్షుణ్ణంగా తనిఖీలు.. 'యూకే వైడ్ బ్లిట్జ్' పేరుతో వలసదారులు పనిచేసే భారత రెస్టరంట్లలో పెద్దఎత్తున సోదాలు చేయిస్తోంది యూకే సర్కారు. వీటితో పాటు కార్ వాష్ ఏరియాలు, కన్వీనియెన్స్ స్టోర్లు, బార్లపై ముందుగా అనుకున్నట్లే తనిఖీలు చేపట్టింది. సోమవారం వరకు 600 మందిని అరెస్టు చేసింది. హంబర్‌సైడ్ ప్రాంతంలోని ఓ భారతీయ రెస్టరంట్ పై జరిపిన సోదాల్లో చట్టవిరుద్ధంగా పనిచేస్తున్న ఏడుగురిని యూకే ఇమ్మిగ్రేషన్ అధికారులు అరెస్టు చేశారు. మరో నలుగురిని కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరిని విచారిస్తున్నారు. దక్షిణ లండన్ లోని ఓ భారతీయ గ్రాసరీ గోదాంలో తనిఖీలు జరిపి ఆరుగురిని అరెస్టు చేశారు. మరికొందరిని అదుపులోకి తీసుకున్నారు. చట్టాలను ఉల్లంఘించి వలసదారులకు అక్రమంగా ఉపాధి కల్పించే చర్యలను అడ్డుకోవడానికే ఈ కఠిన చర్యలు అని యూకే ప్రభుత్వం చెబుతోంది. గత నెలలో దాదాపు 828 ప్రాంగణాల్లో తనిఖీలు చేసి అక్రమంగా పనిచేస్తున్న 609 మందిని అరెస్టు చేశారు. దేశంలో అక్రమ వలసలు పెరిగాయి. ఇలాంటివారు చాలామంది పని చేస్తున్నారు. ఈ చట్ట వ్యతిరేక వలసలను ముగిస్తామని స్టార్మర్ ప్రకటించారు. స్టార్మర్ సర్కారు దాదాపు 4వేల మంది అక్రమ వర్కర్లను అరెస్టు చేసింది. ఇప్పుడు భారతీయ రెస్టరంట్లను టార్గెట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. అక్రమ వలసదారుల అడ్డగింత, సరిహద్దు రక్షణ, శరణార్థుల బిల్లుపై యూకే పార్లమెంటులో సోమవారం చర్చ జరిగింది.

## మోడీ గెలుస్తూ పోతున్నారు... రూపాయి తగ్గుతూ పోతోంది !



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీ గెలుస్తోంది. ఏ రాష్ట్రంలో అయినా ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఫలానా వారిని చూపించడం లేదు. అంతా నరేంద్ర మోడీ పేరు మీదనే ప్రచారం సాగుతోంది. నరేంద్ర మోడీ చరిష్మా తగ్గిందని విపక్షాలు భ్రమలు పడుతున్నాయని ఎన్నికల ఫలితాలు చూపిస్తూ వెక్కిరిస్తున్నాయి. కమల వికాసం అలా జరుగుతూ పోతోంది. మోడీ నాయకత్వంలో బీజేపీ ఒక్కో రాష్ట్రాన్ని గెలుచుకుని దేశాన్ని కాషాయ భారతంగా మారుస్తోంది. బీజేపీ గెలుపు ఖాయమన్న భావనకు అంతా వచ్చేస్తున్నారు. పోటీలు నామమాత్రం అవుతున్నాయి. గెలుపు అన్నది బీజేపీకి ఆనవాయితీగా మారుతోంది.ఎమర్జెన్సీ తరువాత దేశానికి నచ్చిన ఒకే ఒక నాయకురాలుగా ఇందిరాగాంధీ ఉన్నారు. ఆ తరువాత ప్రధానులు అయిన వారిలో వాజ్ పేయ్ ప్రజాదరణ మెండుగా ఉన్నా ఆయన సైతం బీజేపీకి మెజారిటీ సాధించిపెట్టలేకపోయారు. అయితే నరేంద్ర మోడీ బీజేపీని రెండు సార్లు పూర్తి స్థాయి మెజారిటీతో గెలిపించడమే కాకుండా ఎన్డీయే మిత్రులను దగ్గర చేసుకుని మూడోసారి ప్రధాని అయ్యారు. అంతే కాదు అనేక రాష్ట్రాలలో ప్రత్యర్థుల ఎత్తులను చిత్తు చేస్తూ కమల వికాసానికి దారులు వేస్తునారు. ఇందిరాగాంధీ తరువాత అంతలా దేశానికి నచ్చే నేతగా మోడీ నిలిచారు. మరి మోడీ పాలనలో ఏమి జరిగింది ఏఏ వర్గాలు సంతోషంగా ఉన్నాయి అంటే జవాబు ఎవరికి వారే చెప్పుకోవాలి. దేశంలో ద్రవ్యోల్బనం స్థాయిలు పెరిగాయి. ఆహార ద్రవ్యోల్బనం పెరిగింది. ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. నిరుద్యోగం అలాగే పెరుగుతోంది. ఇక జీడీపీ కూడా తగ్గుతోంది అని ఆర్థిక సర్వేలు చెబుతున్నాయి. మరో వైపు రూపాయి డాలర్ తో పోటీ పడలేక విలవిలలాడుతోంది. అయినా సరే మోడీ గెలుస్తూనే ఉన్నారు. ఇదిలా ఉంటే ఫిబ్రవరి 10న ప్రారంభ వాణిజ్యంలో అమెరికా డాలర్‌తో రూపాయి 45 పైసలు క్షీణించి రికార్డు స్థాయిలో 87.95 స్థాయికి చేరుకుంది, విదేశీ మార్కెట్‌లో అమెరికన్ కరెన్సీ బలం దేశీయ ఈక్విటీలలో ప్రతికూల ధోరణిని చూపించింది. రూపాయి చూస్తే గరిష్టంగా క్షీణిస్తోంది. దాంతో చెల్లని రూపాయిగా మారిపోతోంది. ఇదంతా భారతదేశ ఆర్థిక స్థితిని సూచిస్తోంది అని అంటున్నారు. ఇక వెనక్కి వెళ్ళి చూస్తే 2014లో నరేంద్ర మోడీ దేశానికి తొలిసారి ప్రధాని అయినపుడు రూపాయి విలువ డాలరు తో పోలిస్తే 59.44 ఉండేది. అది 2015లో 62.30 గా ఉంది. 2016లో 67.63గా ఉంది. 2018లో మనకు నచ్చేలా: బడ్జెట్‌పై చంద్రబాబు కామెంట్స్ 74.00 గా ఉంది. 2021లో 76.31గా ఉంది. 2022లో 81.16గా, 2023లో 83.21గా ఉంది. 2024లో 84.80గా ఉంటే 2025 జనవరి 6వ తేదీ నాటికి 85.61గా ఉంది. గత పదేళ్ళలో దాంతో డాలర్ ముందు రూపాయి ఎంతలా బక్కచిక్కిందో అర్థం చేసుకోవచ్చు అని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. భారతీయ కరెన్సీ విలువ అమెరికా డాలర్ కంటే ఎపుడూ తక్కువగా ఉంటుంది. అయితే దేశానికి స్వాతంత్రం వచ్చిన 1947లో అది 3.30గా ఉంది. అలా 1975 నాటికి వచ్చేదాకా 8.39 గా ఉండేది. అయితే దేశంలో ఆర్థిక విధానాలతో పాటు ఇతర అనేక అంశాలు రూపాయి విలువలను డాలరు ముందు నిర్ణయిస్తాయి. అలా చూస్తే కనుక గతంలో ఎన్నడూ లేని విధంగా రూపాయి విలువ పడిపోతోంది అని అంటున్నారు. విదేశాలకు వెళ్లే చాలా మంది భారతీయ కరెన్సీని అమెరికా డాలర్ గా మార్చుకుంటారు. యుఎస్ డాలర్ అంతర్జాతీయ వాణిజ్యం మారకంలో ఎక్కువ భాగం ఈ కరెన్సీని ఉపయోగించి విలువైనదిగా పరిగణించబడే స్థాయిలో ఉంది. డాలర్ విలువ చాలా దేశాల కరెన్సీల కంటే ఎల్లప్పుడూ ఎక్కువగా ఉంటుంది. అయితే కువైట్ దినార్, బహ్రెయిన్ దినార్, బ్రిటీష్ పౌండ్ యూరో వంటి కొన్నిదేశాల కరెన్సీల విలువలు అమెరికా డాలర్ కంటే ఎక్కువ విలువ కలిగి ఉంటాయి. భారత కరెన్సీ మాత్రం మరీ దారుణంగా డాలర్ ముందు వెలవెల పోవడమే చిత్రాతిచిత్రం. అయినా కాషాయం పార్టీ దేశ ప్రజలకు బాగా నచ్చుతోంది. అదే విచిత్రంగా ఉంది అని అంటున్నారు.సమయంలో భక్తులు సేద తీరేందుకు కాంపా ఆశ్రమాలను ఏర్పాటు చేసింది. యాత్రికులకు ఎల్లవేళలా మెరుగైన ఫోన్ సేవలు అందుబాటులో ఉండేలా అదనపు 4జీ, 5జీ బీటీఎస్‌లను ఏర్పాటు చేయడంతో పాటు ప్రస్తుతమున్న సదుపాయాలను మరింత మెరుగు పరిచింది. కీలక ప్రాంతాల్లో మొబైల్ టవర్లు, చిన్న సెల్ స్టేషన్లను కూడా నెలకొల్పింది.

## యత్నాళ్‌కు అధిష్టానం షాక్.. క్రమశిక్షణ కమిటీ నోటీసులు

**బెంగళూరు:-నవభూమి:** బీజేపీలో మరో గుబులు పట్టుకుంది. ఇప్పటివరకు గ్రూపు విభేదాలతో తారస్థాయికి చేరిన వర్గపోరుకు చెక్ పెట్టాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. రెబెల్ నేత బసనగౌడ పాటిల్ యత్నాళ్‌కు అధిష్ఠానం నోటీసులు జారీ చేసింది. క్రమశిక్షణా కమిటీ ద్వారా జారీ చేసిన నోటీసులలో 72 గంటలలోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. బీజేపీ కేంద్ర క్రమశిక్షణా కమిటీ కార్యదర్శి ఓంపాఠక్ సోమవారం నోటీసులు జారీ చేశారు.పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర, మాజీ సీఎం యడియూరప్పలతోపాటు వారి ఆప్తులకు వ్యతిరేకంగా మారిన యత్నాళ్‌కు ఇచ్చిన నోటీసులకు ఎలాంటి వివరణ ఇస్తారనేది వేచి చూడాలి. యత్నాళ్‌తోపాటు రెబెల్ కూటమి సభ్యులంతా ఢిల్లీలో ఉన్నారు. రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రి సోమణ్ణ భేటీ అయ్యారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in



## సీఐడీ విచారణకు రామ్‌గోపాల్ వర్మ డుమ్మా



**గుంటూరు-నవభూమి:** ఏపీ సీఐడీ విచారణకు దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ డుమ్మా కొట్టారు. సోమవారం ఆయన గుంటూరు సీఐడీ అధికారుల ముందు విచారణకు హాజరు కావాల్సి ఉంది. అయితే 8 వారాల గడువు కావాలని ఆయన తరుపు న్యాయవాది సీఐడీ అధికారులను కోరారు. రాంగోపాల్ వర్మ 2019లో కమ్మ రాజ్యంలో కడప రెడ్లు' పేరుతో ఓ చిత్రాన్ని తెరకెక్కించారు. ఆ చిత్రం పేరుపై తెలంగాణ హైకోర్టులో కొందరు పిల్ వేయడంతో 'అమ్మ రాజ్యంలో కడప బిడ్డలు' అనే పేరుతో విడుదల చేశారు. అయితే యూట్యూబ్‌లో మాత్రం 'కమ్మ రాజ్యంలో కడప రెడ్లు' పేరిటే విడుదల చేశారంటూ సీఐడీ పోలీసులకు మంగళగిరి సమీపంలోని ఆత్మకూరుకు చెందిన బండారు వంశీకృష్ణ సీఐడీ అధికారులకు ఫిర్యాదు చేసారు. ఈ మేరకు వర్మపై మంగళగిరిలోని సీఐడీ పోలీస్‌స్టేషన్లో గతేడాది నవంబరు 29న కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించిన నోటీసులను ఆర్జీవీకి ఇటీవల ఒంగోలులో సీఐడీ అధికారులు అందజేశారు. ఈ కేసులో విచారణకు నేడు ఆయన హాజరుకావాల్సి ఉండగా గడువు కోరారు. ఈ నేపథ్యంలో మరోసారి వర్మకు నోటీసులు అందజేయాలని సీఐడీ అధికారులు యోచిస్తున్నారు.

## జల సంరక్షణతోనే భద్ర భవిష్యత్తు

వేసవి సమీపిస్తున్నప్పుడే మనకు నీటిచుక్క విలువ గుర్తుకు వస్తుంది. భానుడి భగభగలకు ఉన్న ఆ కాస్తనీరూ ఆవిరైపోతూంటే దాని సంరక్షణ విలువ తెలిసొస్తుంది. ప్రస్తుతం దేశంలో మూడింట ఒక వంతు జనాభా నీటి కొరతను ఎదుర్కొంటున్నది. 2050 నాటికి నీటికొరత పెచ్చరిల్లి దేశంలోని సగం జిల్లాలు తీవ్రమైన నీటి ఎద్దడిని ఎదుర్కోనున్నాయి. గత నలభై ఏళ్లుగా సగటు వర్షపాతంలో హెచ్చుతగ్గులు ఉంటున్నాయి. అయితే వర్షపాతంలో క్షీణత లేదు. దేశంలో సగటున 1170 మి.మీల వర్షపాతం నమోదవుతోంది. కానీ వార్షిక వర్షపాతంలో ఆరు శాతం అంటే 253 బీసీఎం (బిలియన్ క్యూబిక్ మీటర్లు) మాత్రమే నిల్వ చేయగలుగుతున్నాం. అదే అభివృద్ధి చెందిన దేశాలు 25 శాతం వ్యూహాత్మకంగా శుష్క నదీపరీవాహక ప్రాంతాల్లో నిల్వ చేస్తున్నాయి. నీతిఆయోగ్ నివేదిక ప్రకారం 2030 నాటికి దేశంలో తాగునీటి సరఫరా అవసరం రెండింతలు అవుతుంది. నీటి కొరత కారణంగా స్థూల దేశీయోత్పత్తిలో ఆరు శాతం తగ్గుదల నమోదు కావచ్చని అంచనా.

భారతదేశంలో భూగర్భ జలాల వెలికితీత దశాబ్దాలుగా పెరుగుతోంది. వేగవంతమైన గ్రామీణ విద్యుదీకరణ, ఆధునిక సాంకేతికతల లభ్యతతో 1960 దశకం నుంచి ఆహార భద్రతను కల్పించడానికి ప్రభుత్వం వ్యవసాయానికి మద్దతుగా భూగర్భ జలాలను భారీగా తోడటాన్ని ప్రోత్సహించింది. దీని వల్ల బోర్‌వెల్స్ సంఖ్య గత ఐదు దశాబ్దాలలో ఒక మిలియన్ నుంచి 30 మిలియన్లకు పెరిగి భారతదేశాన్ని ప్రపంచంలోనే అతి పెద్ద భూగర్భజల వినియోగదారును చేసింది. సంవత్సరానికి 230 క్యూబిక్ కిలోమీటర్ల భూగర్భ జలాలను... అంటే ప్రపంచ భూగర్భజలాలలో నాలుగింట ఒక వంతు పైనే భారత్ వినియోగిస్తోంది. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ ఆఫ్ ఇండియా అంచనా ప్రకారం సుమారు 17శాతం భూగర్భ జలాల బ్లాక్‌లు భర్తీ అవుతున్నదానికంటే వేగంగా ఖాళీ అవుతున్నాయి.

విస్తృతమైన నదీ వ్యవస్థ కలిగి చైనా, అమెరికా తరువాత పెద్ద సంఖ్యలో (5334) ఆనకట్టలు, బ్యారేజీలు, రిజర్వాయర్లు ఉన్నా, దేశంలో సురక్షితమైన తాగునీరు, సుస్థిర వ్యవసాయ నీటిపారుదల సౌకర్యాల కొరత ఉంది. ఆనకట్టలలో 234 ప్రధాన డ్యాంలు నిర్మించి వందేళ్లు పైబడగా, 50 నుంచి 100 సంవత్సరాల మధ్యలో 1034 డ్యాంల నిర్మాణం జరిగింది. దేశంలోని భారీ, మధ్యతరహా ప్రాజెక్టులు ఒక్కసారి నిండితే రెండేళ్లపాటు నీటి భద్రత లభిస్తుంది. అయితే నిర్వహణలోపం వల్ల వీటి స్థూల నీటి నిల్వ సామర్థ్యం 325.45 బీసీఎంల (11,484.50 టీఎంసీ) నుంచి ప్రత్యక్ష నీటి నిల్వ సామర్థ్యం 8,796.64 బీసీఎం (సుమారు 8,797 టీఎంసీ)లకు తగ్గిపోయింది. ప్రతి ఏడాది సుమారు 1200 బీసీఎంల (దాదాపు 42,378 టీఎంసీలు) వర్షపు నీరు సముద్రంలో కలుస్తోంది. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ నీటి సంవత్సరం తొలి అర్ధభాగంలోనే 11,082 టీఎంసీల నీళ్లు అందుబాటులోకి వస్తే వినియోగించుకున్నది 972.83 టీఎంసీలు మాత్రమే. వృధాగా సముద్రంలో కలుస్తున్న విలువైన నీటిని నదుల అనుసంధానం ద్వారా దారి మళ్లించి వినియోగించుకోగలిగితే దేశంలో సాగునీరు, తాగునీరు ఇబ్బందులకు పరిష్కారం లభిస్తుంది. ఈ నేపథ్యంలో రాజస్థాన్‌లో పదకొండు నదుల అనుసంధానం కోసం రూ.40 వేల కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన డీపీఆర్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం రాష్ట్రానికి శుభ సంకేతంగా, నదుల అనుసంధాన ప్రక్రియలో కీలక పరిణామంగా భావించాలి. పట్టిసీమ నీటిని కృష్ణా ఆయకట్టుకు తరలించి సత్ఫలితాలు సాధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.70 వేల కోట్లతో వంశధార-గోదావరి కృష్ణాపెన్నా నదుల అనుసంధాన ప్రణాళిక కోసం చేస్తున్న ప్రయత్నాలు ఫలప్రదం అవుతాయని ఆశిస్తున్నారు. ప్రస్తుత పోకడలు కొనసాగితే, 20 ఏళ్లలో భారతదేశంలోని మొత్తం 60 శాతం జలాశయాలు ప్రమాదకర స్థితిలో ఉంటాయి. భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా చెక్ డ్యాములు, ఇంకుడు గుంతలు నిర్మాణం ద్వారా స్థానికంగా భూగర్భ జల మట్టాలను పెంచుకోవాలి. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతుల స్థానే రసాయన ఎరువులు వాడని సేంద్రియ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. ఎక్కడికక్కడ చిన్న నీటిపారుదల వ్యవస్థలను, స్థానిక నీటి వనరులను బలోపేతం చేయాలి. అడవులను సంరక్షించుకోవడంతో పాటు బీడు, బంజరు భూములను కాపాడాలి. దేశంలో సాంప్రదాయ సాగునీటి వనరులైన కాలువలు, చెరువులు, బావులు వంటి మూడు ముఖ్యమైన సాగునీటి వనరులు వర్షపు నీటిని నిల్వ చేయడంతో పాటు, ఊట జలాలను నింపుకునే సామర్థ్యం కూడా కలిగి ఉంటాయి. నిర్వహణ కొరవడి, పూడికతీత లేక, కబ్జాలకు గురై ఈ సాంప్రదాయ సాగునీటి వనరులు క్రమేపీ ఉనికి కోల్పోతున్నాయి. సాంప్రదాయ నీటి వనరులను కాపాడటంతో పాటు కొత్త చెరువులు నిర్మించి వర్షాకాలం వరదలతో వాటిని నింపుకోవాలి. మేజర్, మైనర్ కాలువ కట్టలను పటిష్ఠపరచుకుని నీటిని నిల్వ చేయాలి. వర్షాకాలంలో కురిసే ప్రతి నీటి బొట్టును భూమిలో ఇంకేలా చర్యలు చేపట్టి, నీటి వనరులను జాగ్రత్తగా కాపాడుకోవాలి. జలాశయాలలో నీటి సంరక్షణ, నదుల అనుసంధానం, నీటి పొదుపు వంటి బహుముఖ చర్యలతో నీటి భద్రతను సాకారం చేయవచ్చు.

## సంకెళ్లు వేసి యుద్ధం విమానంలో భారతీయులను తిప్పి పంపటం అమానవీయమైనది !



భారత బహిష్కృతులకు అమెరికా సంకెళ్లు వేయడం అమెరికా భారతీయులను అవమానించటమే! దానిని మోడీ పాలన సమర్థన చేయడం , ప్రజా ప్రతిపక్ష ఆందోళనల' ను ప్రక్కన పెట్టి, మానవ హక్కులను కొల్లగొట్టటాన్ని (సోమర్‌సాల్ట్) ఖండించ వలసిందే!

.ఫిబ్రవరి 6న, భారీ సి-17 అమెరికా (యు ఎస్) సైనిక విమానంలో బహిష్కరణకు గురైన భారతీయులను వారి చేతికి సంకెళ్లు వేయడం బంధించడంపై భారత పార్లమెంటు ఉభయ సభలలో అపూర్వమైన నిరసనల మధ్య, విదేశాంగ మంత్రి జై శంకర్ అమెరికా( యు ఎస్) చర్యను "ప్రామాణిక నిర్వహణ విధానం" గా సమర్థించారు. అమెరికా( యుఎస్ )నుండి అక్రమ భారతీయ వలసదారులను బహిష్కరించడం కొత్త పరిణామం కాదనీ, ఇది గతం నుండి కొనసాగుతున్న ప్రక్రియ అనీ నిరసన తెలిపిన సభ్యులకు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా వివిధ కాలాల్లో బహిష్కరణకు గురైన వారి డేటాను ఉటంకిస్తూ, 2009 నుండి, మొత్తం 15,756 అక్రమ భారతీయ వలసదారులు భారతదేశానికి బహిష్కరించబడ్డారని, 2019లో అత్యధికంగా 2042లో బహిష్కరణకు గురయ్యారని అన్నారు.

అయితే, 104 మంది బహిష్కరణకు గురైన వారి కాళ్లకు సంకెళ్లు చేతికి సంకెళ్లు వేసి, 42 గంటల పాటు సైనిక విమానంలో "కాళ్లకు తాడులతో" నిర్బంధించి తీసుకొచ్చారు. అడ్డుకున్న మహిళలు పిల్లలతో సహా వారి పట్ల అమానవీయమైన ప్రవర్తించిన వివరాలు ఆ తర్వాత బయటకు వచ్చాయి. దీని తరువాత, ఫిబ్రవరి 7న, 104 మంది అక్రమ వలసదారుల నిర్వహణపై అమెరికా పరిపాలనతో "ఆందోళనలను నమోదు చేసినట్లు" మోడీ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అయితే, వార్తా పత్రిక నివేదికలు తప్ప, ఈ అంశంపై భారతదేశం అధికారిక దౌత్యపరమైన నిరసనకు సంబంధించిన సమాచారం ఇప్పటికీ పబ్లిక్ డొమైన్‌లో లేదు. ఢిల్లీలోని అమెరికా ( యుఎస్) రాయబార కార్యాలయం దీనికి సంబంధించి ఎటువంటి సమాచారం కానీ ,వివరాలు కానీ,ఏమీ విడుదల చేయలేదు. అదే సమయంలో, ట్రంప్ నేతృత్వంలోని అమెరికా( యుఎస్ )పాలనలో తప్పిదంగా ఉంటూ, హేయమైన బహిష్కరణ విధానాన్ని ప్రామాణిక నిర్వహణ విధానం( స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్-గా సమర్థించడంలో భారత ప్రభుత్వం ఆలస్యంగా 'ఆందోళనల జెండా' ఎగుర వేయడం, ప్రతిపక్ష పార్టీల నుండి అపూర్వమైన నిరసనలు దేశవ్యాప్తంగా ప్రజల ఆగ్రహాన్ని దృష్టిలో ఉంచుకుని చూడాలి. ఆమోదించబడిన అంతర్జాతీయ విధానాల ప్రకారం, పత్రాలు లేని వలసదారుల బహిష్కరణకు సైనిక విమానాలను ఉపయోగించడం తరచుగా చేయడం సుదీర్ఘకాల సాంస్కృతిక మూలాలు ఉన్న దేశాన్ని భయపెట్టడంగా పరిగణించబడుతుంది. అందువల్ల ఇటువంటి పద్ధతులు సాధారణ పరిస్థితిలో చాలా అరుదుగా ఉపయోగించబడుతుంది. అందుకే కొలంబియా, బ్రెజిల్ లాంటి లాటిన్ అమెరికా దేశాలు తమ పౌరులను సైనిక విమానాల్లో బహిష్కరించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ తమ పౌరులను గౌరవప్రదంగా పంపాలని ట్రంప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. తక్కువ-ఆదాయ దేశం అయినప్పటికీ, సైనిక విమానంలో వారి పౌరులను బహిష్కరించడంపై తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ, కొలంబియా, వారిని తిరిగి తీసుకురావడానికి అమెరికా (యూఎస్ )కు పౌర విమానాన్ని పంపింది. అందుకే, కొలంబియా గౌరవప్రదమైన బహిష్కరణను డిమాండ్ చేసినప్పుడు, ఫాసిస్ట్ మోడీ ప్రభుత్వం జూనియర్ అమెరికాకు భాగస్వామిగా ఉండి, అదే సమయంలో, అమెరికా(యుఎస్)కి చెందిన దళారీగా భారతీయ పౌరుల పట్ల అమానవీయమైన విషయాన్ని గౌరవప్రదమైనదిగా ప్రవర్తించడంగా సమర్థిస్తోంది. కొలంబియా బ్రెజిల్ చేసినట్లుగా, భారత పౌరులను రవాణా చేయడానికి సాధారణ వాణిజ్య విమానాలు లేదా చార్టర్డ్ పౌర విమానాలను ఉపయోగించడం కోసం భారతదేశం అమెరికా (యు ఎస్)తో బేరసారాలు చేసి ఉండాలి. బదులుగా, అమెరికా (యు ఎస్) సామ్రాజ్యవాదానికి దాని దాస్యం ఫలితంగా సామ్రాజ్యవాద యజమాని భారతీయులను "నేరస్థులు", "హంతకులు", "మాదక ద్రవ్యాల వ్యాపారులు" ఇతర హేయమైన చర్యలకు పాల్పడిన వారిలా వ్యవహరిస్తున్నారు. ఇది దేశాన్ని, దేశ ప్రజలను అవమానించడమే. కేవలం మొదటి బ్యాచ్ భారతీయుల బహిష్కరణ మాత్రమే జరిగింది. అమెరికా (యు ఎస్ )లో ఇప్పటికే దాదాపు 7,25,000 మంది డాక్యుమెంట్ లేని భారతీయులు ఉన్నారు. హాస్యాస్పదంగా, మోడీ పాలన 2047 నాటికి భారతదేశం, విశ్వ గురువు విక్షిత్ భారత్‌గా రూపొందుతుందని,%అంతర్జాతీయ అధ్యయనాలు నివేదికల ప్రకారం, ప్రపంచంలోని 50% కంటే ఎక్కువ మంది "పూర్తి పేదరికంతో"తో, భారతదేశం ఇప్పుడు "ప్రపంచ పేదరికం కోటగా" అపూర్వమైన నిరుద్యోగంతో, నిరుద్యోగం "బంజరు భూమి"గా మారుతోంది. ఈ నేపథ్యంలో అభాగ్యులైన భారతీయులు, జీవనోపాధి మనుగడ కోసం, అనుమతి లేకుండా కూడా అమెరికా(యుఎస్)కు వలస వెళ్ళవలసి వస్తుంది..ఇంతలో, మోడీ పాలన అమెరికా (యుఎస్ ఏ) సామ్రాజ్యవాదానికి విపరీతమైన దాస్యం, బిజెపిని తన రాజకీయ సాధనంగా ఉపయోగించే దాని స్వంత గురువు రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ (ఆర్ఎస్ఎస్) స్వాభావిక లక్షణం అని గమనించాలి. ఉదాహరణకు, అమెరికా(యుఎస్) సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వియత్నాం ప్రజలు చేస్తున్న వీరోచిత పోరాటానికి భారత ప్రజలు సంఘీభావంగా నిలబడి, అమెరికా(యుఎస్) యుద్ధ ప్రయత్నానికి హృదయపూర్వకంగా మద్దతు ఇస్తున్నప్పుడు, అప్పటి



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్ )అధినేత గోల్వాల్కర్ తన సందేశాన్ని నాటి అమెరికా(యుఎస్) అధ్యక్షుడికి ఇలా పంపారు: "దేవుని దయతో అమెరికా(యుఎస్ఏ) స్వేచ్ఛా ప్రపంచానికి నాయకురాలు. ధర్మం అధర్మం నేడు ప్రపంచవ్యాప్త యుద్ధంలో నిమగ్నమై ఉన్నాయి. ఈ యుద్ధంలో అమెరికా (యు ఎస్ ఏ) ధర్మం వైపు మొగ్గు చూపుతుంది. నిస్సందేహంగా, నయాఫాసిస్ట్ ట్రంప్ అమెరికా(యుఎస్ఏ)లో అధికారంలోకి వచ్చినందున ఇద్దరి మధ్య ఈ సంబంధం ఇప్పుడు కొత్త ఎత్తులకు చేరుకుంటుంది. ఈ సంబంధం కొత్త క్షితిజాలనుకోరుతోంది. అమెరికా యుద్ధవిమానంలో నిస్సహాయ , భారతీయ పౌరుల పట్ల భయంకరంగా, గౌరవం లేకుండా అమానవీయ పద్ధతుల్లో అమెరికా ప్రభుత్వం వ్యవహరించగా ఈ దుర్మార్గ చర్య పట్ల మోడీ పాలన సిగ్గులేని ప్రతిస్పందన, దాని గురువు ఈ "సాంస్కృతిక జాతీయవాదం" తార్కిక పరిణామం. ఇది తప్పనిసరిగా కులతత్వంతో కూడుకున్న అమెరికా (యు.ఎస్.ఎ) సామ్రాజ్యవాదానికి బానిసగా మోకరిల్లటమే.

దీనికి మరో కోణం కూడా ఉంది. బెంగళూరులో అనారోగ్యంతో ఉన్న తన తల్లిని పరామర్శించినందుకు భారత-అమెరికన్ రాజకీయవేత్త మాజీ సీటెల్ సిటీ కౌన్సిలర్ "క్షమా సావంత్"కు మోడీ పాలన అన్యాయంగా" వీసా" నిరాకరించడం ఒక ఉదాహరణ. 'సోషలిస్ట్ ప్రత్యమ్నాయ' సభ్యురాలిగా, అమెరికా(యుఎస్)లో పబ్లిక్ ఆఫీస్‌కు ఎన్నుకోబడిన పార్టీ సభ్యురాలు ఆమె మాత్రమే. సీటెల్ కౌన్సిలర్‌గా, ఆమె 2023లో భారతదేశం నుండి కుల-శ్రేష్ఠులు ఆచరించే కుల వివక్ష అంటరానితనానికి వ్యతిరేకంగా ఒక చట్టాన్ని ఆమోదించింది. అలాగే, కుల వివక్షను నిషేధించిన మొదటి అమెరికా ( యుఎస్) నగరంగా భారతదేశం వెలుపల ప్రపంచంలోనే మొదటి నగరంగా సీటెల్ నిలిచింది. సహజంగానే, ఇది భారత దేశాన్ని కులతత్వంతో గుర్తించే రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రధాన సైద్ధాంతిక ధోరణికి ఆమె విధానం విరుద్ధం. బిజెపి ప్రభుత్వం 2019 ముస్లిం వ్యతిరేక పౌరసత్వ సవరణ చట్టం (సి ఏఏ) జాతీయ పౌరసత్వ పట్టిక (ఎన్.ఆర్.సి) ని ఖండిస్తూ "సీటెల్ సిటీ కౌన్సిల్"లో తీర్మానాన్ని ఆమోదించడానికి కూడా ఆమె చొరవ తీసుకున్నారు. అందుకే ఆమెను 'వీసా తిరస్కరణ' జాబితాలో చేర్చేందుకు ఆర్ఎస్ఎస్/బీజేపీ ఆసక్తి చూపుతోంది. .క్లుప్తంగా చెప్పాలంటే, ట్రంపియన్ ప్రభుత్వం భారతీయ పౌరుల పట్ల అమానవీయంగా ప్రవర్తించడం జరిగింది. ట్రంపు ప్రభుత్వం భారతీయుల పట్ల అవమానంగా ప్రవర్తించిన దానికి మోడీ ప్రభుత్వపాలన ట్రంప్ ప్రభుత్వ చర్యపట్ల ఖండించాల్సిన ప్రతిస్పందన లేదు. నయా ఫాసిస్ట్ పాలనల మధ్య అపవిత్ర పొత్తు తీరును ఈ సందర్భంలో మనం చూడాలి . ట్రంప్ పరిపాలన సామ్రాజ్యవాద యజమానిగా ఉండగా , మోడీ ప్రభుత్వ పాలన దాని నయా వలసవాద దళారీగా ఉన్నది. ఈ సందర్భంలో, భారతదేశాన్ని విశ్వ గురువుగా మార్చడం రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ( ఆర్ఎస్ఎస్) "సాంస్కృతిక జాతీయవాదం" డొల్లతనానికి సంబంధించి మోడీ పాలన వాక్చాతుర్యం తప్పుడు ప్రచారం నిజమైన సారాంశాన్ని గ్రహించి, ఫాసిస్ట్ పాలన స్థూలమైన పేద ప్రజలను విస్మరించడాన్ని బహిర్గతం చేయడానికి పూర్తిగా ఖండిస్తూ దృఢంగా ముందుకు రావాలని మేము ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. అన్ని రకాల నయాఫాసిస్టులకు వ్యతిరేకంగా 'ప్రపంచంలోని శ్రామిక అణగారిన ప్రజల ఐక్యత' దృక్పథం నుండి ఐక్యంగా సంఘీభావంతో ఎదగాలని అమెరికా(యుఎస్) భారతదేశం ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రామిక ప్రజాస్వామ్య ప్రజలకు మేము విజ్ఞప్తి చేస్తున్నాము.

-పి జె జేమ్స్
ప్రధాన కార్యదర్శి.సిపిఐ, న్యూఢిల్లీ
11.02.2025
తెలుగు స్వేచ్ఛానుసరణ:
-మన్నవ హరిప్రసాద్, పొలిట్ బ్యూరో సభ్యుడు సిపిఐ
82477 28296

## మెరుగైన జీవనానికి మెరుగైన ఉత్పాదకత



**ఫిబ్రవరి 12 జాతీయ ఉత్పాదకత దినోత్సవం సందర్భంగా...**

1958లో స్థాపించబడిన జాతీయ ఉత్పాదకత మండలి స్థాపన వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం దేశ ఆర్థికవృద్ధి, స్థిరత్వాన్ని సాధించడంలో ఉత్పాదకత ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి ప్రతీ యేడాది ఫిబ్రవరి 12 న జాతీయ ఉత్పాదకత దినోత్సవాన్ని జరుపుకుంటారు. జాతీయ ఉత్పాదకత దినోత్సవాన్ని భారత వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని స్వయంప్రతిపత్తి సంస్థ అయిన జాతీయ ఉత్పాదకత మండలి ప్రవేశపెట్టింది. ఈ సంస్థ పరిశ్రమలు, వ్యవసాయం, సేవలలో ఉత్పాదకత అవగాహన, ఉత్తమ పద్ధతులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆవిష్కరణ, సామర్థ్యం, సాంకేతికత ద్వారా ఉత్పాదకతను పెంచడంపై చర్చలలో వ్యక్తులు, సంస్థలను పాల్గొనేలా చేయడానికి జాతీయ ఉత్పాదకత దినోత్సవాన్ని ప్రారంభించారు. 'ఆలోచనల నుండి ప్రభావం వరకు: పోటీ స్టార్టప్‌ల కోసం మేధో సంపత్తిని రక్షించడం ' అనే ఇతివృత్తాన్ని ఈ సంవత్సరం తీసుకున్నారు. ఈ థీమ్ మేధో సంపత్తిని రక్షించాల్సిన అవసరాన్ని హైలైట్



చేయడమే గాక స్టార్టప్‌లు తమ వినూత్న ఆలోచనలను కార్యాచరణ ప్రభావంగా మార్చుకోవడానికి ప్రోత్సహిస్తుంది. ఇంకా వారి సృజనాత్మక ఆలోచనలు ప్రభావవంతమైన వ్యాపార పరిష్కారాలు దీర్ఘకాలిక విజయానికి దారితీస్తాయని నిర్ధారిస్తుంది. నూతన ఆవిష్కరణలకు మేధో సంపత్తి కీలకం. ఇది వ్యక్తిగత, జాతీయ పురోగతిని నడిపిస్తుంది. వ్యక్తిగత, వృత్తిపరమైన జాతీయ అభివృద్ధిలో ఉత్పాదకత ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ ఈ కార్యక్రమం వ్యక్తులు, సంస్థలు వారి పనితీరును ఆప్టిమైజ్ చేయడానికి, అధిక సామర్థ్యం వృద్ధిని సాధించడానికి కృషి చేయడానికి ప్రోత్సహిస్తుంది.

**ఉత్పాదకత అంటే ?**

ఉత్పాదకత అనేది మానవ, భౌతిక వనరులు రెండింటినీ కలిగి ఉన్న సామర్థ్యానికి కొలమానం . ఉత్పాదకత అనేది ఇన్పుట్ (సాధనాలు), అవుట్పుట్ (ఫలితాలు) మధ్య సామర్థ్య సూచిక. ఇది వ్యక్తులు, సంస్థలు దేశంలో లభ్యం అవుతున్న వనరులతో ఎంత ప్రభావవంతంగా ఉత్పత్తులు, సేవలను సాధించగలవు అనే దాన్ని కొలుస్తుంది. మన ఆర్థిక వ్యవస్థలో ఇది ముఖ్యంగా వ్యవసాయం, పారిశ్రామిక రంగం, సేవా రంగాల సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ఉపయోగిస్తారు.

**ఉత్పాదకత ఆధారపడే అంశాలు:**

ఉత్పాదకత అనేది సాంకేతిక పురోగతులు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సమర్థవంతమైన నిర్వహణ పద్ధతులు, నాణ్యమైన ముడి పదార్థాల లభ్యత, కార్మిక సామర్థ్యం, పెట్టుబడి సామర్థ్యం , సాంకేతిక ప్రగతిలపై ఆధారపడి ఉంటుంది. కార్మిక సామర్థ్యం అనేది ఒక కార్మికుడు నిర్దిష్ట సమయంలో ఎంత ఉత్పత్తిని సాధించాడో దీని ద్వారా కొలుస్తారు. ఉదాహరణకు ఒక రైతు ఒక ఎకరా నుండి 35 బస్తాలకు బదులుగా 40 బస్తాల ధాన్యం పండించినట్లయితే, అతని ఉత్పాదకత 14% పెరిగిందని అర్థం. పెట్టుబడి సామర్థ్యం అనేది ఉత్పత్తికి అవసరమైన ఖర్చు, అందుబాటులో ఉన్న వనరుల మధ్య సమతుల్యతను సూచిస్తుంది. సాంకేతిక ప్రగతి అనేది డిజిటలైజేషన్, కృత్రిమమేధ, మెరుగైన వ్యవసాయ పద్ధతులు వంటి సాంకేతిక ఆవిష్కరణలు ఉత్పాదకతను గణనీయంగా పెంచుతాయి. ఇక వ్యవసాయానికి వస్తే మన దేశంలో 50% మందికి పైగా జనాభాకి వ్యవసాయమే జీవనాధారం. మెరుగైన విత్తనాలు, నీటిపారుదల సౌకర్యాలు, డ్రిప్ సాగు, డిజిటల్ సాంకేతికత, ప్రభుత్వ విధానాలు

ఉత్పాదకతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పారిశ్రామిక రంగాన్ని తీసుకుంటే పరిశ్రమలలో కార్మికుల శ్రమ సామర్థ్యం, యంత్రాల ఉపయోగం ఉత్పాదకతను నిర్ణయిస్తాయి.


ఉత్పాదకత పెరుగుదల ప్రయోజనాలు:

ఆర్థిక వృద్ధిలో ఉత్పాదకత కీలకమైన అంశం. ఇది వేతన వృద్ధికి తొట్పడుతుంది. ఇది వినియోగదారుల కొనుగోలు శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. ప్రజల ఉన్నత జీవన ప్రమాణాలను సాధించడంలో ఇది ఒక కీలకమైన అంశం. ఒక దేశ ఉత్పాదకత పెరుగుదల జాతీయ ఆదాయం పెరుగుదలకు ప్రత్యక్ష సంబంధం కలిగి ఉంటుంది. ఎంటర్‌ప్రైజ్ స్థాయిలో ఉత్పాదకతను పెంచడం ముఖ్యం ఎందుకంటే అధిక వేతనాలు, వాటాదారులకు రాబడి లేదా పెట్టుబడికి నిధులు కంపెనీలు తమ పరిశ్రమలో పోటీతత్వాన్ని కొనసాగించడంలో సహాయపడతాయి.

**కింజరాపు అమరావతి**
**82472 86357**

## ముక్తి మార్గదర్శి

భక్తి



భగవత్ తత్త్వాన్ని మానవులకు బోధించి, వారిని ముక్తి మార్గం వైపు నడిపించడానికి ఈ లోకంలో అవతరించిన మహనీయుడు శ్రీమధ్వాచార్యులు. హనుమంతుడు, భీముడి అవతారాల అనంతరం... వైష్ణవతత్త్వం తాలూకు సత్యమైన రూపాన్ని తిరిగి ప్రతిష్ఠించడం కోసం... వాయుదేవుడు శ్రీమధ్వాచార్యులుగా ఇలపై అవతరించాడు. మహిమాన్వితుడైన ఆయన జీవిత చరిత్రను తెలిపే అపూర్వమైన గ్రంథం 'శ్రీ సుమధ్వ విజయం'. సాక్షాత్తూ వాయుదేవుడే. ..శ్రీమధ్వాచార్యులు భగవద్గీతకు భాష్యంతో తన గ్రంథ రచన ఆరంభించారు. ఆ గ్రంథాన్ని బదరీనాథుడికి సమర్పించారు. ఈ సందర్భంగా బదరిలో 48 రోజుల పాటు 'కాష్టమౌన వ్రతా'న్ని ఆచరించారు. అంటే ఆహార, పానీయాలు లేకుండా కట్టెలా కదలకుండా, మౌనంగా ధ్యానం చేస్తూ, ప్రవచనాలకోసం మాత్రమే నోరు విప్పడం. వ్యాసభగవానుడు ఈ కఠినమైన వ్రతానికి ప్రసన్నుడయ్యాడు. మధ్వాచార్యుల వద్దకు వచ్చి, తన బదరికా ఆశ్రమానికి రావాలని ఆదేశించాడు. ఆ ఆశ్రమం ఊర్ధ్వబదరిలో ఉంది. హిమాలయాల్లో అతి ఎత్తైన చోట, ఆకాశాన్ని తాకుతున్నట్టు ఉండే పొడవైన, దట్టమైన చెట్ల మధ్య, రక్తాన్ని గడ్డకట్టించే మంచుతో నిండిన ఆ ప్రదేశాన్ని చేరుకోవడం చాలా కష్టం. మరునాడు ఉదయం తన అనుష్ఠానాలను ముగించుకున్న మధ్వాచార్యులు... శిష్యులందరినీ అక్కడే ఉండమని చెప్పి, ఒంటరిగా ఊర్ధ్వబదరికి బయలుదేరారు. గురువును విడిచి ఉండలేని సత్యతీర్థులు అనే శిష్యుడు ఆయనను అనుసరించాడు. మధ్వాచార్యులు...హనుమంతుడిలా తన శరీరాకృతిని పెంచుకొని, ఒక కొండపైనుంచి మరో కొండపైకి అడుగులు వేస్తూ ఎంతో వేగంగా నడుస్తున్నారు. సత్యతీర్థులు ఎంత వేగంగా పరుగెత్తినా ఆయనను అందుకోలేకపోతున్నాడు. చివరికి నిస్సహాయుడై... గురువును గట్టిగా పిలిచాడు. అప్పుడు మధ్వాచార్యులు వెనక్కి తిరిగి చూసి, తన చెయ్యి విదిలించారు. ఆ గాలికి సత్య తీర్థుడు పువ్వులా ఎగిరి, మళ్ళీ మఠంలోకి వచ్చి కూర్చున్నాడు. మధ్వాచార్యులు, వాయుదేవుడు ఒక్కరే అనడానికి ఇదొక ఉదాహరణ. ఇక... మధ్వాచార్యులు రచించిన 'బ్రహ్మసూత్ర భాష్యం'లో అర్థ గాంభీర్యం లాంటివి అనంతంగా ఉంటాయి. వాటిలో 'అనువ్యాఖ్యానము' అత్యంత విశిష్టమైనదే కాదు, ఆయన గ్రంథాలన్నిటికీ మణిహారం లాంటిదని పండితులు ప్రస్తుతించారు. మందర పర్వతాన్ని కవ్వంగా ఉపయోగించి, క్షీరసాగరాన్ని మథించి, దానినుంచి అమృత భాండాన్ని వెలికి తీసినట్టు... మహాభారతాన్ని మధ్వాచార్యులు మథించి 'మహాభారత తాత్పర్య నిర్ణయం' అనే తత్త్వ గ్రంథాన్ని రచించారు. మధ్వ నవరాత్రులు...మాఘ శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకూ... తొమ్మిది రోజులను మధ్వ నవరాత్రులుగా పరిగణిస్తారు. జగద్గురువైన శ్రీ మధ్వాచార్యులు భగవంతుని ఆదేశం ప్రకారం పవిత్రమైన భరత భూమిలో జన్మించారు. జిజ్ఞాసువులకు అమూల్యమైన తత్త్వ భాండాగారాన్ని అందించారు. ఉడిపిలోని అనంతేశ్వర దేవాలయం నుంచి బదరికి ఆయన పయనించిన రోజు మధ్వ నవమి. ఆ రోజున ఆయన తన శిష్యులకు ఉపదేశం చేస్తూ ఉండగా... ఆకాశం పుష్పవర్షం కురిసింది. అప్పుడే మధ్వాచార్యులు అదృశ్యం అయ్యారు.

## మేని మెరుపు కోసం...



ముఖం జిడ్డుగా ఉందని వేడి నీళ్లతో కడగడంవల్ల చర్మంపై సహజ నూనె ఉత్పత్తి తగ్గిపోతుంది. తేమ నిలవక చర్మం ఎండినట్లయి కళావిహీనంగా మారుతుంది. ముఖాన్ని ఎప్పుడూ గోరువెచ్చని లేదా చల్లని నీళ్లతో మాత్రమే కడుక్కోవాలి.ముఖాన్ని గట్టిగా రుద్దుతూ కడగకూడదు. అలా చేస్తే చర్మం మీద ముడుతలు వచ్చే ప్రమాదం ఉంటుంది. ముఖం మీద నీళ్లు చల్లుకుంటూ సున్నితంగా శుభ్రం చేసుకోవాలి. ముఖాన్ని మెత్తని తువాలుతో అద్దుతూ మెల్లగా తుడుచుకోవాలి.

మొటిమలు వచ్చినప్పుడు వాటిని గిల్లడం, ఒత్తడం చేయకూడదు. ముఖాన్ని సున్నిపిండితో శుభ్రం చేసుకోవాలి. తాజా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తినాలి. తరచూ మంచినీరు తాగాలి. అయినా మొటిమల తీవ్రత తగ్గకపోతే వైద్యుని సూచన ప్రకారం జాగ్రత్తలు తీసుకోవాలి.

బయటికి వెళ్లే ముందు ముఖానికి సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవాలి. దీనివల్ల సూర్యుని నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాల నుంచి చర్మానికి రక్షణ లభిస్తుంది. చర్మం నల్లబడకుండా ఉంటుంది.

నిత్యం వ్యాయామం చేస్తూ ఉంటే చర్మంలోని వ్యర్థ పదార్థాలన్నీ చెమట రూపంలో బయటికి వెళ్లిపోతాయి. ప్రతిరోజూ ఉదయం లేదా సాయంత్రం యోగా, ధ్యానం, నడక అలవాటు చేసుకుంటే మనసు ప్రశాంతంగా మారుతుంది. హార్మోన్ల పనితీరు సక్రమంగా ఉంటుంది. ముఖ వర్చస్సు పెరుగుతుంది.

# ఫుడ్ మీద మోజు ఎందుకు?



ఉదయం నిద్ర లేవగానే మన రక్తంలోని చక్కెర మోతాదులు తక్కువగా ఉండి, వాటిని స్థిరీకరించడం కోసం శరీరం సమతులాహారాన్ని కోరుకుంటుంది. కాబట్టి శరీరం, చక్కెర లేదా కొవ్వులతో కూడిన ఆహారానికి బదులుగా మాంసకృత్తులు, సంక్లిష్టమైన పిండిపదార్థాలు కలిగిన సమతులాహారాన్ని కోరుకుంటుంది. నిద్రలో ఆకలిని తగ్గించే లెప్టిన్ హార్మోన్ మోతాదు పెరిగి, ఆకలిని ప్రేరేపించే గ్రెలిన్ మోతాదు తగ్గుతుంది. అలాగే నిద్రలో శరీరంలో నీటి శాతం కూడా తగ్గిపోతుంది. దాంతో ఉదయం నిద్ర లేవగానే శరీరంలో నీటి మోతాదును పెంచే పోషకభరిత ఆహారం వైపే మొగ్గు చూపుతూ ఉంటాం. అయితే రాత్రి వేళ రక్తంలో చక్కెర మోతాదులు తగ్గి లేదా భావోద్వేగాలు ప్రేరేపితమవై, జంక్ తినాలనే కోరిక పెరుగుతుంది. జంక్ ఫుడ్ మీదకు మనసు మళ్లకుండా చేయడంలో మన హార్మోన్లు ప్రధాన పాత్ర పోషిస్తూ ఉంటాయి. ఎప్పుడైతే రక్తంలో చక్కెర మోతాదులు అదుపు తప్పుతాయో, నిద్రలేమి, పోషకలోపాలు వేధిస్తాయో, భావోద్వేగాలు అదుపు తప్పి, హార్మోన్లు క్రమం తప్పి, ఆహారం మీద యావ పెరుగుతుంది. రక్తంలో చక్కెర మోతాదులు తగ్గితే, తక్షణ భర్తీ కోసం శరీరం పరితపిస్తుంది. అలాంటి సందర్భాల్లో అత్యధిక క్యాలరీలతో కూడిన ఆహార పదార్థాలు, పానీయాల వైపు మనసు సాగుతుంది. అవి శీతల పానీయాలు కావచ్చు. లేదా చక్కెర కలిపిన టీ, కాఫీలూ కావచ్చు. సరిపడా నిద్ర లేనప్పుడు కూడా ఆకలి హార్మోన్ గ్రెలిన్ ఆకలిని విపరీతంగా పెంచేస్తుంది. సాధారణంగా ఉదయం వేళ ఈ హార్మోన్ మోతాదు తక్కువగానే ఉంటుంది. కానీ హార్మోన్ అసమతౌల్య సమస్య ఉన్నవాళ్లలో గ్రెలిన్ మోతాదు పెరిగి ఆకలి పెరుగుతుంది. ఆకలిని పెంచే పోషకలోపాలు, క్యాల్షియం, ప్రొటీన్ లోపాలకు సూచికలు. రాత్రి భోజనం తర్వాత తీపి తినాలనే కోరిక వేధిస్తుంటే, ఆ భోజనంలో సరిపడా పీచు, ప్రొటీన్, సంక్లిష్టమైన పిండిపదార్థాలు లేవని అర్థం. పాలిష్ పట్టిన బియ్యం, మైదాతో తయారైన పదార్థాలు, లేదా బంగాళాదుంపలతో రాత్రి భోజనాన్ని ముగిస్తే, రక్తంలో చక్కెర మోతాదులు అకస్మాత్తుగా పెరిగిపోయి, వెంటనే చక్కెర మోతాదులు అంతే వేగంగా పడిపోతాయి. ఈ పరిస్థితి కూడా తీపి పదార్థాల వైపు ఆకర్షిస్తుంది. ఆకలిని ప్రేరేపించి, మనసును జంక్ దారి పట్టించే పరిస్థితికి దూరంగా ఉండాలంటే పోషకాలు సరిపడా ఉండే సమతులాహారాన్ని ఎంచుకోవాలి. కంటి నిండా నిద్ర పోవడం కూడా తప్పనిసరి.

## ఈ అద్భుతమైన హెూం రెమెడీ ఒక వారంలో పగిలిన మడమలను సరిచేస్తుంది..



పగిలిన మడమల నివారణలు: చలికాలం రాగానే శరీరంలోని చర్మంలో అనేక మార్పులు సంభవిస్తాయి. చాలా మంది చర్మం పగుళ్లు, మడమల సమస్యతో బాధపడుతుంటారు. కొంతమందికి చర్మం ఎక్కువగా దెబ్బతింటుంది. అయితే, చర్మంలో పగుళ్లు, మడమల్లో పగుళ్లు పెద్ద సమస్యగా మారతాయి. అయితే, ఈ అద్భుతమైన హెూం రెమెడీ ఒక వారంలో పగిలిన మడమలను సరిచేస్తుంది.

**మాయిశ్చరైజర్:**
చలికాలంలో చర్మానికి తేమ అవసరం. కాబట్టి మంచి నాణ్యత గల మాయిశ్చరైజర్‌ను ఉపయోగించడం చాలా ముఖ్యం, ముఖ్యంగా పాదాల చర్మం తేమను నిర్వహించడానికి మాయిశ్చరైజర్ సహాయపడుతుంది. మాయిశ్చరైజర్ చర్మాన్ని లోతుగా పోషించే పదార్థాలను కలిగి ఉంటుంది.

**నూనెతో మసాజ్ చేయండి:**
రాత్రి పడుకునే ముందు కొబ్బరి నూనె లేదా ఆలివ్ నూనెతో మీ మడమలను మసాజ్ చేయండి. ఈ నూనెలు యాంటీఆక్సిడెంట్, హైడ్రేటింగ్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇది చర్మాన్ని మృదువుగా చేస్తుంది. అంతేకాకుండా పగిలిన మడమలను నయం చేస్తుంది.

గోరువెచ్చని నీటిలో నానబెట్టండి:
పగిలిన మడమలను నయం చేయడానికి, గోరువెచ్చని నీటిలో కొంచెం ఉప్పు కలిపి మీ పాదాలను నానబెట్టండి. ఇది చర్మాన్ని మృదువుగా చేయడంతో పాటు మడమల పగుళ్లకు ఉపశమనాన్ని అందిస్తుంది.

**ఆహారం:**చర్మం, మడమల పగుళ్లను నివారించడానికి విటమిన్లు ఎ, సి, ఇ అధికంగా ఉండే ఆహారాన్ని తినండి. దీని కోసం క్యారెట్, ఆకుకూరలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్ తినవచ్చు. ఇవి మీ చర్మానికి లోపలి నుండి పోషణనిస్తాయి. అంతేకాకుండా పొడిబారకుండా కాపాడతాయి. గట్టిగా ఉన్న బూట్లు ధరించడం మానుకోండి. పాదాలకు సౌకర్యవంతమైన, మృదువైన బూట్లు ధరించండి.

**నీరు తీసుకోవడం:**
చలికాలంలో ప్రజలు తక్కువ నీరు తాగుతారు. చలికాలంలో శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుకోవడం చాలా ముఖ్యం. వీలైనంత ఎక్కువ నీరు త్రాగండి, ఎందుకంటే ఇది మీ చర్మాన్ని లోపల నుండి హైడ్రేట్ చేస్తుంది, పొడిబారకుండా కాపాడుతుంది.

# ఆసక్తే సంకల్పంగా

కళలపై నిహారికా నాయర్‌లో చిగురించిన ఆసక్తి...
గిరిజన జీవితాల్లో వెలుగు తేవాలనే సంకల్పంగా మారింది. బెంగళూరుకు చెందిన ఈ పదిహేడేళ్ల అమ్మాయి స్థాపించిన 'ప్రాజెక్ట్ ట్రైబలి'... నాలుగేళ్లలో వెయ్యికి పైగా కుటుంబాలకు ఆసరా అందించింది. ఆమె ప్రయత్నం జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రశంసలందుకొని, ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది.

నృత్యం, సంగీతం... ఇవి నిహారికా నాయర్‌కు ప్రాణం. ఈ అభిరుచే గిరిజన సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలుసుకోవాలనే ఆసక్తిని ఆమెలో కలిగించింది. బెంగళూరులో పుట్టి పెరిగిన ఈ అమ్మాయి ఎనిమిదో తరగతిలో ఉన్నప్పుడు... పలు గిరిజన ప్రాంతాలను సందర్శించి, వారి కళా రూపాల గురించి తెలుసుకోవాలనుకుంది. కానీ ఆ గూడేల్లో కఠోరమైన జీవన పరిస్థితులు ఆమెకు కనిపించాయి. "కనీస సదుపాయాలకు నోచుకోకుండా, తమకు అర్హత ఉన్నవాటిని సైతం అందుకోలేని ప్రజల అసక్తత, అవగాహనాలోపం నన్ను తీవ్రంగా కదిలించాయి. వారికోసం ఏదైనా చెయ్యాలనే ఆలోచనను నా కుటుంబానికి, స్నేహితులకు చెప్పినప్పుడు... అందరూ ఎంతగానో ప్రోత్సహించారు. అలా 2000 నవంబర్‌లో 'ప్రాజెక్ట్ ట్రైబలి' ప్రారంభించాను" అంటోంది నిహారిక. నాలుగేళ్ళలో ఈ ప్రాజెక్ట్ వెయ్యికి పైగా కుటుంబాల్లో సానుకూల మార్పుకు దోహదపడింది.

ఎన్నెన్నో సవాళ్లు...
"దీనికోసం మొదట వారి ప్రాథమిక హక్కుల మీద దృష్టి పెట్టాను. చాలామందికి ఆధార్ కార్డులు లేవు. దీనివల్ల ప్రభుత్వం వారికి ఉద్దేశించిన పథకాలు అందడం లేదు. కొందరి పేర్లు నమోదైనా కార్డులు వారికి చేరలేదు. ఈ సమస్య పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరిగాను. కొన్ని నెలల్లోనే దాదాపు ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా చేశాను. అదే సమయంలో... అత్యవసర సమస్యలు ఎదురైనప్పుడు వారికి డబ్బు అందుబాటులో ఉండడం కోసం బంధువులు, మిత్రుల నుంచి డబ్బు పోగుచేసి, ఒక నిధిని ఏర్పాటు చేశాను" అని గుర్తు చేసుకుంది నిహారిక. మొదట కర్ణాటకలోని ఒక గ్రామంలో మొదలుపెట్టి, ఈ నాలుగేళ్ళలో కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లోని సుమారు పది గిరిజన ప్రాంతాలకు ఆమె సంస్థ సేవలను విస్తరించింది. వైద్య శిబిరాలను నిర్వహించడం, పోషకాహార లోపాన్ని నివారించడం, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం, కట్టెల పొయ్యిలకు బదులు సోలార్ కుక్కర్ల వినియోగానికి సాయపడడం... ఇలా పలు కార్యక్రమాలను నిహారిక చేపడుతోంది. "ఈ క్రమంలో నాకు ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. ప్రభుత్వాలు పథకాలు ప్రకటించి, నిధులు కేటాయించినా... అవినీతివల్ల అవి గిరిజనులకు అందడం లేదు. అలాగే గూడేల్లోని పిల్లలకు అర్థమయ్యేలా బోధన పద్ధతులు లేవు. దీనివల్ల ఎంతోమంది చదువుకు దూరమవుతున్నారు. మైదాన ప్రాంతాల్లోని పిల్లలతో సమానంగా చదువులో అభివృద్ధి చెందడానికి బోధన, శిక్షణ చేపడుతున్నాం. ఆధునిక సాగు పద్ధతులకు గిరిజనులు దూరంగా ఉన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సహాయంతో వారికి ఆ పద్ధతులను నేర్పిస్తున్నాం. వాటి ప్రయోజనాలు వివరిస్తున్నాం" అంటారు నిహారిక.

అది మరచిపోలేను...
ప్రస్తుతం ఇంటర్ చదువుతున్న పదిహేడేళ్ళ నిహారిక సేవా నిబద్ధత






అంతర్జాతీయంగానూ గుర్తింపు పొందుతోంది. 2023లో న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 'యాక్టివేట్ ఇంపాక్ట్ సమ్మిట్'లో తన ప్రాజెక్ట్ కార్యకలాపాలు, లక్ష్యాల గురించి ఆమె వివరించినప్పుడు... ప్రతినిధులందరూ ఆమెను ముక్తకంఠంతో ప్రశంసించారు. కిందటి ఏడాది డిసెంబర్ 24న ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన '1ఎం1బి- (వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్) నేషనల్ యంగ్ ఛేంజ్‌మేకర్స్ షోకేస్'లో పాల్గొనే అవకాశం ఆమెకు దక్కింది. "ఆ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకోవడం, మాట్లాడడం నా జీవితంలోనే మరచిపోలేని గొప్ప అనుభవం. సమష్టి కృషిలో గొప్ప శక్తి ఉందని నేను ఎప్పుడూ నమ్ముతాను. మనం చేపట్టే పనులు క్షేత్రస్థాయిలో ప్రభావాన్ని సృష్టించినప్పుడే మార్పు సాధ్యమవుతుంది. అలాంటి మార్పు కోసం నా ప్రయాణాన్ని కొనసాగిస్తాను" అంటోంది నిహారిక.

గిరిజనులకు వారి హక్కుల గురించి బోధించడం, వాటిని సాధించుకొనేలా సాయపడడం, విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలను పెంచడం, విలక్షణమైన వారి కళలను, సంస్కృతిని, సంప్రదాయాలను పరిరక్షించడం... ఇవే ప్రధాన లక్ష్యాలుగా నిర్దేశించుకున్న 'ట్రైబలి'... గిరిజనులతో హస్తకళా ఉత్పత్తులను తయారు చేయించి, ప్రదర్శనలు ఏర్పాటు చేసి విక్రయిస్తోంది. నైపుణ్యాలను, జీవనశైలిని చాటి చెప్పే అవకాశం కల్పిస్తోంది.

# ఈ 5 పనులు చేస్తే విడాకుల నిర్ణయం వెనక్కి తీసుకుంటారు..



ఏ జంటకైనా విడాకుల నిర్ణయం అంత సులభం కాదు. భావోద్వేగాలు, నిరాశ, ఒత్తిడి సంబంధాన్ని మరింత క్లిష్టతరం చేస్తాయి. అయితే, విడాకుల తుది నిర్ణయం తీసుకునే ముందు ఏ జంట అయినా కొన్ని పనులు చేయడం చాలా ముఖ్యం. తద్వారా సంబంధం చక్కదిద్దుకొనే అవకాశం ఉంటుంది. మీ వైవాహిక జీవితం సరిగ్గా లేకుంటే, మీరు విడాకుల నిర్ణయం తీసుకోవాలని ఆలోచిస్తుంటే, ఈ 5 పనులు చేయడం ద్వారా మీరు మీ బంధాన్ని మళ్లీ దృఢంగా మార్చుకోవచ్చు.

**1. ఒకరితో ఒకరు బహిరంగంగా మాట్లాడుకోండి..**
చాలా సార్లు అపార్థాల వల్లే భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వస్తాయి. విడాకుల నిర్ణయం తీసుకునే ముందు శాంతియుతంగా కూర్చుని అన్ని సమస్యలపై మీ భాగస్వామితో బహిరంగంగా మాట్లాడండి. సంబంధంలో ఏమి తప్పు జరుగుతుందో తెలుసుకోండి. దానిని ఎలా మెరుగుపరచవచ్చో తెలుసుకోవడానికి ప్రయత్నించండి.

2. కౌన్సెలింగ్ సహాయం తీసుకోండి:
మీ ఇద్దరికీ మాట్లాడటం సౌకర్యంగా అనిపించకపోతే, రిలేషన్ షిప్ కౌన్సెలర్‌ని కలవండి. కౌన్సెలింగ్ సమస్యలను పరిష్కరించడానికి ఒక మార్గాన్ని అందించడమే కాకుండా, సంబంధానికి మళ్లీ అవకాశం ఇచ్చే దిశను కూడా అందిస్తుంది.

3. ఒకరి అభిప్రాయాన్ని మరొకరు అర్థం చేసుకోండి:
విడాకులకు ముందు, మీ భాగస్వామి అభిప్రాయాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. వారి జీవితంలో, భావోద్వేగాలలో ఏమి జరుగుతుందో అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

**4. సమయం తీసుకోండి:**
స్థిరమైన తగాదాలను నివారించడానికి కొన్నిసార్లు కొంత సమయం విడిగా గడపడం అవసరం. ఈ సమయం మీ సంబంధం నిజంగా ముగిసిందా లేదా మెరుగుపరచడానికి అవకాశం ఉందా అని ఆలోచించడానికి మీకు అవకాశం ఇస్తుంది.

**5. పాత జ్ఞాపకాలను రిఫ్రెష్ చేయండి:**
మీరిద్దరూ కలిసి సంతోషంగా ఉన్న వివాహ క్షణాలను గుర్తుచుకోండి. విడాకుల నిర్ణయం తీసుకునే ముందు, మీ సంబంధాన్ని కాపాడుకోవడానికి మీరు ప్రతి ప్రయత్నం చేయడం ముఖ్యం. కొన్నిసార్లు నిజాయితీ, కొంచెం కష్టపడి పని చేయడం వల్ల సంబంధాలలో కొత్త జీవితాన్ని తీసుకురావచ్చు. సంతోషకరమైన వైవాహిక జీవితం కోసం ఈ పద్ధతులను ఒకసారి ప్రయత్నించండి.

# ఈ నూనెను వాడితే చాలు.. జుట్టుకు రంగు వేయాల్సిన అవసరం లేదు..

మారిన జీవనశైలి, సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల చాలా మందికి చిన్నవయసులోనే అనేక జుట్టు సమస్యలు వస్తున్నాయి. జుట్టు రాలిపోవడం, తెల్లగా మారడం వంటి సమస్యలతో ఇబ్బందిపడుతుంటారు. సాధారణంగా తెల్లజుట్టును నల్లగా మార్చుకోవడానికి చాలా మంది హెయిర్ డై వాడుతుంటారు. అయితే, హెయిర్ డై ఉపయోగించకుండా సహజంగా తెల్ల జుట్టును నల్లగా మార్చుకోవచ్చు. మీరు ఇంట్లోనే తయారుచేసుకునే ప్రత్యేక హెయిర్ ఆయిల్ సహాయంతో తెల్ల జుట్టును సహజంగా నల్లగా మార్చుకోవచ్చు.



**కావలసిన పదార్థాలు**
జీడిపప్పు
మెంతి గింజలు
కాఫీ పొడి,
కలోం
ఆలివ్ ఆయిల్
పై మిశ్రమాలను కలిపి పొడి చేసుకోవాలి.

తయారుచేయు విధానం
ముందుగా స్టవ్ పై పాన్ పెట్టుకుని వేడి చేయాలి. అందులో ఆలివ్ ఆయిల్ నూనెను వేసి మరిగించాలి. ఆ తర్వాత వేడినూనెలో జీడిపప్పు, మెంతి గింజలు, కాఫీ పొడి, కలోంజీల మిశ్రమం వేసి 5 నుంచి10 నిమిషాల వరకు బాగా మరిగించాలి. వేడిచేసిన నూనె చల్లారిన తర్వాత వడకట్టి గాజు సీసాలో భద్రపరుచుకోవాలి.

ప్రతిరోజూ రాత్రి
ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఈ నూనెను మీ జుట్టుకు అప్లై చేసి మసాజ్ చేయండి. ఇలా రెండు వారాల పాటు కంటిన్యూగా చేస్తే తెల్లజుట్టు నల్లగా మారుతుంది.

# భారత్ ఎన్ని దేశాల నుంచి ముడి చమురు దిగుమతి చేసుకుంటుందంటే..




**న్యూఢిల్లీ-నవభూమి:** భారతదేశం పెరిగిన ముడి చమురు డిమాండ్‌ను తీర్చడానికి అన్ని వనరుల నుంచి ముడి చమురును దిగుమతి చేసుకోవడానికి సిద్ధమైంది. ఈ విషయాన్ని కేంద్ర పెట్రోలియం మంత్రి హర్‌దీప్ పూరి సోమవారం ప్రకటించారు. ఇండియా ఎనర్జీ వీక్ 2025కి ఒక రోజు ముందు జరిగిన విలేకరుల సమావేశంలో పెట్రోలియం మంత్రి భారతదేశం ముడి చమురు దిగుమతులను 27 దేశాల నుంచి 40 దేశాలకు విస్తరించిందని తెలిపారు. అలాగే అర్జెంటీనా ఈ లిస్టులో కొత్త సరఫరాదారు దేశంగా చేరిందన్నారు. డిమాండ్‌కు సంబంధించి ముడి చమురు సరఫరా దేశాల నుంచి దిగుమతుల ధరల ఆధారంగా లేదా కొన్నిసార్లు భౌగోళిక సమీపానికి అనుగుణంగా మారవచ్చన్నారు. భారత్‌కు ప్రధాన సరఫరాదారులుగా అమెరికా, రష్యా, సౌదీ అరేబియా, యూఏఈ, ఇరాక్ ఉన్నాయని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో దేశంలో ఉన్న అన్ని వనరుల నుంచి ముడి చమురు దిగుమతులు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. 80 శాతానికి పైగా దిగుమతులు..భారతదేశం ఇప్పటివరకు ముడి చమురు అవసరాలను 80 శాతానికి పైగా దిగుమతులపై ఆధారపడి తీర్చుకుంటుంది. ఈ క్రమంలో దేశీయంగా ముడి చమురు ఉత్పత్తిని పెంచడానికి, దిగుమతులను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. భారతదేశం శుద్ధి చేసిన ముడి చమురు డిమాండ్‌ను తగ్గించడానికి అలాగే పునరుత్పాదక, ప్రత్యామ్నాయ ఇంధనాలు ఉపయోగించడాన్ని ప్రోత్సహిస్తోంది. ఇలా చేయడం ద్వారా సహజ వాయువు వాడకం పెరగనుంది.




# కుంభమేళాలో పాల్గొన్న ముఖేశ్ అంబానీ కుటుంబం!



**న్యూఢిల్లీ-నవభూమి:** మహా కుంభమేళాలో పాల్గొనేందుకు రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ తన కుటుంబంతో కలిసి ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. ముఖేశ్ అంబానీతో పాటు ఆయన తల్లి కోకిలా బెన్, కుమారులు అనంత్ ఆకాశ్ అంబానీ, ఆకాశ్ సతీమణి శ్లోకా మెహతా, వారి ఇద్దరు కుమారులు పృథ్వి, వేదా వెరసి అంబానీ కుటుంబానికి చెందిన నాలుగు తరాల వ్యక్తులు కుంభమేళాలో పాల్గొన్నారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ వారు అరైల్ ఘాట్ వద్ద పుణ్యస్నానానికి వెళ్లారు. కొకిలా బెన్ వెంట ఆమె ఇద్దరు కుమార్తెలు కూడా ఉన్నారు. %ఇదిలా ఉంటే కుంభమేళాలో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రిలయన్స్ ఫౌండేషన్ 'తీర్థయాత్ర సేవ' పేరిట పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ప్రయాగ్‌రాజ్‌కు వచ్చే భక్తులకు పోషకాహారం, అత్యవసర వైద్య సేవలు, రవాణా సదుపాయాలు, కనెక్టివిటీ వంటి సేవలను అందుబాటులోకి తెచ్చింది. కుంభమేళా యాత్రికుల కోసం రిలయన్స్ ఫౌండేషన్ మొత్తం ఎనిమిది కార్యక్రమాలు నిర్వహిస్తోంది. పోషకాహారం, పరిశుభ్రమైన నీరు అందించేందుకు 'అన్న సేవ', భక్తుల ఆరోగ్యం కోసం 24 గంటలు అందుబాటులో ఉండే వైద్య సేవలు, ఓపీడీలు, డెంటల్ కేర్ సదుపాయాలు, మహిళలకు ఉచిత శానిటరీ నాప్‌కిన్లు అందిస్తోంది. ప్రయాగ్‌రాజ్ నుంచి త్రివేణి సంగమం వరకూ ప్రయాణికులను తరలించేందుకు విద్యుత్ వాహనాలు, గోల్ఫ్ కార్టులను అందుబాటులో ఉంచింది. ఇక పుణ్యస్నానాల సమయంలో భక్తుల భద్రత కోసం లైఫ్ జాకెట్స్ కూడా అందిస్తోంది. యాత్ర మానవాళికి దిశానిర్దేశం చేసేందుకు ఏఐ అవసరం.. ఫ్రాన్స్ ఏఐ సమ్మిట్‌లో ప్రధాని మోదీ..ఇక భద్రతా విధుల్లో ఉన్న పోలీసు బలగాల కోసం రిలయన్స్ వాటర్ బూత్‌లు ఏర్పాటు చేసింది. సిబ్బంది విధులకు అవసరమైన బారికేడ్లు, నిఘా కోసం వినియోగించే వాచ్ టవర్లను కూడా అందించింది. దీంతో పాటు స్థానిక ఆధ్యాత్మిక సంస్థలైన శారదాపీఠ్ మఠ్ ట్రస్ట్, శ్రీ శంకరాచార్య ఉత్సవ్ సేవాలయ ఫౌండేషన్, నిరంజనీ అఖాడాలతో కలిసి పలు ఇతర సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తోంది.

# బంగారం భగ్గు

**న్యూఢిల్లీ-నవభూమి:** పసిడి పరుగు ఆపట్లేదు. రోజుకో రికార్డు స్థాయికి




ఎగబాకుతోంది. సోమవారం ఢిల్లీ మార్కెట్లో 99.9 స్వచ్ఛత బంగారం 10 గ్రాముల ధర ఒక్కరోజే రూ.2,430 పెరిగి సరికొత్త జీవితకాల గరిష్ఠ స్థాయి రూ.88,500కు చేరింది. కిలో వెండి సైతం రూ.1,000 పెరుగుదలతో రూ.97,500 పలికింది. అంతర్జాతీయ మార్కెట్లో ఈ విలువైన లోహాలకు భారీ డిమాండ్ నెలకొనడంతో పాటు రూపాయి విలువ క్షీణిస్తుండటంతో దేశీయంగా వీటి రేట్లు భగ్గుమంటున్నాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది.

అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ 2,900 డాలర్ల మైలురాయిని సైతం దాటేసింది. కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ కాంట్రాక్ రేటు ఒక దశలో 45.09 డాలర్లు (1.56 శాతం) పెరిగి ఆల్‌టైం రికార్డు స్థాయి 2,932.69 డాలర్లకు ఎగబాకింది. సిల్వర్ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ రేటు సైతం దాదాపు ఒక శాతం పెరుగుదలతో 32.76 డాలర్ల స్థాయిలో ట్రేడైంది. ట్రంప్ తాజా సుంకాల హెచ్చరికలు ఇందుకు కారణమయ్యాయి. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు (గడిచిన 41 రోజుల్లో) బంగారం ధరలు 10 శాతానికి పైగా పెరిగాయి. ట్రంప్ టారిఫలు అంతర్జాతీయ వాణిజ్య యుద్ధాలకు దారితీయవచ్చన్న భయాందోళనలు ఉధృతమవుతున్నాయి. తత్ఫలితంగా ఆర్థిక వృద్ధి మందగించడంతో పాటు కమోడిటీల ధరలు మళ్లీ ఎగబాకే ప్రమాదం ఉంది. ఇలాంటి సంక్షోభ పరిస్థితుల్లో పెట్టుబడులకు భద్రమైన సాధనంగా పేరుండటంతో బంగారానికి డిమాండ్ అనూహ్యంగా పెరుగుతోంది. దాంతో అంతర్జాతీయంగా, దేశీయంగా వీటి ధరలు కొండెక్కుతున్నాయని బులియన్ విశ్లేషకులు పేర్కొన్నారు. మార్కెట్లో వాణిజ్య అనిశ్చితి మరింత పెరిగితే, త్వరలోనే ఔన్స్ గోల్డ్ 3,000 డాలర్లకు చేరుకోవచ్చని వారు భావిస్తున్నారు.

# రూ.8.75 లక్షల కోట్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ-నవభూమి:** యూరోపియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఈఎఫ్‌టీఏ) కూటమిలోని స్విట్జర్లాండ్, ఐస్‌లాండ్, నార్వే, లీచెస్టిన్ దేశాలతో మన దేశం వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (టీఈపీఏ) పేరుతో ప్రత్యేక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో వచ్చే 15 సంవత్సరాల్లో మన దేశంలో 10,000 కోట్ల డాలర్ల (సుమారు రూ.8.75 లక్షల కోట్లు) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) పెట్టేందుకు ఈ నాలుగు దేశాలు హామీ ఇచ్చాయి. ఇది చివరికి దాదాపు 40,000 కోట్ల డాలర్ల నుంచి 50,000 కోట్ల డాలర్ల పెట్టుబడులకు దారితీసే అవకాశం ఉందని కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయెల్ చెప్పారు. ఈ పెట్టుబడులతో ప్రత్యక్షంగా 10 లక్షల ఉద్యోగాలు, పరోక్షంగా 50-60 లక్షల మందికి ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుందన్నారు. ఈ సంవత్సరం చివరికల్లా ఈ ఒప్పందం అమల్లోకి రానుంది. ఈ దేశాలతో వాణిజ్య, పెట్టుబడుల సమన్వయం కోసం తమ మంత్రిత్వ శాఖలో ప్రత్యేక డెస్కును కూడా ఏర్పాటు చేస్తున్నట్టు గోయెల్ తెలిపారు. ఈ ఒప్పందంతో మన దేశం ఈ దేశాల నుంచి దిగుమతయ్యే చాక్లెట్లు, స్విస్ వాచీలు, కట్ చేసి సానపెట్టిన వజ్రాజలపై సుంకాలను సున్నా లేదా కనీస స్థాయికి తగ్గిస్తుంది.

# యుజిఇటి 2025 కోసం కొమెడ్ కె / యుని -గేజ్ ప్రవేశ పరీక్ష - దరఖాస్తు తేదీల ప్రకటన











**విజయవాడ-నవభూమి:** గత ఐదు దశాబ్దాలుగా, ఉన్నత విద్యలో అగ్రగామిగా కర్ణాటక తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది, దేశంలోని అన్ని మూలల నుండి ఆశావహులైన ఇంజనీర్లను ఆకర్షిస్తోంది. అనేక ప్రతిష్టాత్మక కళాశాలలు, విభిన్న విద్యా ఆఫర్‌లు గ్రాడ్యుయేట్లకు అధిక ఉద్యోగ నియామక రేట్ల నిరూపితమైన ట్రాక్ రికార్డ్‌కు నిలయం ఈ రాష్ట్రం. ఈ అభివృద్ధి చెందుతున్న విద్యా పర్యావరణ వ్యవస్థ నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని రూపొందించడంలో కీలక పాత్ర పోషించింది, జాతీయ అంతర్జాతీయ డిమాండ్‌ను ఆకర్షిస్తుంది. COMEDK UGET / Uni-GAUGE 2025 ప్రవేశ పరీక్ష శనివారం, మే 10, 2025న జరగనుంది. ఈ ఏకీకృత పరీక్ష కర్ణాటకలోని 150 కి పైగా ఇంజనీరింగ్ కళాశాలలకు, భారతదేశం అంతటా 50ం ప్రసిద్ధ ప్రైవేట్, స్వయం నిధులతో కూడిన డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయాల ప్రవేశాలకు ప్రవేశ ద్వారంగా ఉపయోగపడుతుంది. కర్ణాటక అన్‌ఎయిడెడ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల అసోసియేషన్ యుని-గేజ్ సభ్య విశ్వవిద్యాలయాలతో అనుబంధంగా ఉన్న సంస్థలు అందించే B.E/B.Tech ప్రోగ్రామ్‌లలో ప్రవేశం కోరుకునే అభ్యర్థుల కోసం ఈ పరీక్ష నిర్వహించబడుతుంది. ఈ ఆన్‌లైన్ పరీక్ష భారతదేశంలోని 200ం నగరాల్లో 400 కంటే ఎక్కువ పరీక్షా కేంద్రాలను కవర్ చేస్తుంది. 1,20,000 కంటే ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొంటారని భావిస్తున్నారు. భారతదేశ వ్యాప్తంగా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఫిబ్రవరి 3, 2025 మార్చి 15, 2025 మధ్య www.comedk.org లేదా www.unigauge.comలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించవచ్చు. 2022లో, నైపుణ్యం-పెంపుదల కోర్సులను అందించడం ద్వారా విద్యార్థులను వర్క్‌ఫోర్స్‌కు సిద్ధం చేయడానికి COMEDK, 8 COMEDK KARES ఇన్నోవేషన్ హబ్‌లను ప్రవేశపెట్టింది. COMEDK ఇప్పుడు కర్ణాటక అంతటా 10 ఇన్నోవేషన్ హబ్‌లను కలిగి ఉంది, వాటిలో 4 బెంగళూరులో మిగిలినవి మైసూరు, కలబురగి, మంగళూరు, బెల్గాం, తుమకూరు హుబ్బళ్లిలో ఉన్నాయి. ఈ కేంద్రాలు ఒక్కొక్కటి 5,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నాయి వుడ్ రూటింగ్, రాపిడ్ ప్రోటోటైపింగ్, లేజర్ కటింగ్, 3 ప్రింటర్లు, టెక్నాలజీ మరిన్నింటితో సహా అత్యాధునిక సాధనాలను కలిగి ఉన్నాయి. ఇన్నోవేషన్ హబ్‌లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - మెషిన్ లెర్నింగ్ రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఇన్నోవేషన్ - డిజైన్ థింకింగ్, సోషల్ ఇన్నోవేషన్ త్రూ ఫీల్డ్ విజిట్స్ డేటా సైన్స్ వంటి అత్యాధునిక రంగాలలో కార్యక్రమాలను అందిస్తున్నాయి. COMEDK ఈ మార్గదర్శక కార్యక్రమం ద్వారా ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలలో నైపుణ్యం ఆధారిత శిక్షణను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం కర్ణాటక. "COMEDK వద్ద , విద్యార్థి యోగ్యత అభిరుచి వారి విద్యా ప్రయాణానికి ఏకైక మార్గదర్శక కారకాలుగా ఉండాలని మేము గట్టిగా విశ్వసిస్తున్నాము" అని COMEDK ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ డాక్టర్ కుమార్ అన్నారు. COMEDK UGET న్యాయంగా, పారదర్శకత సమాన అవకాశాల కల్పన పట్ల మా నిబద్ధతకు నిదర్శనం. 150 కి పైగా అగ్రశ్రేణి కళాశాలలు ఈ వేదిక ద్వారా విద్యార్థులను చేర్చుకుంటాయి యువ ప్రతిభను నాణ్యమైన విద్యతో అనుసంధానించడం పట్ల మేము గర్విస్తున్నాము" అని అన్నారు.

ఫౌండేషన్ సీఈఓ శ్రీ పి. మురళీధర్ మాట్లాడుతూ , "భారతదేశ భవిష్యత్ శ్రామిక శక్తి సమగ్ర అభివృద్ధికి తోడ్పడే సమగ్ర వేదికగా పనిచేసే రీతిలో మేము అత్యున్నత ప్రమాణాలు నిష్పాక్షికతను కాపాడటానికి కట్టుబడి ఉన్నాము. ఈ ముఖ్యమైన లక్ష్యానికి తోడ్పడటం మాకు గర్వకారణంగా వుందన్నారు.

# ఎలాన్ మస్క్‌కు సామ్ ఆల్ట్‌మాన్ కౌంటర్.. ఏం జరిగిందంటే..



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రముఖ బిలియనీర్ ఎలాన్ మస్క్‌కు ఓపెన్‌ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మాన్ ఘాటు రిప్లై ఇచ్చారు. ఓపెన్‌ఏఐ కొనుగోలు కోసం ఆఫర్ ఇచ్చిన క్రమంలో క్రేజీ రిప్లై ఇచ్చారు. ఆ విశేషాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.

టెస్లా, స్పేస్ ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ నేతృత్వంలోని పెట్టుబడిదారుల బృందం ఓపెన్ ఏఐని కొనుగోలు చేసేందుకు క్రేజీ ఆఫర్ ఇచ్చింది. ఈ క్రమంలో 97.4 బిలియన్ డాలర్లను (రూ. 8,46,18,83,29,506) బిడ్ చేసినట్లు నివేదికలు వచ్చాయి. అయితే ఈ ఆఫర్‌కు ఓపెన్‌ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మాన్ తనదైన శైలిలో స్పందించారు. ధన్యవాదాలు, కానీ మీరు కోరుకుంటే మేము ట్విట్టర్‌ను 9.74 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేస్తామని ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది చూసిన పలువురు మాస్క్ మామకు గట్టి కౌంటర్ ఇచ్చారని అంటున్నారు.

మస్క్ నేతృత్వంలోని వై క్యాపిటల్, జై వంటి సంస్థలు ఓపెన్‌ఏఐలో పెట్టుబడులు పెట్టేందుకు ఈ బిడ్‌ను వేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ బిడ్‌తో పాటు ఆసక్తి కలిగిన ఇతర పెట్టుబడిదారులు, హాలీవుడ్ పవర్ బ్రోకర్ అరి ఇమాన్యుయేల్ కూడా దీనిలో భాగస్వాములు అయ్యారని సమాచారం. ఈ బిడ్ ఓపెన్‌ఏఐ సంస్థపై వస్తున్న పెద్ద ఒప్పందాలను దెబ్బతీయడంతో సహా, ప్రస్తుత మార్కెట్ విలువను ప్రభావితం చేయవచ్చని అంటున్నారు. సెప్టెంబరులో ఓపెన్‌ఏఐ సదస్సు ప్రకారం ఈ సంస్థకు మరొక 40 బిలియన్ల నిధుల ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి. 2023లో ఓపెన్‌ఏఐకి జపనీస్ ద్వారా %USD% 300 బిలియన్లు రానున్నట్లు తెలుస్తోంది.

**వీరి మధ్య చాలా వివాదాలు..**

మస్క్ 2015లో ఓపెన్‌ఏఐని ప్రారంభించినప్పటికీ, ఆ సంస్థకి చెందిన తన హక్కులను వదిలిపెట్టి 2018లో పోటీ సంస్థ స్థాపించారు. ఇప్పటి వరకు మస్క్ తన సంస్థను కంపెనీలతో పోటీగా నిలబెట్టారు. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో ఓపెన్‌ఏఐపై బిడ్ గురించి ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఆ తర్వాత ఎలాన్ మస్క్, సామ్ ఆల్ట్‌మాన్ మధ్య చాలా వివాదాలు చోటుచేసుకున్నాయి. 2023లో OpenAI సంస్థ లాభాన్ని సాధించడానికి అనేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ, మస్క్ పలు రకాల ఆరోపణలు ఈ సంస్థకు తీవ్రంగా మారాయి. ఈ అంశంపై స్పందిస్తూ మస్క్ వ్యాఖ్యలు తప్పని ఆల్ట్‌మాన్ అన్నారు.

ట్వీట్ల యుద్ధం..ఆ తర్వాత ఇటీవల అమెరికన్ జెండా ఎమోజీని యాడ్ చేసి మీ కొత్త పాత్రలో మీరు అమెరికాకు ముందస్తు ప్రాధాన్యత ఇవ్వాలని ఆశిస్తున్నానని ఆల్ట్‌మాన్ ఓ ట్వీట్ చేశారు. దీని ద్వారా మస్క్ మార్పులను, దేశ భవిష్యత్తుకు అనుగుణంగా మారాలని సూచించారు. ఈ వ్యాఖ్యలు అమెరికా ప్రగతికి అత్యుత్తమ మార్గాలుగా నిర్ణయించుకోవాలని సూచించినట్లుగా అనిపించాయి. ఈ క్రమంలోనే తాజాగా ఓపెన్‌ఏఐకి మస్క్ పంపినట్లు ప్రచారం జరుగుతున్న బిడ్ చర్చనీయాంశంగా మారింది. అధికారికంగా వెలుగులోకి రాలేదు. కానీ ఈ ఆఫర్ గురించి అనేక నివేదికలు వస్తున్నాయి.

# రిక్తమ్ గ్రూప్ నుంచి జింటర్‌వ్యూ ఏఐ



**హైదరాబాద్-నవభూమి:** ఇంజనీరింగ్ సొల్యూషన్స్ సంస్థ రిక్తమ్ గ్రూప్.. జింటర్‌వ్యూఏఐ పేరుతో ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌ను ఆవిష్కరించింది. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారితంగా నియామక ప్రక్రియను తమ ప్లాట్‌ఫామ్ చేపడుతుందని రిక్తమ్ టెక్నాలజీ డైరెక్టర్, జింటర్‌వ్యూఏఐ సీఈఓ సిద్ధరామ్ సింగ్‌శెట్టి తెలిపారు. ఇన్నోవేటివ్ ఏఐ ఆధారిత అవతారంతో కూడిన వ్యక్తి తమ ప్లాట్‌ఫామ్ ద్వారా ఆటోమేటెడ్ ఇంటర్వ్యూలను చేపడతారని ఆయన చెప్పారు. జింటర్‌వ్యూఏఐ ద్వారా ప్రస్తుత టెక్నాలజీలకు తగ్గట్టుగా నైపుణ్యాలు కలిగిన వ్యక్తులను కంపెనీలు ఎంపిక చేసుకోవటంతో పాటు సమయాన్ని ఆదా చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. భారత్, యూఎస్‌లోని దాదాపు 20కి పైగా కంపెనీలకు తమ ప్లాట్‌ఫామ్ ద్వారా నియామక సేవలను అందిస్తున్నట్లు చెప్పారు.

# స్టాక్ మార్కెట్లలో రెండో రోజు భారీ నష్టాలు..



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత స్టాక్ మార్కెట్ సూచీలు వారంలో రెండో రోజైన మంగళవారం కూడా నష్టాల్లోనే కొనసాగుతున్నాయి. ప్రధానంగా బెంచ్‌మార్క్ సూచీలైన బీఎస్ఈ సెన్సెక్స్, నిఫ్టీ 50 సహా సూచీలు మొత్తం తీవ్ర నష్టాల్లో ఉన్నాయి. ఈ క్రమంలో ఉదయం 10.11 గంటల సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 315.79 పాయింట్లు క్షీణించి 76,997.01 వద్ద ట్రేడ్ కాగా, నిఫ్టీ 98 పాయింట్లు తగ్గి 23,311.25 స్థాయిలో ఉంది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 432 పాయింట్లు పడిపోగా, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 1013 పాయింట్లు దిగజారింది. దీంతో మదుపర్లు కొన్ని నిమిషాల వ్యవధిలోనే పెద్ద ఎత్తున నష్టపోయారు. ఈ క్రమంలో ఐషర్ మోటార్స్, అపోలో హాస్పిటల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, లైఫ్, కోల్ ఇండియా కంపెనీల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉండగా, అదానీ ఎంటర్‌ప్రైజ్, గ్రాసిమ్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, టెక్ సంస్థల స్టాక్స్ టాప్ 5 లాభాల్లో ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు పెట్టుబడిదారులకు ఆందోళన కలిగించాయి. దీంతో ప్రపంచపు మార్కెట్లలో అనిశ్చితి కారణంగా ట్రేడింగ్ సెంటిమెంట్స్ మిశ్రమంగా మారాయి. ఈ క్రమంలో బ్యాంకింగ్, ఆటోమొబైల్ రంగాలలోని స్టాక్స్ ఎక్కువగా ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. గత నాలుగు సెషన్లలో ఈ రెండు సూచీలు ఏకకాలంలో 1.5% వరకు క్షీణించాయి.

పతంజలి ఫుడ్స్ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో 71% పెరిగి రూ. 371 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత సంవత్సరంతో పోలిస్తే, ఇది గణనీయమైన వృద్ధి, ఫలితంగా ఈ కంపెనీ 2% పైగా లాభాలను రాబట్టింది.

**బాటా ఇండియా**

బాటా ఇండియా కూడా ఈక్విటీ మార్కెట్లో స్వల్ప లాభంతో ట్రేడవుతుంది. తన మూడో త్రైమాసిక నికర లాభం 1.2% పెరిగి రూ. 58.7 కోట్లకు చేరింది. సమీక్ష కాలంలో బాటా ఇండియా ఆదాయం 1.69% పెరిగి రూ. 918.79 కోట్లకు చేరుకుంది.

**గ్రాసిమ్ ఇండస్ట్రీస్**

గ్రాసిమ్ ఇండస్ట్రీస్ 40% తగ్గిన లాభాన్ని ప్రకటించింది. అక్టోబర్-డిసెంబర్ 2024 త్రైమాసికంలో, ఈ కంపెనీ నికర లాభం రూ. 899 కోట్లకు చేరుకుంది. అయినప్పటికీ ఆదాయం 8.8% పెరిగి రూ. 34,792.9 కోట్లకు చేరుకుంది.

**నైకా**

నైకా కూడా తన మూడో త్రైమాసికంలో 51.3% పెరిగిన నికర లాభం రూ. 26.41 కోట్లను ప్రకటించింది. గత ఏడాది ఈ లాభం రూ. 17.45 కోట్లుగా ఉన్నప్పటికీ, ఈ సంవత్సరం ఇది గణనీయంగా పెరిగిందని చెప్పవచ్చు.

అపోలో హాస్పిటల్స్

అపోలో హాస్పిటల్స్ 51% పెరిగిన నికర లాభం రూ. 372.3 కోట్లను ప్రకటించింది. ఈ ఫలితాలను ఎదుర్కొన్నప్పటికీ, ఈ కంపెనీ స్టాక్ 4% పడిపోయింది.

**పెట్టుబడిదారులు**


టారిఫ్ బెదిరింపులతోపాటు పెట్టుబడిదారులు డిసెంబర్ త్రైమాసిక ఫలితాలను కూడా నిశితంగా పరిశీలిస్తున్నారు. వోడాఫోన్ ఐడియా, లుపిన్ వంటి పలు కంపెనీల నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ) నిరంతర అమ్మకాలు చేస్తున్నారు. దీంతో సూచీలు మొత్తం దిగువకు పయనిస్తున్నాయి.

# అపోలో హాస్పిటల్స్ లాభం రూ.372 కోట్లు

Apollo HOSPITALS

**హైదరాబాద్-నవభూమి:** అపోలో హాస్పిటల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ డిసెంబరు త్రైమాసికంలో రూ.372 కోట్ల కన్సాలిడేటెడ్ లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో ఆర్జించిన లాభం రూ.245 కోట్లతో పోల్చితే ఇది 52 శాతం అధికం. ఇదే కాలంలో సంస్థ ఆదాయం రూ.4,851 కోట్ల నుంచి రూ.5,527 కోట్లకు పెరిగింది. వచ్చే మూడు, నాలుగు సంవత్సరాల కాలంలో 11 ప్రాంతాల్లో 3,512 అదనపు పడకలు ఏర్పాటు చేసే దిశగా సంస్థ కృషి చేస్తోంది. దేశంలోని నలుమూలలా నాణ్యమైన ఆరోగ్య సేవలు సమాజంలో సంపన్నులకు మాత్రమే పరిమితం కాదు... ప్రజలందరి ప్రాథమిక హక్కు అన్న సిద్ధాంతానికి తాము కట్టుబడ్డామని సంస్థ చైర్మన్ ప్రతాప్ సి రెడ్డి అన్నారు. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.5 ముఖ విలువ గల ఒక్కో షేరుపై రూ.9 (180%) మధ్యంతర డివిడెండును డైరెక్టర్ల బోర్డు ప్రకటించింది. డివిడెండు అర్హతకు రికార్డు తేదీని ఫిబ్రవరి 15గా నిర్ణయించారు.

# గోల్డ్ ధర ఎందుకు పెరిగింది.. ఇన్వెస్ట్ చేయాలా వద్దా..



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో బంగారం, వెండి ధరలు రికార్డ్ స్థాయిలో పుంజుకున్నాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ. 88 వేలను దాటేసింది. అయితే అసలు గోల్డ్ రేటు ఎందుకు పెరిగింది. ఈ సమయంలో ఇన్వెస్ట్ చేయాలా వద్దా అనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

బంగారం ధరలు ఈరోజు ఉదయం నాటికి రికార్డ్ స్థాయిలో రూ. 2,430 పెరిగి 10 గ్రాములకు రూ. 88,500కి చేరుకున్నాయి. దీంతో ప్రపంచ స్థాయిలో బంగారం ధర ఔన్సుకు 2,900 స్థాయిని దాటేసింది. ఇదే సమయంలో భారత మార్కెట్లో కూడా పసిడి ధరలు భారీగా పుంజుకున్నాయి. బంగారంతో పాటు వెండి ధరలు కూడా బలపడ్డాయి. వెండి ధర కిలోకు రూ. 1,000 పెరిగి రూ.97,500కి చేరుకుంది. అయితే అసలు వీటి ధరలు ఎందుకు పెరిగాయి. భవిష్యత్తులో ఇంకా పెరిగే ఛాన్స్ ఉందా అనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

**బంగారం ధర పెరగడానికి కారణాలు**

ప్రస్తుతానికి దీనికి ప్రధాన కారణం ఉక్కు, అల్యూమినియంపై 25% సుంకం విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడమేనని చెప్పవచ్చు. ఈ నిర్ణయంతో ప్రపంచ మార్కెట్లో వాణిజ్య యుద్ధ భయాందోళన మొదలైంది. ఈ కారణంగా పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపారు. దీనికి తోడు రూపాయి విలువ కూడా క్షీణించింది. రూపాయి బలహీనపడినప్పుడు, దిగుమతులు ఖరీదైనవిగా మారతాయి. ఇది దేశీయ బంగారం ధరలను ప్రభావితం చేస్తుంది.

**పెట్టుబడిదారుల భారీ కొనుగోళ్లు**


ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం ఆభరణాల వ్యాపారులు, రిటైల్ పెట్టుబడిదారులు భారీగా గోల్డ్ కొనుగోళ్లు చేయడం కూడా ఈ ధరల పెరుగుదలకు ఓ కారణమని తెలిపింది. స్టాక్ మార్కెట్లో కొనసాగుతున్న అస్థిరత కారణంగా పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడి ఎంపికగా భావిస్తున్నారు. ఈ క్రమంలోనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొత్త ప్రకటన తర్వాత మార్కెట్లో అస్థిరత పెరిగింది. మరోవైపు మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో కూడా బంగారం ధరలు వృద్ధి చెందాయి. ఏప్రిల్ డెలివరీకి సంబంధించిన గోల్డ్ ఫ్యూచర్స్ 10 గ్రాములకు రూ. 940 పెరిగి రూ. 85,828కి చేరింది. జూన్ డెలివరీ బంగారం ధరలు రూ. 1,015 పెరిగి రూ.86,636కి చేరుకున్నాయి.

బంగారం ధరలు ఇంకా పెరుగుతాయా?

డచ్ బ్యాంక్ నివేదిక ప్రకారం ఈ సంవత్సరం బంగారం ధరలు మరిన్ని కొత్త రికార్డులు సృష్టిస్తాయని చెబుతున్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ఆర్థిక మాంద్యం భయాల కారణంగా, పెట్టుబడిదారులు బంగారంపై ఆసక్తిని కొనసాగిస్తారని చెప్పారు. ఈ కారణంగా దీని ధర ఔన్సుకు 3,000కి చేరుకోవచ్చని తెలిపింది.

ఈ క్రమంలో 2025లో బంగారం ధర మరింత పెరగవచ్చని బ్యాంక్ అంచనా వేసింది. బంగారం ధర ఈ స్థాయిలో పెరిగిన తర్వాత బంగారంలో పెట్టుబడి పెట్టడం సరైనదేనా అనే ప్రశ్న అనేక మంది పెట్టుబడిదారుల్లో మొదలైంది. కానీ పెట్టుబడికి సంబంధించిన నిర్ణయం తీసుకునే ముందు, మార్కెట్ ధోరణులను బాగా అర్థం చేసుకుని నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
7 హైదరాబాద్ బుధవారం
12 । ఫిబ్రవరి । 2025



# ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదులో తమిళనాడు, హిమాచల్, కేరళ టాప్




**న్యూఢిల్లీ-నవభూమి:** 2021-22లో ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు విషయంలో తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, కేరళ ఉత్తమ ప్రదర్శన కనబర్చాయని నీతి ఆయోగ్ నివేదిక వెల్లడించింది. స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్)లో ఈ రాష్ట్రాలను 'అచీవర్స్' క్యాటగిరీలో పేర్కొంది. 'రాష్ట్రాలు, రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీల ద్వారా నాణ్యమైన ఉన్నత విద్య విస్తరణ' పేరుతో నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ భేరి సోమవారం ఈ నివేదిక విడుదల చేశారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం.. తమిళనాడు, గోవా, కర్ణాటకల్లోని యూనివర్సిటీల్లో విద్యార్థులు-అధ్యాపకుల నిష్పత్తి తక్కువగా ఉండగా.. ఝార?ండ్, బీహార్ వర్సిటీల్లో అధికంగా ఉంది. మరోవైపు జీఎస్‌డీపీలో బిహార్ ఉన్నత విద్యపై 1.56 శాతం వ్యయం చేస్తుండగా.. ఆ తర్వాతి స్థానాల్లో మణిపుర్, మేఘాలయ ఉన్నాయి. కాలేజీల సాంద్రత (ప్రతి లక్ష మంది అర్హులైన 18-23 ఏళ్ల మధ్య వయసు వారికి ఉన్న కళాశాలల సంఖ్య) విషయంలో 66 కర్ణాటకలో టాప్‌లో ఉంది. ఇది జాతీయ సగటు (2022లో 30) కంటే రెట్టింపు పైనే కావడం గమనార్హం. ఆ తర్వాతి స్థానాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, కేరళ ఉన్నాయి. ఇక తక్కువ కాలేజీల సాంద్రత జాబితాలో మణిపుర్, బిహార్, ఝార్కండ్ ఉన్నాయి.

## తుంగభద్ర నుంచి అదనపు జలాల విడుదల



**బళ్లారి(బెంగళూరు)-నవభూమి:** తుంగభద్ర నుంచి హెచ్చెల్సీ ఆయకట్టులో సాగులో ఉన్న పంటలకు, ప్రజల తాగునీరు అవసరం నిమిత్తం 70 క్యూసెక్కుల నీరును బోర్డు అధికారులు సోమవారం విడుదల చేశారు. సిరువార, సంగనకల్లు, చాగనూరు, హద్దినగుండు, టి. బూదిహాళ్లు. కప్పగల్లు, ప్రాంతాల్లో వివిద రకాల పంటలు కోత దశలో ఉన్నాయి. ఈ గ్రామాలకు తాగునీరు సైతం చాలా అవసరం. ముందు బోర్డు నీటి కేటాయింపు ప్రకారం కోటా ముగిసింది.

డ్యాం నుంచి కాలువకు నీరు బంద్ చేశారు. అదనంగా మరోమారు నీరు విడుదల చేశారు. నీరు విడుదల చేయించడంతో మాజీ మంత్రి నాగేంద్ర తీవ్రంగా కృషి చేసినట్లు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాగేంద్ర ముఖ్యమంత్రి, డీసీఎం, అలాగే నీరావరి అధికారులతో కలిసి నీరు విడుదుల చేయకుంటే రైతులు నష్టపోతారని వివరించారు.

ఆయన డిమాండ్‌కు సానుకూలంగా స్పందించిన అధికారులు నీరు విడుదల చేశారు. నీటి రాకతో రైతులు సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. రైతులు గోవర్ధన్‌రెడ్డి, అన్న నాగరాజు, మాట్లాడుతూ తుంగభద్ర ఎగవ కాలువ కింద పంటలు కొన్ని సాగులో ఉన్నాయని, ఇలాంటి దశలో నీరు వదలడం హర్షణీయమన్నారు.

## మాఘ పూర్ణిమ రాజ స్నానం.. ట్రాఫిక్ నియంత్రణపై యూపీ సీఎం యోగి సమావేశం




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రపంచంలో అతిపెద్ద ఆధ్మాత్మిక కార్యక్రమం ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో రేపే (ఫిబ్రవరి 12) మాఘ పూర్ణిమ రాజస్నానం. ఈ ఐదో అమృతస్నానం కోసం భక్తుల దేశ విదేశాల నుంచి త్రివేణి సంగమానికి తరలి వెళ్తున్నారు. ఈ కారణంగా ప్రయాగ్‌రాజ్ చుట్టుపట్ల రెండు రోజుల ముందు నుంచే వేల కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. ట్రాఫిక్ జామ్ కావడంతో ఎటూ వెళ్లలేని పరిస్థితిలో ప్రయాణీకులు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి. అమృత స్నానం మరీ ప్రత్యేకం కాబట్టి రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. మౌని అమావాస్య సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనను దృష్టిలో ఉంచుకుని ఈ సారి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం. ఈ సారి అలాంటి ప్రమాదాలకు తావు లేకుండా భక్తుల భద్రత కోసం తగిన సన్నాహాలు చేస్తోంది. ఈ విషయమై సీఎం యోగి అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ సమావేశం నిర్వహించారు.

**ప్రత్యేక సన్నాహాలు, ట్రాఫిక్ సమస్యపై సీఎం యోగి సమీక్ష..**

మహా కుంభమేళాలో రేపే (ఫిబ్రవరి 12) మాఘ పూర్ణిమ రాజస్నానం. బుధవారం పెద్ద ఎత్తున భక్తులు త్రివేణి సంగమానికి వచ్చే అవకాశం ఉన్నందున సీఎం యోగి ఆదిత్యనాథ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జనసమూహ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్ ఏర్పాట్లపై నిరంతరం నిఘా ఉంచాలని పరిపాలన, పోలీసు అధికారులకు ముఖ్యమైన సూచనలు ఇచ్చారు.

**షటిల్ బస్సుల సంఖ్య పెంచుతూ నిర్ణయం..**

భక్తులు పార్కింగ్ స్థలం నుంచి జాతర ప్రాంతానికి సులభంగా చేరుకునేలా షటిల్ బస్సుల సంఖ్యను పెంచుతోంది యూపీ ప్రభుత్వం. జాతర ప్రాంతంలో జనసమూహ ఒత్తిడిని నియంత్రించడానికి ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రయాగ్‌రాజ్, దాని పరిసర జిల్లాల్లో వాహనాలు కిలో మీటర్ల పొడవున నిలిచిపోకుండా ట్రాఫిక్ వ్యవస్థను మెరుగ్గా నిర్వహించాలని ముఖ్యమంత్రి యోగి అధికారులను ఆదేశించారు. ప్రయాగ్‌రాజ్ సరిహద్దులో నిర్మించిన పార్కింగ్ స్థలాలను సక్రమంగా ఉపయోగించుకోవాలని.. ఎట్టి పరిస్థితుల్లోనూ అనధికార వాహనాలు జాతర ప్రాంగణంలోకి ప్రవేశించకూడదని సూచించారు. పిల్లలు, వృద్ధులు, మహిళలను జాగ్రత్తగా చూసుకోవాలని కూడా యోగి అధికారులను కోరారు.

పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ..మహాకుంభమేళాలో త్రివేణి సంగమం వద్ద భక్తులు పరిశుభ్రమైన వాతావరణంలో స్నానం చేయగలిగేలా నిరంతరం పర్యవేక్షించేందుకు యూపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దీనితో పాటు జాతర జరిగే ప్రాంతంలో పోలీసు పెట్రోలింగ్ పెంచారు. క్రేన్లు, అంబులెన్స్‌ల సంఖ్యను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కాగా, ఫిబ్రవరి 26తో మహాకుంభమేళా పూర్తికానుంది.

## వీరప్పన్ బంధువు మృతిపై అనుమానం..



**చెన్నై-నవభూమి:** గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ బంధువు అర్జున్ అనుమానాస్పద మృతిపై 30 ఏళ్ల అనంతరం విచారణకు ఆదేశించలేమని మద్రాసు హైకోర్టు స్పష్టం చేసింది. వీరప్పన్ బంధువు అర్జునన్, 1995 సెప్టెంబరులో విచారణ కోసం పోలీసులు తీసుకెళ్లగా, అప్పటి నుంచి కనిపించలేదు. ఈ నేపథ్యంలో, ధర్మపురి కోర్టులో అర్జునన్‌పై ఉన్న కేసుల విచారణ సమయంలో, అర్జునన్ మృతిచెందినట్లు పోలీసు శాఖ తరపున అఫిడవిట్ దాఖలుచేయడంతో ఆయనపై ఉన్న కేసుల విచారణ ముగిసినట్లు న్యాయమూర్తి ఉత్తర్వులు జారీచేశారు. ఈ నేపథ్యంలో, తన తండ్రి మృతిపై విచారణ చేపట్టాలని, పోలీస్?స్టేషన్‌లో అతను మృతిచెందిన కారణంగా రూ.20 లక్షలు పరిహారం ఇవ్వాలని కోరుతూ అర్జునన్ కుమారుడు సతీష్‌కుమార్ మద్రాసు హైకోర్టులో పిటిషన్ వేశాడు. ఈ కేసులో ఇరుతరపు వాదనల అనంతరం, 30 ఏళ్ల క్రితం జరిగిన ఈ వ్యవహారంపై విచారణకు ఆదేశించలేమని, పోలీసుల దాడిలో అర్జునన్ మృతిచెందినట్లు ఎలాంటి ఆధారాలు లేవంటూ న్యాయమూర్తి భరత్ చక్రవర్తి నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్ కొట్టివేసింది.

# చేతులు మారనున్న ఐపీఎల్ ఫ్రాంచైజీ.. భారతీయ కంపెనీకే పగ్గాలు




**న్యూఢిల్లీ-నవభూమి:** ఆడింది మూడు సీజన్లు.. ఇందులో తొలి సీజన్ లోనే విజేతగా ఆవిర్భావం.. రెండో సీజన్ లో త్రుటిలో టైటిల్ లాస్.. మూడో సీజన్ లో కెప్టెన్ మార్పుతో కాస్త ఇబ్బంది పడి వెనుకంజ.. ఇదీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఆ ఫ్రాంచైజీ ప్రస్థానం. మరొక్క 40 రోజుల్లో టోర్నీ 18వ ఎడిషన్ ప్రారంభం కానుండగా అనూహ్యంగా ఫ్రాంచైజీ చైతులు మారింది.

ఐపీఎల్ లో మూడే సీజన్లు ఆడినా.. గుజరాత్ టైటాన్స్ (జీటీ) మంచి జట్టుగా గుర్తింపు పొందింది. పోలిక అనవసరం కానీ.. ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ కంటే మెరుగ్గైన టీమ్ గుజరాత్ టైటాన్స్. 2022 సీజన్ లో అడుగుపెట్టిన మొదటి ఏడాదే విజేతగా నిలిచింది. 2023లో రన్నరప్ తో సరిపెట్టుకుంది. ఈ రెండుసార్లు టీమ్ ఇండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యానే కెప్టెన్. 2024లో మాత్రం గుజరాత్ టైటాన్స్ ప్రయాణం ఒడిదొడుకులతో సాగింది. మినీ వేలంలో హార్దిక్ ను తన పాత ఫ్రాంచైజీ ముంబై ఇండియన్స్ తీసేసుకోవడంతో గుజరాత్ మీద దెబ్బపడింది. హార్దిక్ దూరం కావడంతో జీటీ పగ్గాలను యువ బ్యాట్స్ మన్ శుబ్ మన్ గిల్ కు అప్పగించారు. అయితే, హార్దిక్ వంటి ఆల్ రౌండర్ స్థానాన్ని భర్తీ చేసేవారు లేక జట్టులో సమతుల్యం లోపించింది. దీని ప్రభావం జట్టు విజయాలపై పడింది.

వచ్చే నెల 14 నుంచి మొదలుకానున్న ఐపీఎల్ కొత్త సీజన్ కు ముందే గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ ఓనర్ షిప్ మారనుంది. ప్రస్తుతం లగ్జెంబర్గ్ కు చెందిన సీవీసీ క్యాపిటల్ పార్ట్ నర్స్ ఆధీనంలో ఉన్న గుజరాత్ టైటాన్స్ ను టొరెంట్ గ్రూప్ దక్కించుకోనుంది. 67 శాతం వాటాను కొనుగోలు చేయనుంది. టొరెంట్ గ్రూప్ గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భారతీయ సంస్థనే కావడం విశేషం. దీనిని ఉత్తమ్ భాయ్ నాథ్ లాల్ మెహతా స్థాపించారు. ఆయన కుమారులు సుధీర్, సమీర్ నిర్వహణ బాధ్యతలు చూస్తున్నారు. గ్యాస్, ఫార్మాస్యూటికల్స్, విద్యుత్తు రంగ వ్యాపారాల్లో ఉన్న టొరెంట్ గ్రూప్ కు నిరుడు సెప్టెంబరు నాటికే 25 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ ఉంది.

# హమస్‌కు ట్రంప్ డెడ్ లైన్



**న్యూఢిల్లీ-నవభూమి:** సంచలనాల మీద సంచలనాల్ని నమోదు చేసేలా నిర్ణయాల్ని తీసుకోవటం.. మెరుపువేగంతో ఆదేశాల్ని జారీ చేయటం లాంటి పనుల్ని చేస్తున్న ట్రంప్.. తాజాగా హమస్ కు తీవ్రమైన డెడ్ లైన్ పెట్టేశారు. ఈ సందర్భంగా సీరియస్ వార్నింగ్ ఇవ్వటం గమనార్హం. గాజా కాల్పుల విరమణను ఇజ్రాయెల్ ఉల్లంఘిస్తుందన్న ఆరోపణలు చేస్తూ.. తదుపరి బందీల విడుదల ఆలస్యం చేస్తామని హమాస్ పేర్కొన్న సంగతి తెలిసిందే. దీనిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. శనివారం నాటికి బందీలను విడుదల చేయకపోతే నరకం చూపిస్తానన్న భారీ వార్నింగ్ ను ఇచ్చేశారు ట్రంప్. వైట్ హౌస లో మీడియాతో మాట్లాడిన ట్రంప్.. "హమస్ చర్య భయంకరమైనది. కాల్పుల విరమణ విషయంలో అంతిమంగా ఏం జరగాలన్నది ఇజ్రాయెల్ నిర్ణయం. నా వరకు నాకు మాత్రం శనివారం మధ్యాహ్నం 12 గంటల్లోపు బందీలందరినీ విడుదల చేయాలి. లేకుంటే నరకం ఎదుర్కోవాల్సి ఉంటుంది. పరిస్థితులు ఉద్రిక్తంగా ఉంటాయి. కాల్పుల విరమణ ఒప్పందం రద్దుకు పిలుపునిస్తా. దీనిపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహుతో మాట్లాడతా' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణ డీల్ ను ఇజ్రాయెల్ ఉల్లంఘిస్తోందని హమస్ ఆరోపణలు చేయటం తెలిసిందే. తాజా ఒప్పందంలో భాగంగా పలు దఫాలుగా 21 మంది బందీలను హమాస్ విడుదల చేయగా.. అందుకు బదులుగా 730 మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేసింది. తదుపరి విడుదల ప్రక్రియ శనివారానికి షెడ్యూల్ చేసింది. అయితే.. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘిస్తోందన్న ఆరోపణలతో బందీల విడుదల ప్రక్రియ ఆలస్యమవుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే స్పందించిన ట్రంప్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. కొద్ది రోజుల క్రితమే గాజాను స్వాధీనం చేసుకొని పునర్ నిర్మిస్తామంటూ ట్రంప్ ప్రతిపాదన పెను సంచలనంగా మారటం తెలిసిందే.

# ఇది లండన్.. బెంగాలీలో బోర్డు ఏంది?




**న్యూఢిల్లీ-నవభూమి:** రోజులు గడుస్తున్న కొద్దీ.. టెక్నాలజీ అంతకంతకూ పెరుగుతున్న వేళలో మనుషుల మధ్య సోదరభావం పెరగాల్సింది పోయి.. నా ప్రాంతం.. నా దేశం.. నా మతం.. నా కులం.. నా భాష.. ఇలాంటి సంకుచితత్వం పెరుగుతోంది. అర్థం లేని అంశాల్ని తెర మీదకు తీసుకొచ్చి భావోద్వేగాల్ని రెచ్చగొట్టేలా చేస్తున్న వైనాలు పెరుగుతున్నాయి. ఇలాంటి వేళ.. ప్రతి విషయానికి అనవసరంగా రియాక్టు అయ్యే కన్నా.. ఆలోచనల్ని మార్చుకోవాల్సిన అవసరం ఉంది. బ్రిటన్ రాజధాని లండన్ లోని తూర్పు ప్రాంతంలోని వైట్ చాపెల్ స్టేషన్ వద్ద బెంగాలీ.. ఇంగ్లిషు భాషల్లో ఒక సైన్ బోర్డును ఏర్పాటు చేశారు. నిజానికి దీన్ని ఏర్పాటు చేయటంలో ఒక ఉద్దేశం ఉంది. కానీ.. ఆ విషయాన్ని వదిలేసిన బ్రిటన్ ఎంపీ రూపర్ట్ లోవ్ సోషల్ మీడియాలో ఒక పోస్టు చేశారు. ఇది లండన్.. ఇక్కడ బోర్డులు ఆంగ్లంలోనే ఉండాలంటూ.. బెంగాలీ, ఇంగ్లిష్ లో ఉన్న స్టేషన్ ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇదిలా ఉండగా.. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ దీనిపై స్పందిస్తూ.. 'అవును' అంటూ సమాధానం ఇచ్చారు. బ్రిటన్ ఎంపీ వాదనకు మస్క్ సైతం సమర్థించటంతో ఈ పోస్టు వైరల్ గా మారింది. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరుదీన్ని స్వాగతిస్తుంటే.. మరికొందరు ఈ తీరును తప్పు పడుతున్నారు. ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఇతర దేవాల సంస్కృతిని గౌరవించాల్సిన అవసరం ఉందని హితవు పలుకుతున్నారు. ఇంతకీ లండన్ లో ఒక బోర్డును బెంగాలీలో ఏర్పాటు చేయటమంటే మాటలు కాదు. దాని వెనుక ఏదో ఒక కారణం ఉండి ఉంటుంది. అదే విషయాన్ని అరా తీస్తే.. అసలు విషయం బయటకు వచ్చింది. తూర్పు లండన్ డెవలప్ మెంట్ కోసం బెంగాలీ సమాజం చేసిన సేవలను గుర్తిస్తూ వైట్ చాపెల్ స్టేషన్ వద్ద ఇంగ్లిషుతో పాటు బెంగాలీలోనూ ఈ బోర్డు ఏర్పాటు చేశారు. మూడేళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ బోర్డు అప్పట్లో అందరి మన్ననలు పొందింది. ఈ రోజు.. బ్రిటన్ ఎంపీ ఇరుకు మనస్తత్వంతో చేసిన వ్యాఖ్యలు సరికావన్న మాట వినిపిస్తోంది.

# జమిలి ఎన్నికల జెండా బీజేపీ అజెండా ?





**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో వాతావరణం పూర్తిగా బీజేపీకి అనుకూలంగా ఉంది. దాంతో బీజేపీ తన అమ్ముల పొదిలోని అస్త్రాలను ఒక్కోటీ తీస్తోంది. జనసంఘ్ కాలం నాటి నుంచి బీజేపీకి కొన్ని విధానాలు ఉన్నాయి. అవి డిమాండ్లుగా మారినా కాలం కలసి రాక ఏమీ చేయలేని పరిస్థితి ఉంది. ఇపుడు అయితే అలా కాదు బీజేపీ పట్టిందల్లా బంగారమే అందుకే బీజేపీ జమిలి ఎన్నికల డిమాండుని సాకారం చేసుకునే పనిలో పడింది. ఒకే దేశం ఒకే ఎన్నికలు అన్నది బీజేపీ నినాదం. దేశంలోని లోక్ సభతో పాటు అసెంబ్లీలకు అలాగే స్థానిక సంస్థలకూ ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలని భావిస్తోంది. దీని వల్ల దేశమంతా ఒకేసారి ఎన్నికలు జరిగి ఆదాయం ఖర్చు కాలం అన్నీ ఆదా అవుతాయని ఎన్నికల కోడ్ పేరుతో అభివృద్ధి ఆగదని అలాగే ఎంతసేపూ ఎన్నికల ప్రచారాలు రాజేఎయాలతో పార్టీల మధ్య సఖ్యత లేక అభివృద్ధి విషయంలో కలసి రాకుండా పోతున్నాయని భావిస్తోంది. ఇదిలా ఉంటే శీతాకాల సమావేశాలలో జమిలి ఎన్నికల బిల్లుని పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బీజేపీ దానిని జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముందుకు పంపించింది. అక్కడ నుంచి తిరిగి పార్లమెంట్ కి ఈ బిల్లు వస్తుంది. బడ్జెట్ సమావేశాలు రెండవ సెషన్ మార్చి నుంచి మొదలై ఏప్రిల్ దాకా సాగుతాయి. ఆ మధ్యలో జమిలి బిల్లుని సభలో ప్రవేశపెట్టాలని చూస్తోంది. ఈ లోగా లోక్ సభ రాజ్యసభలలో మెజారిటీని సరిచూసుకుంటోంది. లోక్ సభలో 360 మంది దాకా ఎంపీలు ఉంటే బిల్లు ఆమోదం పొందుతుంది. ఎన్డీయేకు మూడు వందల మంది దాకా ఉన్నారు. అయితే జమిలికి వైసీపీ లాంటి పార్టీల మద్దతు ఉంటుంది. అలాగే ఉద్ధవ్ థాక్రే శివసేన, శరద్ పవార్ ఎన్సీపీ నుంచి ఎంపీలను కూడా ఈ వైపుగా ఆకట్టుకునే పనిలో ఉన్నారని అంటున్నారు. మొత్తానికి లోక్ సభలో రాజ్యసభలో జమిలి బిల్లు ఆమోదం పొందితే ఆ తరువాత దేశంలోని 14 రాష్ట్రాల అసెంబ్లీలలో బిల్లు ఆమోదం పొందాలి. ఇపుడు చూస్తే బీజేపీ ఎన్డీయే మిత్రులతో కలిసి 21 రాష్ట్రాలలో అధికారంలో ఉంది. అందువల్ల ఆ పని కూడా సులువుగా సాగుతుందని అంటున్నారు. దాంతో 2027 ఫిబ్రవరిలో దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలని బీజేపీ ముహూర్తంగా పెట్టుకుంది అని తెలుస్తోంది. ఈ ఏడాది బీహార్ లో జరిగే అసెంబ్లీ ఎన్నికల తరువాత దేశంలో అసెంబ్లీలకు ఎన్నికలు ఉండవని అంటున్నారు. ఎందుకంటే ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడులకు 2026 అర్ధభాగంలో ఎన్నికలు ఉన్నాయి. వాటిని 2027 జమిలిలో కలుపుతారు అని అంటున్నారు. ప్రస్తుతం దేశంలో ఎన్నికలు అయిన అన్ని రాష్ట్రాలలో మధ్యంతర ఎన్నికలు ఖాయం. అలా చూస్తే ఢిల్లీతో సైతం అని చెప్పాలి. ఒకే పార్టీ ఒకే ఎన్నిక పేరుతో జాతీయ స్థాయిలో అంశాలను ప్రచారంలోకి తీసుకుని రావడం ద్వారా కాంగ్రెస్ మధ్యేవాద పార్టీలు ప్రాంతీయ పార్టీలను ఈ దెబ్బతో పక్కకు నెట్టి దేశమంతా గెలవాలని బీజేపీ చూస్తోంది. మొత్తానికి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దాని కంటే ముందు జరిగిన హర్యానా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల విజయంతో బీజేపీకి జమిలి ఎన్నికల మీద గొప్ప ధైర్యం వచ్చేసింది అని అంటున్నారు.

# లగ్జరీ ఇళ్ల ధరలు ఎంతలా పెరుగుతున్నాయంటే?



**న్యూఢిల్లీ-నవభూమి:** విలాసవంతమైన ఇళ్లకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. దీనికి సంబంధించిన వివరాలతో ఒక నివేదికను సిద్ధం చేసింది నైట్ ఫ్రాంక్ సంస్థ. ఈ రిపోర్టును చదివితే లగ్జరీ ఇళ్లకు ఇంత డిమాండా? వాటి ధరలు పెరుగుతున్న వైనం చూస్తే.. ఆశ్చర్యపోవాల్సిందే. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ట్రెండ్ కు తగ్గట్లే.. మన దేశంలోని ప్రధాన నగరాల్లోని లగ్జరీ ఇళ్లు ఇదే విధంగా ఉన్నాయని చెబుతున్నారు. ప్రైమ్ గ్లోబల్ సిటీస్ ఇండెక్స్ క్యూ4, 2024 పేరుతో విడుదలైన రిపోర్టును చూస్తే.. ప్రపంచంలో అత్యంత వేగంగా లగ్జరీ ఇళ్ల ధరల పెంపులో సియోల్ మొదటి స్థానంలో ఉంది, 18.4 శాతంతో దూసుకెళుతోంది. ఆ తర్వాతి స్థానంలో మనీలా 17.9 శాతం.. దుబాయ్ 16.9 శాతం.. టోక్యో 12.7 శాతం.. నైరోబీ 8.3 శాతంతో తర్వాతి స్థానాల్లో నిలిచాయి. మన దేశానికి వస్తే ఢిల్లీతో పాటు ముఖ్యనగరాల్లో విలాసవంతమైన ఇళ్ల ధరల పెంపులో స్పీడ్ కనిపిస్తోంది. గత ఏడాది 16వ స్థానంలో ఉన్న ఢిల్లీ ఈసారి ఆరో స్థానానికి చేరింది. ముంబయి ఏడో స్థానానికి దూసుకెళ్లటం గమనార్హం. బెంగళూరు 27వ స్థానం నుంచి 13వ స్థానానికి చేరుకుంది. జాబితాలో పేర్కొన్న 44 నగరాల్లో 34 నగరాల్లో ధరలు పెరిగిన వైనం ఈ రిపోర్టు వెల్లడించింది. ఇదిలా ఉండగా.. రానున్న రోజుల్లో ఈ ధరలు మరింత పెరగటం ఖాయమంటున్నారు. దీనికి కారణం లేకపోలేదు. లగ్జరీ ఇళ్ల కొనుగోలుకు స్థిరమైన ఆర్థిక వ్యవస్థ.. సానుకూల మార్కెట్ సెంటిమెంట్ సానుకూలంగా మారనున్నాయి. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో లగ్జరీ ఇళ్ల ధరలు మరింత దూసుకెళతాయన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.

## 167 బారే సిండ్రోమ్ కేసులు నమోదు.. ప్రభుత్వం అలర్ట్..



**న్యూఢిల్లీ-నవభూమి:** మహారాష్ట్రలో గిలియన్ బారే సిండ్రోమ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, ఇప్పటివరకు 192 అనుమానిత కేసులు నమోదు కాగా, వాటిలో 167 కేసులు నిర్ధారించబడ్డాయి. అంతేకాదు ఈ సిండ్రోమ్ కారణంగా ఏడుగురు మరణించడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఒకరు అని నిర్ధారించబడగా, ఇతర 6 కేసులపై అనుమానాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ కేసులు మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో నమోదయ్యాయి.

ఈ ప్రాంతాల్లో ఎక్కువగా..అందులో పూణే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 39, ఇతర గ్రామాల నుంచి 91, పింప్రి చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి 29, పూణే గ్రామీణ ప్రాంతంలో 25, ఇతర జిల్లాల నుంచి 8 కేసులు రికార్డయ్యాయి. ప్రస్తుతం 48 మంది రోగులు తీవ్రంగా జబ్బు పడగా, ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో చికిత్స పొందుతున్నారు. అందులో 21 మంది వెంటిలేటర్లపై ఉన్నారు. కానీ 91 మంది రోగులు మాత్రం చికిత్స అనంతరం ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారు.

**నిబంధనలు పాటించడం లేదని..**

ఈ కేసుల పెరుగుదల నేపథ్యంలో మహారాష్ట్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోంది. ప్రభావిత ప్రాంతాలలో నిఘాను పెంచి చర్యలను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఈ వ్యాధి వ్యాప్తి నేపథ్యంలో ఫిబ్రవరి 6న పూణే నగరం సింహగడ్ రోడ్డులోని నాందేడ్ గ్రామం, ధయారి, పరిసర ప్రాంతాలలో 30 ప్రైవేట్ నీటి సరఫరా ప్లాంట్లను సీజ్ చేశారు. ఈ ప్రాంతాలలో నీటి మూలాలపై పరిస్థితిని పరిశీలించి సీజ్ చేసింది. ఈ ప్లాంట్లు నీటిని సరఫరా చేసే ముందు సరైన నిబంధనలు పాటించడం లేదని, అందులో కొన్ని ప్లాంట్లలో అస్వచ్ఛమైన నీటి నమూనాలు ఉన్నాయని వెల్లడించారు. కొన్ని ప్లాంట్లలో కోలి బ్యాక్టీరియా కలుషితం అయినట్లు గుర్తించింది. అలాగే కొన్ని ప్లాంట్లలో నీటిని శుద్ధి చేసే ప్రక్రియలు సరైన విధంగా నిర్వహించబడడం లేదని అధికారులు పేర్కొన్నారు.

ఈ వ్యాధి స్పెషల్ ఏంటంటే..గిలియన్ బారే సింద్రోమ్ లక్షణాలు ప్రత్యేకంగా నిర్ధారించబడినప్పటికీ, దీనికి సంబంధించి వైద్యులు మరింత పరిశోధనలు, పరీక్షలు చేస్తున్నారు. మరోవైపు చికిత్స కోసం కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఈ వ్యాధి శరీర రోగనిరోధక వ్యవస్థతోపాటు పరిధీయ నాడీ వ్యవస్థపై కూడా దాడి చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఫలితంగా, కండరాల బలహీనత, నడకలో ఇబ్బందులు, నొప్పులు పలు సందర్భాలలో పక్షవాతం వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. %+దీూ% సాధారణంగా వైరల్ లేదా బ్యాక్టీరియల్ సంక్రమణ ద్వారా వస్తుందని వైద్యులు అంటున్నారు.

## మీరు ఆమోదించకుంటే చెల్లని బిల్లులైపోతాయా?



**చెన్నై-నవభూమి:** "శాసనసభ రూపొందించిన బిల్లుల్ని మీరు ఆమోదించకపోతే అవి చెల్లనివైపోతాయని ఎలా చెబుతారు?.. మరి మీరు చెప్పినట్టు అవి చెల్లని బిల్లులే అయితే వాటిని రాష్ట్రపతికి ఎలా పంపిస్తున్నారు? మీ వాదనల్ని అంగీకరించలేక పోతున్నాం" అంటూ సుప్రీంకోర్టు తమిళనాడు గవర్నర్‌ను నిలదీసింది. నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న పది కీలకమైన బిల్లుల్ని ఆమోదించేలా గవర్నర్‌ను ఆదేశించాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వీసీ పోస్టుల భర్తీ విషయంలో గవర్నర్ జోక్యం చేసుకోకుండా నియంత్రించాలని అభ్యర్థిస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఆ పిటిషన్లపై సుప్రీంకోర్టు ఈ నెల 4వ తేదీ నుంచి రోజువారీ విచారణ జరుపుతోంది. సోమవారం విచారణ సందర్భంగా ధర్మాసనం పలు ప్రశ్నలు సంధించింది.

తాను ఆమోదించని పక్షంలో అసెంబ్లీ రూపొందించిన బిల్లులు చెల్లనివిగా మారిపోతాయన్న గవర్నర్ వాదనను తప్పుబట్టింది. శాసనసభ రెండోసారి ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి పరిశీలనకు పంపే అధికారం గవర్నర్‌కు ఉందా అనే ప్రశ్నకు సమాధానం కనుగొనాల్సిన అవసరముందని వ్యాఖ్యానించింది. ఏ బిల్లునైనా అంగీకరించకూడదని అనుకుంటే వెంటనే గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతి పరిశీలనకు పంపవచ్చని రాజ్యాంగ ధర్మాసనం చెబుతోందని స్పష్టం చేసింది. బిల్లుల ఆమోదం వ్యవహారంలోనూ, వీసీల నియామక వ్యవహారంలోనూ గవర్నర్ పారదర్శకంగా వ్యవహరించలేదనే అనుమానం కలుగుతోందని వ్యాఖ్యానించింది. రాజ్యాంగం ప్రకారం శాసనసభ రెండోసారి ఆమోదించిన బిల్లుకు గవర్నర్ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం మినహా మరో మార్గం లేదన్న రాష్ట్ర ప్రభుత్వ వాదనకు గవర్నర్ తరపు నుంచి సమాధానం లేకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది.

# కాజల్ అగర్వాల్‌కి ఇప్పటికైనా న్యాయం జరుగుతుందా? చందమామ కాజల్



చందమామ కాజల్ అగర్వాల్ బిజీగా ఉంటుందనే ప్రచారం తప్పు! అమ్మడు వెండి తెరపై మాత్రం కనిపించడం లేదు. చందమామ సిచ్వేషన్ ఎలా ఉందంటే? కమిట్ అయితే అలా రిలీజ్ అయితే మరోలా అన్నట్లే కనిపిస్తోంది. అమ్మడికి బ్యాడ్ లక్ ఆచార్య నుంచి మొదలైంది. ఆసినిమాలో మెగాస్టార్ చిరంజీవి కి జోడీగా కొరటాల శివ ఎంపిక చేసాడు. కాజల్ పోర్షన్ షూటింగ్ కూడా చేసార. కట్ చేస్తే సినిమాలో ఎక్కడా కాజల్ కనిపించలేదు. సినిమా రిలీజ్ అయ్యే వరకూ కాజల్ లేదు అన్నది సంగతి ఎవరికీ తెలియదు. ఆచార్య సినిమాకి హీరోయిన్ అవసరం లేదని కొరటాల షూటింగ్ పూర్తయిన తర్వాత భావించడంతో ఎడిటింగ్ లో తీసేసారు. అలాగని కాజల్ కి ఎలాంటి నష్టం చేయలేదు. తనకు చెల్లించాల్సిన పారితోషికం మొత్తం చెల్లించారు. ఆ తర్వాత నాగార్జున హీరోగా నటించిన ఘోస్ట్ లోనూ హీరోయిన్ గా ఎంపికైంది. కానీ చివరి నిమిషంలో ఆసినిమా నుంచి తప్పించారు. అటుపై నటసింహ బాలకృష్ణ హీరోగా నటించిన ఇభగవంత్ కేసరిలో నటించింది. ఇందులో పేరుకే చందమామ తెరపై కనిపిస్తుంది. కథ అంతా నడిపించింది బాలయ్య, శ్రీలీల మాత్రమే. అలా సినిమాలో ఉన్నా.. కాజల్తో ఎలాంటి ఉపయోగం లేదనిపించాడు అనీల్ రావిపూడి. ఇక మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌గా భావించిన ఇండియన్ -2 విషయంలోనూ ఆచార్య తరహా సన్నివేశమే కనిపించింది. కమల్ హీసన్ కి జోడీగా శంకర్ ఎంపిక చేసారు. షూటింగ్ కూడా చేసారు.






టాలీవుడ్ లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా అగ్ర హీరోల పక్కన నటించిన రకుల్ ప్రీత్ సింగ్ చేతిలో ఇప్పుడు ఏ తెలుగు సినిమా లేదు. రకుల్ చివరిగా ఇండియన్2 సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించింది. ఆ సినిమాలో రకుల్ పాత్రకు పెద్దగా గుర్తింపు లేకపోవడంతో పాటూ శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా డిజాస్టర్ కూడా అవడంతో ఎవరికీ ఆ సినిమా గుర్తు లేదు. రకుల్ రీసెంట్ గా గాయపడిన విషయం తెలిసిందే. గాయం నుంచి కోలుకున్న అమ్మడు ఇప్పుడు మళ్లీ తన తర్వాతి సినిమా షూటింగ్ లో బిజీగా ఉంది. గాయపడిన రకుల్ కొన్నాళ్ల పాటూ రెస్ట్ తీసుకుని ఇప్పుడు సెట్స్ లోకి అడుగుపెట్టింది. ఈ నేపథ్యంలో రకుల్ తన గాయం గురించి, దాన్నుంచి ఆమె నేర్చుకున్న విషయాల గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. గాయపడిన తర్వాత తనకు తన శరీరంపై గౌరవం పెరిగిందని, దాని వల్ల కెరీర్ పై దృష్టి పెట్టగలగడం నేర్చుకున్నట్టు రకుల్ తెలిపింది. అంతేకాదు ఏదీ అతిగా చేయకూడదని తనకు అర్థమైనట్టు రకుల్ ఈ సందర్భంగా చెప్పింది. మన శరీరం మాట మనం వినాలని, లిమిట్స్ ను దాటి మరీ అతిగా ఎక్సర్‌సైజులు చేయొద్దని రకుల్ అందరికీ సూచిస్తుంది. గాయం నుంచి కోలుకుని మళ్లీ సెట్స్ లోకి రావడం ఎంతో ఆనందాన్నిస్తుందని, ఇక నుంచి ఎక్కువ ప్రెజర్ తీసుకోకుండా వర్క్ చేస్తానని రకుల్ వెల్లడించింది. ఇక

## మీ శరీరం మాట వినండి.. ఏదీ అతిగా చేయొద్దు!

తన భర్త గురించి మాట్లాడుతూ, ఆయన తన బెస్ట్ ఫ్రెండ్ అని చెప్పుకొచ్చింది. ఎవరైనా ప్రాణ స్నేహితుడిని పెళ్లి చేసుకున్నప్పుడు ఆ లైఫ్ చాలా అందంగా, ఆనందంగా ఉంటుందని చెప్పిన రకుల్, తన భర్త ఆమెని ప్రతీ విషయంలో అర్థం చేసుకుంటూ, ఆమె చేసే ప్రతి పనికీ మద్దతు ఇస్తూ ఉంటాడని, అతను దొరకడం తన అదృష్టమని రకుల్ పేర్కొంది. ఇక కెరీర్ విషయానికొస్తే, రకుల్ చేతిలో ప్రస్తుతం మేరే హస్బెండ్ కీ బీవీ అనే సినిమా ఉంది. ఈ సినిమా చాలా భిన్నమైన కథతో రూపొందుతుందని, ఇప్పటివరకు ఈ నేపథ్యంలో అసలు ఎలాంటి సినిమా రాలేదని చెప్పింది. అంతేకాదు ఈ సినిమాకు రకుల్ భర్తే ప్రొడ్యూసర్. అందుకే మేరే హస్బెంర్ కీ బీవీ మూవీ తనకు మరింత స్పెషల్ అని తెలిపింది. ముదస్సర్ అజీజ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో అర్జున్ కపూర్ హీరోగా నటిస్తున్నాడు. ఈ నెల 21న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మరో పరీక్ష పాస్ అయిన 'తండేల్'



నాగ చైతన్య ఎట్టకేలకు బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. చందు మొండేటి దర్శకత్వంలో బన్నీ వాసు నిర్మించిన 'తండేల్' సినిమా బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే రూ.70 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. బుక్ మై షో లో ఈ సినిమా వరుసగా నాల్గవ రోజు అత్యధిక బుకింగ్ సొంతం చేసుకుంది. మొదటి 3 రోజులు భారీ వసూళ్లు నమోదు చేయడంతో సాలిడ్ ఓపెనింగ్స్‌ను రాబట్టిన ఈ సినిమా 4వ రోజు అయిన సోమవారం వసూళ్లు ఎలా ఉంటాయా అనే ఆసక్తి అందరిలోనూ కనిపించింది. అయితే సోమవారం సైతం సినిమాకు మంచి వసూళ్లు నమోదు అయ్యాయి. వీక్ డేస్‌లోనే స్ట్రాంగ్‌గానే తండేల్ నిలబడింది.

**కష్టపడ్డా బజ్ ఏది?.. ఇలా అయితే కష్టం!**

వీక్ డేస్‌లో సినిమాకి వసూళ్లు రాకుంటే వంద కోట్ల వసూళ్లు అసాధ్యం అయ్యేది. కానీ సోమవారం సాధించిన వసూళ్లను చూస్తూ ఉంటే కచ్చితంగా వచ్చే వీకెండ్ పూర్తి అయ్యేప్పటి వరకు తండేల్ సినిమాకు వంద కోట్ల పోస్టర్ పడటం ఖాయం అని అక్కినేని ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు. చిత్ర యూనిట్ సభ్యులు సైతం ఈ సినిమా వంద కోట్ల వసూళ్లు సాధిస్తుందనే నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. వీక్ డేస్‌లోనూ బుక్ మై షోలో అత్యధిక బుకింగ్స్ నమోదు అయ్యాయి. సోమవారం ఏకంగా 73 వేలకు పైగా టికెట్లు బుక్ మై షో ద్వారా అమ్ముడు పోయాయి. టైర్ 2 స్టార్ హీరోల సినిమాలకు వీక్ డేస్‌లో ఈ స్థాయి బుకింగ్స్ నమోదు కావడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం.

**మీ శరీరం మాట వినండి.. ఏదీ అతిగా చేయొద్దు!**

ఇప్పటి వరకు సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.70 కోట్లకు మించి గ్రాస్ కలెక్షన్స్ రాబట్టింది. ఒకటి రెండు రోజుల్లో సినిమా బ్రేక్ ఈవెన్ టార్గెట్‌ను రీచ్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాధారణంగా తెలుగు సినిమా ఇండస్ట్రీకి ఫిబ్రవరి, మార్చి నెలలను అన్ సీజన్‌గా చెబుతూ ఉంటారు. అలాంటి అన్ సీజన్‌లో వచ్చిన తండేల్ సినిమాకు నమోదు అవుతున్న వసూళ్లు చూసి బాక్సాఫీస్ వర్గాల వారు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వాలంటైన్స్ డేతో పాటు వీకెండ్‌లోనూ భారీ వసూళ్లు రాబట్టడం ఖాయం అని, నాగ చైతన్య కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు రాబట్టిన సినిమాగా తండేల్ నిలవబోతుందనే విశ్వాసంను యూనిట్ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు.

**'జైలర్'తో తారక్ దాదాపు ఖాయమేనా?**

నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన ఈ సినిమాలోని ప్రేమ కథకు అన్ని వర్గాల ప్రేక్షకుల ఫిదా అవుతున్నారు. ఒక రియల్ స్టోరీని తీసుకుని దాన్ని కమర్షియల్ యాంగిల్‌లోకి మార్చి ప్రేమ కథగా తండేల్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చిన దర్శకుడు చందు మొండేటిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఒక వైపు రియల్ స్టోరీని చక్కగా నడిపిస్తూనే మరో వైపు రాజు, బుజ్జి తల్లి మధ్య ప్రేమను అద్భుతంగా చూపించాడు దర్శకుడు. కార్తికేయ 2 సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న చందు మొండేటి ఈ సినిమాతో మరోసారి తన సత్తా చాటారు. ఈ విజయంతో చందు మొండేటి తదుపరి సినిమా స్టార్ హీరోతో ఉండే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

# కంటెంట్ కు తగ్గ టైటిల్.. ఇదేనా?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మళ్ళీ స్పీడ్ పెంచాడు. గేమ్ ఛేంజర్ అనంతరం 16 షూటింగ్‌కు అసలు బ్రేక్ ఇవ్వడం లేదు. దర్శకుడు బుచ్చిబాబు రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై సినీప్రియుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ప్రత్యేకంగా గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా స్పోర్ట్స్ డ్రామా కావడం విశేషం. బుచ్చిబాబు తన మొదటి సినిమా ఉప్పెనతో పఏ స్థాయిలో సక్సెస్ అయ్యాడో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక ఇప్పుడు రెండో సినిమాతో రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోను డైరెక్ట్ చేసే ఛాన్స్ పొందడం, ఈ ప్రాజెక్ట్‌పై మరింత హైప్‌ను పెంచింది. ఈ సినిమా టైటిల్ గురించి ఇప్పటి వరకు అనేక ఊహాగానాలు వినిపించాయి. ముందు 'పెద్ది' అనే టైటిల్ ప్రచారంలోకి వచ్చింది. అయితే తాజా సమాచారం మేరకు, ఈ సినిమాకు 'పవర్ క్రికెట్' అనే వర్కింగ్ టైటిల్‌ను ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. మేకర్స్ క్రికెట్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకి దానికి తగ్గ టైటిల్‌ను ఖరారు చేసే పనిలో ఉన్నారు. క్రికెట్ తో పాటు కుస్తీ అనే అంశం కూడా ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని సమాచారం. ఇక పవర్ క్రికెట్ అనేది పాన్ ఇండియా రేంజ్‌లో అందరికి కనెక్ట్ అయ్యేలా ఉంటుందని ఆలోచిస్తున్నారు. ఇదే టైటిల్‌ను ఫైనల్ చేస్తారా లేదా అనే విషయంపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశముంది. రామ్ చరణ్ పుట్టినరోజు మార్చి 27న టైటిల్ టీజర్ రిలీజ్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక సినిమా షూటింగ్ విషయానికి వస్తే, ఇప్పటి వరకు ఏదీ అతిగా చేయొద్దు! మేకర్స్ మార్చి నుండి నెలకు 20 రోజులు షూట్ చేసేలా ప్లాన్ చేశారు. దీంతో సినిమా వేగంగా పూర్తి అయ్యే అవకాశం ఉంది. రామ్ చరణ్ ఈ సినిమాలో డిఫరెంట్ లుక్‌లో కనిపించబోతున్నాడని సమాచారం. స్పోర్ట్స్ నేపథ్యంతో పాటు గ్రామీణ జీవన శైలికి సంబంధించిన ఆసక్తికరమైన ఎలిమెంట్స్ ఈ చిత్రంలో ఉంటాయని తెలుస్తోంది. ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోంది. ఇక చిత్రానికి మ్యూజిక్ ఓ విశేష ఆకర్షణగా నిలవనుంది. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతాన్ని అందిస్తుండటంతో, సినిమాకు సంగీత పరంగా హైప్ మరింత పెరిగింది. మరోవైపు, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, జగపతిబాబు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వీరి పాత్రలు కథలో ఎంతో ప్రాధాన్యం కలిగినవిగా ఉండనున్నాయని తెలుస్తోంది. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి నిర్మిస్తున్నాయి. బుచ్చిబాబు ప్రాజెక్ట్ కోసం దాదాపు 2 సంవత్సరాలుగా స్క్రిప్ట్‌పై కసరత్తులు చేశాడు.




## కొత్త ఓనర్ చేతికి గుజరాత్ టైటాన్స్.. ఇక అతడిదే హవా



**న్యూదిల్లీ-నవభూమి:** ఐపీఎల్ కొత్త సీజన్‌కు సమయం దగ్గర పడుతోంది. మెగా లీగ్ షెడ్యూల్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. చాంపియన్స్ ట్రోఫీ ముగిశాక అందరి ఫోకస్ ఐపీఎల్ వైపు మళ్లనుంది. అయితే లీగ్ ఆరంభానికి ముందు బిగ్ న్యూస్ వైరల్ అవుతోంది. పాపులర్ టీమ్స్‌లో ఒకటైన గుజరాత్ టైటాన్స్ యాజమాన్యం మారిందని తెలుస్తోంది. మన దేశంలో బడా కంపెనీల్లో ఒకటైన టోరెంట్ గ్రూప్ జీటీలో మెజారిటీ వాటాను కొనుగోలు చేయనుందని సమాచారం. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఇప్పుడు చూద్దాం..వాటా ఎంత?..గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీలో దాదాపుగా 67 శాతం వాటాను కొనుగోలు చేయనుందట టోరెంట్ గ్రూప్. ఈ మేరకు జీటీకి అసలు ఓనర్స్ అయిన సీవీసీ క్యాపిటల్ పార్ట్‌నర్స్ నుంచి వాటాను కొనుగోలు చేయనుందట టోరెంట్ గ్రూప్. లీగ్ గవర్నింగ్ కౌన్సిల్ నుంచి ఈ విషయంపై ఫైనల్ అప్రూవల్ కోసం ఎదురు చూస్తున్నారట. గవర్నింగ్ కౌన్సిల్ ఓకే చెప్పాకే టోరెంట్ గ్రూప్ వాటాపై స్పష్టత రానుందని సమాచారం. ఐపీఎల్-2025 ఆరంభానికి ముందే వాటాల మార్పు వ్యవహారం ఓ కొలిక్కి రానుందని క్రికెట్ వర్గాల్లో వినిపిస్తోంది. కోచ్‌దే పెత్తనం!..ఐపీఎల్ కొత్త సీజన్ నుంచి గుజరాత్ టైటాన్స్‌లో టోరెంట్ గ్రూప్ హవా నడవనుందని తెలుస్తోంది. కొత్త ఓనర్స్ రాకతో జట్టుపై హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రా పెత్తనం మరింత పెరగనుందని సమాచారం. గత యజమానులకు నెహ్రాకు మధ్య విభేదాలు ఉన్నట్లు ఆ మధ్య వార్తలు వచ్చాయి. ఐపీఎల్-2025కి ఆయన వేరే టీమ్‌కు మారతాడని కూడా వినిపించింది. అయితే మొత్తానికి అందులోనే కొనసాగుతున్నాడు నెహ్రా. ఇప్పుడు కొత్త ఓనర్స్ రాకతో టీమ్ వ్యవహారాలు మొత్తం హెడ్ కోచ్ చూసుకుంటారని తెలుస్తోంది.

## ప్లేయింగ్ 11లోకి ఇద్దరు మాస్ బ్యాటర్లు.. ఇంగ్లండ్‌కు దబిడిదిబిడే



**న్యూదిల్లీ-నవభూమి:** చాంపియన్స్ ట్రోఫీకి ముందు మరో బిగ్ ఫైట్‌కు సిద్ధమవుతోంది టీమిండియా. ఇంగ్లండ్‌తో ఆఖరి వన్డేకు రెడీ అవుతోంది రోహిత్ సేన. ఫిబ్రవరి 12న జరిగే ఈ మ్యాచ్‌కు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. మూడు వన్డేల సిరీస్‌ను ఇప్పటికే 2-0తో సొంతం చేసుకుంది భారత్. చాంపియన్స్ ట్రోఫీకి ముందు జరిగే ఆఖరి మ్యాచ్ కావడంతో ఇక్కడ గెలిచి ఆ టోర్నమెంట్‌కు మరింత కాన్ఫిడెంట్‌గా వెళ్లాలని చూస్తోంది మెన్ ఇన్ బ్లూ. ఈ నేపథ్యంలో మన జట్టు ప్లేయింగ్ 11 ఎలా ఉండనుందో ఇప్పుడు చూద్దాం..టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో సంచలన మార్పులు ఖాయంగా కనిపిస్తున్నాయి. చాంపియన్స్ ట్రోఫీకి ముందు జరిగే ఆఖరి మ్యాచ్ కావడంతో ఇక్కడ ప్రయోగాలు చేయాలని భారత టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోందట. కుర్ర బ్యాటర్లు యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకోవాలని అనుకుంటోందట. ఒకవేళ అదే జరిగితే ఇంగ్లండ్‌కు దబిడిదిబిడి ఖాయమేనని చెప్పొచ్చు. జైస్వాల్-పంత్ భారీ షాట్లతో తాండవం చేస్తే ఆపడం ఎవరి వల్లా కాదు. ఇక, తుది జట్టు కూర్పును చూస్తే.. ఓపెనర్లుగా సారథి రోహిత్‌తో కలసి జైస్వాల్ బరిలోకి దిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

## రోహిత్ వాళ్లతో జాగ్రత్త.. టీమిండియా మాజీ కోచ్ సజెషన్



**న్యూదిల్లీ-నవభూమి:** టీమిండియా ఇప్పుడు ఇంగ్లండ్‌తో ఆడుతూ బిజీగా ఉంది. ఆ టీమ్‌తో టీ20 సిరీస్‌ను 4-1 తేడాతో గెలుచుకున్న భారత్.. ప్రస్తుతం జరుగుతున్న వన్డే సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను సొంతం చేసుకుంది. ఇదే ఊపులో త్వరలో ఆరంభం కానున్న చాంపియన్స్ ట్రోఫీలోనూ దుమ్మురేపాలని భావిస్తోంది. గతేడాది పొట్టి ప్రపంచ కప్ పట్టేశాం.. ఈసారి వన్డే వరల్డ్ కప్‌ను సొంతం చేసుకోవాలని రోహిత్ సేన పట్టుదలతో ఉంది. ఈ తరుణంలో హిట్‌మ్యాన్‌కు టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి కీలక సూచన చేశాడు. అదేంటో ఇప్పుడు చూద్దాం..చాంపియన్స్ ట్రోఫీలో భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్‌తో పాటు బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ కూడా పాల్గొంటున్నాయి. టీమిండియా, ఆసీస్, ఇంగ్లండ్, కివీస్, ప్రొటీస్ ఫేవరెట్లుగా బరిలోకి దిగుతున్నాయి. అయితే రవిశాస్త్రి మాత్రం పాకిస్థాన్ టీమ్ చాలా డేంజరస్ అని అంటున్నాడు. ఆ జట్టుతో భారత్ జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నాడు. మెగా ట్రోఫీకి ఆతిథ్యం ఇస్తున్న దాయాదిని అస్సలు తక్కువ అంచనా వేయొద్దని హెచ్చరిస్తున్నాడు. రవిశాస్త్రి ఇంకా ఏం అన్నాడో ఇప్పుడు చూద్దాం..

ఏమరింత డేంజర్!..'గత ఆరేడు నెలలుగా పాకిస్థాన్ జట్టు వన్డేల్లో అద్భుతంగా ఆడుతూ వస్తోంది. సౌతాఫ్రికాలోనూ బాగా పెర్ఫార్మ్ చేసింది. గాయం కారణంగా ఓపెనర్ సయీమ్ అయూబ్ అందుబాటులో లేదు. అయినా సొంతగడ్డ మీద పాక్‌ను తక్కువ అంచనా వేయడానికి లేదు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**